



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 124 పేజీలు: 10+4 వెల: 6.50












డిప్యూటీ సీఎం పవన్‌కు బుధవారం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని అందిస్తున్న మంత్రి నారా లోకేష్

# పవన్‌కు లోకేష్ 'యువగళం'

## పాదయాత్రపై రూపొందించిన పుస్తకం బహూకరణ

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందజేశారు. మంత్రివర్గ సమావేశం సందర్భంగా అమరావతి సచివాలయంలో పుస్తక ప్రతిని పవన్‌కు అందజేశారు. నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందని పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాటి అనుభవాలను కళ్లకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేశ్‌ను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ఈ రోజుకి అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదని చెప్పారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను పవన్ కల్యాణ్‌తో లోకేశ్ పంచుకున్నారు. పవన్ కల్యాణ్‌తో పాటు సహచర మంత్రులందరికీ లోకేశ్ పుస్తకాలను అందజేశారు. ఈ పుస్తకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా 3 వేల 132 కిలోమీటర్ల మేర నారా లోకేశ్ పాదయాత్ర చేశారు. చరిత్రాత్మకంగా సాగిన యువగళం విధానాన్ని వివరిస్తూ ప్రచురించిన కాఫీ టేబుల్ బుక్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఆవిష్కరించారు.

# పి-4 కార్యాలయాలు

>> భూకేటాయింపులు, రాయితీల కల్పనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏడాదిలో 25 మంత్రివర్గ సమావేశాలు జరిపినందుకు సీఎంకు కేబినెట్ అభినందనలు తెలిపింది.

**ప్రతీ జీవోను జాగ్రత్తగా గమనించాలి:** తుని రైలు ప్రమాదం కేసు అంశం మంత్రివర్గంలో ప్రస్తావనకు వచ్చింది. ప్రతీ జీవోను జాగ్రత్తగా గమనించాలని సీఎం చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పొరపాటు జరిగాక సరిదిద్దుకోవటం కంటే ముందే జాగ్రత్త పడాలని సూచించారు. ఈ తరహా పరిణామాలు మళ్లీ పునరావృతం కాకూడదని స్పష్టంచేశారు. జరిగిన పొరపాటుకు హోం శాఖ కార్యదర్శి సీఎంకు క్షమాపణలు చెప్పారు.

**కేంద్రం నుంచి సానుకూల స్పందన:** పోలవరం బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కూడా జరుగుతోందని చెప్పారు. అమరావతిలో చేపట్టే క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ భవనాల డిజైన్లు చూడాలని పవన్ కల్యాణ్‌ను సీఎం కోరారు. తిరుపతిలో సినీతారలతో యోగా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 15వ తేదీన ఇందుకు పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. పీ4 సక్రమ అమలుకు ప్రతి నియోజకవర్గంలో ఒక కార్యాలయం ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పీ4 విధానం ప్రజల్లోకి మరింతగా వెళ్లేలా చర్యలు ఉండాలని సీఎం సూచించారు. ఈ నెల 12వ తేదీలోగా ప్రతి జిల్లా కేంద్రంలో ఒక పీ4 కార్యాలయం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ పైనా ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. 8 గంటల్లో చేసే పనిని క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ద్వారా 12 నిమిషాల్లో పూర్తి చేయవచ్చని సీఎం వ్యాఖ్యానించారు. క్వాంటమ్ వ్యాలీ అందుబాటులోకి వస్తే పనివేగం పెరిగి సమయం కలిసి వస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు నేరస్థులను రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు, ఇప్పుడు నేరస్థులను అడ్డం పెట్టుకునే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రులతో పలు విషయాలు చర్చించిన సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన అంతా బాగుందన్నారు. మంత్రులు మరింత సమర్థంగా పని చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే మన అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని సీఎం మంత్రులకు దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి అన్నారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరన్న చంద్రబాబు, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మనల్ని అన్యాయంగా వేధించారని, మనమూ వేధించటం సరికాదన్నారు. గత ప్రభుత్వ అవినీతి అక్రమాలపై పారదర్శక విచారణ జరుగుతోందన్నారు. నేరం రుజువయ్యాక ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. అమరావతి నిర్మాణం, రెండో దశకు అవసరమైన 44 వేల ఎకరాల భూసేకరణ అంశంపై చర్చ జరగనుంది. అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు, హెచ్‌వోడీ భవనాల 4 టవర్లకు, అమరావతిలో 5 వేల ఎకరాల్లో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలపనుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ. జూన్ 21న వైజాగ్ జరిగే అంతర్జాతీయ యోగా డే పైనా చర్చించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయ్యే సమయానికి 25 కాగిత రహిత ఇ క్యాబినెట్‌లను నిర్వహించిన దార్శనిక ముఖ్యమంత్రికి మంత్రి వర్గం అభినందనలు తెల్పింది. ఈ 25వ మంత్రి వర్గ సమావేశంలో రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశం చేసేటటు వంటి ఎన్నో కీలక మరియు సాహసోపేత నిర్ణయాలను తీసుకున్న ముఖ్యమంత్రి, వారి దార్శనికతను మంత్రి వర్గం అభినందించింది. అదే విధంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర ఐటి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ కి మంత్రి మండలి అభినందల తెలిపింది. ఎన్టీఆర్ సుజల పథకం కింద శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతం మరియు ఆదివాసీ ప్రాంతాలకు ఆర్‌ఓ ప్లాంట్ ద్వారా సురక్షితమైన తాగునీటి సరఫరా కోసం రూ.575.75 లక్షల వన్ టైమ్ సెటిల్మెంట్‌కు మరియు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని 4 మండలాల్లో 533 నీటి కొరత ఉన్న జనావాసాల్లో కవరేజీ కోసం క్లస్టర్ ఆధారిత విధానంలో 15 వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు రూ.822.86 లక్షల వన్ టైమ్ సెటిల్మెంట్‌కు పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ నిర్ణయం వల్ల శ్రీకాకుళం జిల్లాలోని పలాస, వజ్రపుకొత్తూరు, కవిటి, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, మందస తదితర ఏడు మండలాల్లో సీతంపేట మండలంలోని ఆదివాసీ ప్రాంతాలతో సహా 341 జనావాసాల్లోని 2.42 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుతుంది. అలాగే చిత్తూరు జిల్లా కుప్పం, గుడిపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాల్లోని 533 జనావాసాల్లోని 2.85 లక్షల మంది ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు.



# జులై 21 నుంచి వర్షాకాల పార్లమెంటు

### ఆగస్టు 12 దాకా సమావేశాలు

**న్యూఢిల్లీ, జూన్ 4:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 21వ తేదీనుంచి ఆగస్టు 12వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిరెన్ రిజిజు తెలిపారు. ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీ రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన సమావేశమయి తేదీలను సిఫారసుచేసిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ సిఫారసులను రాష్ట్రపతికి పంపిస్తామని, సమావేశాల నిర్వహణకు రాష్ట్రపతి ఆమోదం అవసరమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తెలిపారు. ఇప్పటికే దేశంలోని 16 ప్రతిపక్షాలు ఆపరేషన్ సిందూర్, పహల్గాంవ్ దాడిలపై చర్చించేందుకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అలాగే ప్రధాని మోదీకి సైతం లేఖరాసాయి. ఈ డిమాండ్‌పై మంత్రి స్పందిస్తూ ప్రతి సమావేశం మాకు ప్రత్యేక సమావేశామేనని నిబంధనలను అనుసరించి అన్న ముఖ్యమైన అంశాలను చర్చిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేసారు. ఉభయ సభల బిజినెస్ అడ్వయిజరీ కమిటీలు ఈ సమావేశాలకు సంబంధించి అజెండా, చర్చలు కీలక అంశాలను నిర్ణయించేందుకు సమావేశం అవుతుందని కిరెన్ రిజిజు చెప్పారు. ఆపరేషన్ సిందూర్,పహాల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్‌ను ప్రత్యేక సమావేశ పరచాలని 16 విపక్షాలు డిమాండ్ చేసాయి. నిబంధనల ప్రకారమే చర్చిస్తామని ఎన్డీయే కూటమి బదులిచ్చింది. నిజానికి బడ్జెట్ సమావేశాలతర్వాత మళ్లీ వర్షాకాల సమావేశాలు జరుగుతున్నాయి. బడ్జెట్ సమా వేశాలు ఈ యేడాది జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ నాలుగో తేదీ ముగిసిన సంగతి తెలిసిందే.

# నేడు ఎపి ఎడ్‌సెట్ పరీక్ష

>> మధ్యాహ్నం 2నుంచి 4గంటల మధ్య పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థులు తమకు కేటాయించిన సెంటర్ మధ్యాహ్నం 12.30నుంచి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, ఒక నిమిషం నిబంధన అమల్లో ఉంటుందని వివరించారు. హాల్ టిక్కెట్‌తోపాటు,ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, పాస్‌పోర్టు,ఓటర్ ఐడెంటికార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు,బ్లూ లేదా బ్లాక్ పెన్ తమవెంట కలిగి ఉండాలన్నారు.ఏపి ఎడ్‌సెట్‌ను అత్యంత సమర్థవంతంగా నిర్వహించడానికి పలు విశ్వవిద్యాలయాలకు చెందిన సీనియర్ అధ్యాపకులను కో-ఆర్డినేటర్లుగా నియమించినట్లు తెలిపారు.

# రాష్ట్రంలో 300 మె.వా సౌర విద్యుత్ ప్లాంట్లు

>> సౌర విద్యుత్ ప్రాజెక్టలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. ఐదు అల్ట్రా మెగా సౌర విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 12,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు అనుమతించింది.పునరుత్పాదక రంగంలో నైపుణ్య శిక్షణకు ఆస్ట్రేలియా సహకారం. ఈ క్రమంలోపునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఆస్ట్రేలియా సంసిద్ధత వ్యక్తం తెలిపింది. ఆ దేశానికి చెందిన కాన్సుల్ జనరల్ సిల్లైజకి,డిప్యూటీ జనరల్ డేవిడ్ ఈగిల్సన్‌లు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిశారు. పునరుత్పాదక ఇంధన రంగంలో నైపుణ్యాభివృద్ధికి ఉన్న అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయి అని మంత్రి వివరించారు. మహిళలు,గిరిజన ప్రాంత యువతకు ఉమ్మడి కార్యాచరణతో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తామని కాన్సుల్ జనరల్ తెలిపారు.

# నియంతలు కొట్టుకుపోయిన రోజు జూన్-4

>> లు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు అని అన్నారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారని, నాటి ప్రజా తీర్పుతో ఉన్మాద పాలన కొట్టుకుపోయిందని వ్యాఖ్యానించారు. వచ్చే నాలుగేళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాము. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు. ఈ రోజు మంత్రి మండలి సమావేశంలో ముఖ్యమంత్రిని మంత్రులంతా అభినందించారు.ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆకాంక్షలు ఘన విజయం సాధించాయని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు పాలనానుభవం, పవనన్న ఆశయానికి మోదీ ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైందని లోకేశ్ పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పట్టాలెక్కించామని పేర్కొన్నారు. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ప్రజలిచ్చిన తీర్పుకు ఇవాళ్టితో ఏడాది పూర్తి అయిందన్న సీఎం నాటి విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.

# బెంగళూరు స్టేడియంలో తొక్కిసలాట

>> వేసింది. దారిపొడవునా అభిమానులు గోడలు, చెట్లు ఎక్కి కోలాహలంగా కనిపించారు. ఒకదశలో రెండోనెంబరు గేటునుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు దూసుకువచ్చారు. లాఠీఛార్జిచేయడంతో ఒక్కసారిగా పరిస్థితి అదుపుతప్పి ఒకరినొకరు తోసుకుంటూ పరుగులు తీసారు. ఈ క్రమంలోనే 11 మంది మృతిచెందారు. 50మందికిపైగా గాయపడ్డారు. వారిని సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. విషమంగా ఉన్న ముగ్గురిని బౌరింగ్ ఆసుపత్రికి తరలించారు. వీరు అక్కడ చనిపోయారని ప్రకటించారు. వైదేహి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో మరో నలుగురు చనిపోయారు. కబ్బన్‌పార్క్‌వద్ద ఉన్న గేటునుంచి తోసుకురావడంవల్లనే తొక్కిసలాటజరిగి ఈ ఘోరానికి దారితీసిందని పోలీసులు అంచనావేసారు. గాయపడిన కొందరికి ఆర్సీబీ అభిమానులే సిపిఆర్‌చేసారు. స్టేడియం చుట్టూ కూడాట్రాఫిక్ సమస్య రావడంతో ఎక్కడికక్కడ జామ్ అయిపోయింది. దీనితో గాయపడిన వారిని తరలించడం కూడా పోలీసులకు కష్టమయింది. మృతుల కుటుంబీకులు బౌరింగ్ ఆసుపత్రి ఆవరణలో రోదించడం కనిపించింది. విధాన సౌధ వద్ద కొందరు స్పృహతప్పపడిపోగా మరి కొందరు స్టేడియంగోడదూకి లోనికి వచ్చేందుకు ప్రయత్నించి తీవ్రగాయాలపాలయ్యారు. బాధితు లందరినీ బౌరింగ్‌ఆసుపత్రి, వైదేహిమల్టీస్పెషాలిటీ ఆసుపత్రుసమీపంలోని మరికొన్ని క్లినిక్‌లకు తరలించారు.

**అభిమానులు తోసుకురావడంవల్లే దుర్ఘటన: సీఎం సిద్ధరామయ్య:** విజయోత్సవ వేడుకల్లో తమ ఐపిఎల్ టీమ్‌ను చూసేందుకు వచ్చిన అభిమానులు చిన్నగేటునుంచి స్టేడియం లోపలికి తోసుకురావడంవల్లనే ఈ దుర్ఘటన జరిగిందని సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు. చిన్నస్వామి స్టేడియంలో రెండునుంచి మూడు లక్షలమంది అభిమానులు వచ్చారని, ఇంతమంది వస్తారని ఎవ్వరూ ఊహించలేదన్నారు. ఈ స్టేడియం కెపాసిటీ కేవలం 35 వేలకు మించి లేదని ముఖ్యమంత్రి తెలిపారు. స్టేడియంకు చిన్నగేటే ఉందని, వారంతా గేటును బద్దలుకొట్టి లోపలికి రావడంతో తొక్కిసలాట జరిగి ఈ గోరం జరిగిపోయిందన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలచొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. మృతుల్లో ఎక్కువమంది యువకులే ఉండటం పట్ల విచారం వ్యక్తంచేసారు. ఈ ఘటనపై న్యాయవిచారణకు ఆదేశిస్తున్నామనిముఖ్యమంత్రిప్రకటించారు.

**ప్రధానిమోడీ సంతాపం:** ఐపిఎల్ విజయోత్సవాలు, అభినందన సభలో జరిగిన ఘోరంపై ప్రధాని నరేంద్రమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆనందోత్సాహాలవేళ అనుకోని దుర్ఘటన ఎంతో బాధించిందని మృతుల కుటుంబాలకు మోడీ తన సానుభూతిని ప్రకటించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి కూడా ఈ విషాదంపై దిగ్భ్రాంతి వ్యక్తంచేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢసంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని పేర్కొంటూ కర్ణాటక ప్రభుత్వ అధికారులను ఈప్రమాదం వివరాలను ఆరాతీసారు.

**ఎయిర్‌పోర్టులో ఆర్సీబీ టీమ్‌కు ఘనస్వాగతం:** అంతకుముందు ప్రత్యేక విమానంలో ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్‌కు డిప్యూటి సీఎం డికెశివకుమార్ స్వయంగా వెళ్లి స్వాగతం పలికారు. కోహ్లీ, కృనాల్‌పాండ్యా, టిమ్‌డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు పుష్పగుచ్ఛం ఇచ్చి వెలకమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సుల్లో విధాన సౌధకు చేరుకుంది. అక్కడినుంచి చిన్నస్వామి స్టేడియంకు భారీ ఎత్తున బందోబస్తుతో చేరుకున్న టీమ్‌ను చూసేందుకు ఫ్యాన్స్ ఎగబడటంతో భారీ విషాదం చోటుచేసుకుంది. దీనితో అభినందన సభను కొంతసేపు నిలిపివేసారు.

**బిసిసిఐ రియాక్షన్:** బెంగళూరు చిన్నస్వామి స్టేడియం విషాదంపై బిసిసిఐ స్పందించింది. ఆర్సీబి విజయోత్సవానికి మరింత మెరుగైన రీతిలో ఏర్పాట్లుచేయాలి ఉందని అభిప్రాయం వ్యక్తంచేసింది. క్రికెటర్లను చూసేందుకు అభిమానులు పోటీపడతారనే విషయం అందరికీ తెలుసునని విజయోత్సవం నిర్వాహకులు ముందుజాగ్రత్తచర్యలు అభిమానుల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేయాల్సిందని బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు ఏర్పాట్లలో లోపాలున్నట్లుకనిపిస్తోందన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన బిసిసిఐక్షతగాత్రులుసత్వరమే కోలుకోవాలని ఆకాంక్షను వ్యక్తంచేసారు.

## ఆర్సీబీ అభిమానులకు క్షమాపణలు చెప్పిన డికె

**బెంగళూరు, జూన్ 4 :** ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన అత్యంత విషాదకర ఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ తొక్కిసలాట ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్సీబీ అభిమానులకు, నగరప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఇంతటి ఘోరవిపత్తు జరుగుతుందని ఊహించలేదని, స్టేడియం సామర్థ్యంకంటే ఐదురెట్లు ఎక్కువమంది అభిమానులు రావడం, తమ అభిమాన క్రికెటర్లనుచూసేందుకు తోసుకురావడంతో పరిస్థితి అదుపు తప్పి ఈ దుర్ఘటన జరిగిందని అన్నారు. నగర పోలీస్ కమిషనర్‌తో తాను స్వయంగా మాట్లాడానన్నారు. ఈ తొక్కిసలాటలో ఎంత మంది చనిపోయారో ఇప్పుడే చెప్పలేం. ప్రజలు కాస్త సంయమనంతో ఉండాలి. ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమాన్ని 10నిమిషాల్లోనే ముగించాం. అయితే లక్షలాది మంది క్రికెట్ అభిమానులు వచ్చారు. పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

# 'కల్తీ' నెయ్యి కేసులో 'మాజీ'లకు నోటీసులు!

>> అధికారులు రెండురోజులుగా అలిపిరిలోని సిట్ కార్యాలయంలో లోతుగా విచారణ సాగిస్తున్నారు. అప్పన్న గత ఐదేళ్లలో ఢిల్లీ స్థాయిలో వ్యవహారాలను చక్కబెట్టడం, వైవి లావాదేవీలు,ఆర్థికపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిచాడనేది సిట్ నిగ్గుతేల్చింది. ఆయన తనకు టిటిడి వ్యవహారాల్లో సంబంధంలేదని, గతంలో 2019 నుండి 2023వరకు బోర్డు ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి పాలన సాగించినా నిర్ణయాలు తనకు తెలియదని సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. అయితే పెద్దమొత్తంలో ఆర్థికలావాదేవీలపై సిట్ ఆరా తీసి కొన్ని సమాధానాలు రాబట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఏడుకొండల వెంకన్న సేవకులుగా ఉంటూ కల్తీనెయ్యి కొనుగోలుచేసిన వ్యవహారంలో ప్రస్తుతం మాజీలుగా ఉన్న టిటిడిలో పనిచేసిన కీలక నేతలు, అధికారులకు నోటీసులు జారీచేసే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. ఆ కోవలో టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి,మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డి, 2023-24 కాలంలో మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని కూడా త్వరలోనే సిట్ అధికారులు విచారణకు పిలిచే సూచనలు లేకపోలేదనేది తెలుస్తోంది. మేనెల 15వతేదీకే ఛార్జిషీట్ దాఖలు చేయాల్సి ఉంది. దర్యాప్తు పూర్తికాకపోవడంతో గడువును మరో రెండునెలలు పొడిగించారు.

**-ఐదేళ్ళులో నెయ్యిసరఫరాలో లోపాలే !:** తిరుమలకు స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేసేందుకు టెండర్లు దక్కించుకున్న డైరీలు,కాంట్రాక్టర్‌లు కమీషన్లకు కక్కుర్తిపడి కల్తీనెయ్యి పంపిన కేసులో ఇప్పుడు కీలక మలుపుతిరుగుతోంది. ఇప్పటికే కల్తీనెయ్యి సరఫరాకు సంబంధించి పక్కా ఆధారాలు,రికార్డులు సేకరించిన సిబిఐ సిట్ బృందంలోని సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు నలుగురు అసలు సూత్రధారులను పట్టుకునే దిశగా సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రధాన నిందితులను విచారణ చేసిన సిట్ బృందం టిటిడికి నెయ్యి సరఫరా చేయడానికి టెండర్లలో పాల్గొనడం, నిబంధనలకు విరుద్ధంగా నెయ్యిని సరఫరాచేయడం, ఆఖరు రెండేళ్ళలో నాణ్యతలేని కల్తీనెయ్యి సరఫరా చేశారని తేల్చారు. ఇందుకు గత పాలకమండలిలో ఇద్దరు పెద్దల పేర్లు నిందితులు వెల్లడించడంతో ఆ ఇద్దరిపై సిబిఐ సిట్ ఇప్పుడు ఫోకస్ చేయడం సంచలనంగా మారింది. 2019-23 మధ్యకాలంలో లడ్డూల తయారీకి నెయ్యిసరఫరా చేసేందుకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న కాంట్రాక్టర్లు, డైరీలకు కాదని తమిళనాడు, ఉత్తరాఖండ్‌లోని డైరీలకు అనుమతినివ్వడం కూడా ఆ ఇద్దరి కీలక వ్యక్తుల విచారణతోనే మొత్తం కల్తీ వ్యవహారం మారనుంది. ఇప్పటికే గత ఐదేళ్ళలో జరిగిన నెయ్యిసరఫరా లావాదేవీలు, బ్యాంకు ఖాతాల వివరాలు, ఫోన్ సంభాషణల కాల్‌డేటాను సిట్ అధికారులు సేకరించారు. ఈ కేసులో ఇప్పటికే విచారణ కీలకదశకు చేరుకోవడంతో రానున్న రోజుల్లో ఎవరిని సిట్ అరెస్టుచేయనుందనేది అటు గత పాలకమండలి పెద్దలకు, పూర్వ టిటిడి అధికారులకు వణుకుపుట్టిస్తోంది. ఏదిఏమైనా పదిరోజుల్లో అసలు సూత్రధారులతోబాటు టిటిడిలో మార్కెటింగ్, కొనుగళ్ళు, పోటు విభాగం, విజిలెన్స్‌లో కొందరు పాత్రధారులైన వాళ్ళూ నిందితులు కావచ్చనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది.

# ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీష్ సిసోడియా, సత్యేందర్‌జైన్‌లకు ఎసిబి సమన్లు!

### తరగతి గదుల నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపణలు..

**న్యూఢిల్లీ, జూన్ 4:** ఢిల్లీలోని పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారంటూ ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీశ్‌సిసోడియా, సత్యేందర్ జైన్‌లపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో అవినీతి నిరోధక శాఖ వీరికి సమన్లు జారీ చేసింది. ఈ నెల 6న సత్యేందర్, 9న సిసోడియా ఢిల్లీలోని బ్యూరో కార్యాలయానికి రావాలని అందులో పేర్కొంది. అధికారుల తెలిపిన వివరాల ప్రకారం ఆప్ ప్రభుత్వ హయాంలో సిసోడియా విద్యాశాఖమంత్రిగా, సత్యేందర్ జైన్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ మంత్రిగా ఉన్నారు. వారి నేతృత్వంలో ఢిల్లీలో 12,748 పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణం తలపెట్టారు. ఈ నిర్మాణంలో రూ.వేల కోట్ల అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. 34 మందికి దీని కాంట్రాక్టులు దక్కగా వారిలో చాలామందికి ఆప్‌తో దగ్గర సంబంధాలు ఉన్నట్లు తేలింది. నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తికాకపోగా, భారీగా ఖర్చు చేశారు. తరగతి గదులను 30 సంవత్సరాలు ఉండేలా కడితే వాటికి అయిన ఖర్చు మాత్రం చాలా ఎక్కువగా ఉంది. గడువు ప్రక్రియను పాటించకుండా కన్సల్టెంట్లు, ఆర్కిటెక్ట్‌లను నియమించుకోవడంతో వ్యయం దాదాపు అయిదు రెట్లు పెరిగిపోయింది. ఇటీవల సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన నివేదికలో తరగతి గదుల నిర్మాణ ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని పేర్కొంది. కొత్త టెండర్లు తీసుకోకపోవడంతో, ఈ ప్రాజెక్టు వ్యయం రూ.326 కోట్లు పెరిగిందని రిపోర్టులో తెలిపింది. సిసోడియా, జైన్‌లను విచారించేందుకు మార్చిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో ఏప్రిల్‌లో వీరిపై కేసు నమోదైంది.

# తప్పుడు ఇంజెక్షన్ ఇవ్వడంతో ప్రభుత్వాసుపత్రిలో ఆరుగురు రోగులు మృతి

### ఒడిశాలో విషాదం

**భువనేశ్వర్, జూన్ 4:** వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ఆరు నిండు ప్రాణాలను బలితీసుకుంది. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రోగులకు నర్సు తప్పుడు ఇంజక్షన్ ఇవ్వడంతో వారు ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాలోని కోరాపుట్ జిల్లా కేంద్రంలో గల సాహిద్ లక్ష్మణ్ నాయక్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆసుపత్రిలో ఐసియు, సర్జికల్ వార్డుల్లో చికిత్స పొందుతున్న ఐదుగురు రోగులు నిన్న రాత్రి వేళ గంటల వ్యవధిలో ప్రాణాలు కోల్పోయారు. వీరు మరణించడానికి కొన్ని నిమిషాల ముందు ఆసుపత్రి సిబ్బంది వీరికి రెండో రౌండ్ ఇంజెక్షన్లు వేసినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. 'అర్ధరాత్రి సమయంలో ఓ నర్సు వచ్చి మా పక్కన ఉన్న ముగ్గురు రోగులకు ఇంజెక్షన్ ఇచ్చారు. మా సోదరికి కూడా అలాంటి సూది మందు వేశారు. ఆ తర్వాత కొన్ని క్షణాలకే ఆమె నొప్పితో విలవిల్లాడిపోయింది. డాక్టర్ వచ్చి చెక్ చేసేలోపే ప్రాణాలు కోల్పోయింది' అని ఓ మృతురాలి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆందోళన కొనసాగుతుండగానే ఐసియులో చికిత్స పొందుతున్న మరో రోగికి ఇంజెక్షన్ ఇచ్చారు. కాసేపటికే ఆ రోగి కూడా ప్రాణాలు కోల్పోవడంతో మృతుల సంఖ్య 6కు చేరింది. చనిపోయిన రోగులంతా ఈ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారని, సర్జరీ తర్వాత వారి ఆరోగ్యం మెరుగ్గానే ఉందని మృతుల కుటుంబసభ్యులు తెలిపారు. ఎప్పుడయితే ఇంజెక్షన్ డోసు ఇచ్చారో ఆ తర్వాతే వారి ఆరోగ్యం ఉన్నట్లుండి క్షీణించిందని పేర్కొన్నారు.

నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసుపత్రి సిబ్బందిపై వారు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. పోస్టుమార్టం తర్వాతే మృతికి గల కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు. ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం ఇంకా స్పందించలేదు. మరోవైపు, కాంగ్రెస్‌నేతలు వైద్య కళాశాల వద్ద ధర్నాకు దిగారు. నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై దర్యాప్తు జరిపిస్తామని కోరాపుట్ జిల్లా కలెక్టర్ వి.కీర్తి వాసన్ విలేకరులకు తెలిపారు. అవసరమయితే రాష్ట్ర ప్రభుత్వం సహాయం కోరుతామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-06-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
దశమి రా. 2.17
హస్త పూర్తి
వర్జ్యం ప. 1.02-2.56
దు. ఉ.9.56-10.48, 2) మ.3.10-సా.4.02
శుభసమయం: ఉ. 7.45-8.15, 2)సా. 4.45-6.25
రాహుకాలం = మ.1.30-3.00

## వారాఫలం

మేషం : [illegible]
వృషభం : ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. [illegible] వస్త్రలాభం.
మిథునం: ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది. [illegible]
కర్కాటకం : వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. [illegible]
సింహం: [illegible]
కన్య : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.
తుల : వృత్తి, వ్యాపారాలలో అటు పోట్లు ఎదురైన [illegible] ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.
వృశ్చికం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శ్రమానంతరం పనులు పూర్తి కాగలవు.
ధనుస్సు: ఊహించని అతిథుల రాక. [illegible] నూతన పరిచయాలు [illegible]
మకరం: సంఘంలో గౌరవం లభిస్తుంది. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు. వాహన సౌఖ్యం.
కుంభం: [illegible] వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.
మీనం: [illegible] ఆరోగ్య, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

# ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధులసభ చీఫ్‌గా జర్మనీ అనలీనా బేర్‌బాక్

**న్యూయార్క్, జూన్ 4 :** ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధుల సభకు నూతన అధ్యక్షురాలిగా జర్మనీ విదేశాంగ శాఖ మాజీ మంత్రి అనలీనా బేర్‌బాక్ ఎన్నిక అయ్యారు. రష్యా డిమాండ్ చేసినట్లుగా రహస్య బ్యాలెట్ ద్వారానే సభ్య దేశాలు ఓటింగ్‌లో పాల్గొన్నాయి. అయితే మొత్తం ఇద్దరు అభ్యర్థులు ఈ పదవి కోసం పోటీ చేయగా భారీ మెజార్టీతో అనలీనా బేర్‌బాక్ గెలిచారు. జర్మన్ దౌత్యవేత్త హెల్గా ష్మిడ్ ఘోర పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికకు మెజార్టీ మార్కు 88 ఓట్లు మాత్రమే కాగా అనలీనా 167 ఓట్లు సాధించారు. హెల్గా ష్మిడ్‌కు కేవలం 7 ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. ప్రాంతాల వారీగా ప్రతీ ఏటా నిర్వహించే ఈ ఎన్నికలను రహస్య బ్యాలెట్ ద్వారా నిర్వహించాలని రష్యా డిమాండ్ చేసింది. అందుకు సభ్య దేశాలు కూడా అంగీకారంతెలిపాయి. దీంతో రహస్యబ్యాలెట్ పద్ధతిలోనే ఓటింగ్ నిర్వహించారు. ముఖ్యంగా అధ్యక్ష పదవికోసం జర్మనీ విదేశాంగ శాఖ మాజీ మంత్రి అనలీనా బేర్‌బాక్, జర్మన్ దౌత్యవేత్త అయిన హెల్గా ష్మిడ్ పోటీలోకి దిగారు.

వాణిజ్యం గత నాలుగేళ్ళుగా ...

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 124 పేజీలు: 10+4 వెల: 6.50


ముజిబుర్ రహ్మాన్ జాతిపిత గుర్తింపు రద్దు 5లో

హమాస్ కొత్త అధినేతగా అల్ హద్దాద్!



విజయోత్సవంలో విషాదం..

## బెంగళూరు స్టేడియంలో
# తొక్కిసలాట

**11 మంది మృతి, 50మందికి పైగా గాయాలు**

కోహ్లి బృందం అభినందన సమావేశానికి తరలివచ్చిన లక్షల మంది అభిమానులు

చిన్నస్వామిస్టేడియం గేట్లు బద్దలు కొట్టి తోసుకువచ్చిన ఘటనలో పలువురికి గాయాలు

పరిస్థితి అదుపు తప్పడంతో లాఠీ-ఛార్జి

ఘటనపై న్యాయవిచారణకు ఆదేశించిన సిఎం సిద్దరామయ్య

మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం

ప్రధాని మోడీ, బిసిసిఐ దిగ్భ్రాంతి

**బెంగళూరు, జూన్ 4:** ఐపిఎల్ 18వ సీజన్‌లో ఛాంపియన్‌ట్రోఫీ గెలుచుకుని స్వరాష్ట్రానికి తిరిగివచ్చిన రాయల్‌ఛాలెంజర్స్ విజయోత్సవ వేడుకలు విషాదాన్ని నింపాయి. భారీ ఎత్తున తరలివచ్చిన కోహ్లీ, ఆర్సీబీ అభిమానులు తోసుకురావడంతోపోలీసులకు సైతం కట్టడిచేయడం కష్టం అయింది. ఈ తొక్కిసలాటలో 11 మంది చనిపోగా 50 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ట్రోఫీని గెలుచుకని బెంగళూరుకు ప్రత్యేక విమానంలో వచ్చిన కోహ్లీ బృందానికి కర్ణాటక ప్రభుత్వం అభినందన సభ ఏర్పాటుచేసింది. నగరంలోనిచిన్నస్వామి స్టేడియంలో ఈకార్యక్రమం ఏర్పాటుచేసారు. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈసభ ఏర్పాటయింది. ఈ కార్యక్రమానికి ఉచిత పాస్‌లు అందించినట్లు కూడా తేలింది. పాస్‌లు లేని అభిమానులు ఒక్కసారిగా భారీ సంఖ్యలో వచ్చిపడ్డారు. భద్రతా బలగాలు ఉన్నప్పటికీ అభిమాన గుంపులు ఎక్కువ కావడంతోపరిస్థితి అదుపు తప్పింది. 18వ నెంబరు గేట్ వద్ద పెద్ద ఎత్తున తొక్కిసలాటజరిగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీఛార్జిచేసారు. అయినా కూడా అభిమానులు ఎక్కడా తగ్గలేదు. ఎయిర్ పోర్టునుంచి చిన్నస్వామి స్టేడియం వరకూ ఆర్సీబీ జెండాలు చేతబూనిన అభిమానులు ఇంత భారీ సంఖ్యలో వస్తారని ఎవ్వరూ ఊహించలేదు. లక్షమందికిపైగా వచ్చినట్లు కెసిఎ అంచనా >>2

ఆర్‌సిబి అభిమానులకు క్షమాపణ చెప్పిన డికె 2లో

## అన్ని జిల్లా కేంద్రాలలో
# పి-4 కార్యాలయాలు



బుధవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశ దృశ్యం

సిఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రి మండలి భేటీ

సిఆర్‌డిఎ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం

వివిధ సంస్థలకు భూకేటాయింపులపై రాయితీలకు ఆమోదం

248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి

17మంది యావజ్జీ ఖైదీలకు క్షమాభిక్ష

వైఎస్సార్ జిల్లాపేరు వైఎస్సార్ కడపగా మార్పు

జగన్ తప్పులు చేసినట్లు రుజువైతేనే చర్యలు: సిఎం

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** తనను జైల్లో పెట్టారని జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది..అది కరెక్ట్ కాదు కద్దా అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పుచేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదు అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం భేటీ జరిగింది. వివిధ సంస్థలకు చేసిన భూకేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అదే విధంగా సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించారు. సత్ప్రవర్తన కలిగిన 17 మంది జీవిత ఖైదీల విడుదలకు ఆమోదం తెలిపిన మంత్రివర్గం, జైళ్లలో సంస్కరణలు తేవాలని నిర్ణయించారు. ఉద్దానం, కుప్పం రక్షితనీటి సరఫరాకు వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చేందుకు ఆమోదించారు. 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు, వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ సమావేశంలో ఆమోదముద్ర వేశారు. పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు నిర్ణయించారు. పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నిబంధనల సవరణలపై చర్చించారు. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదించారు. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యాలు కల్పించాలని, పరిశ్రమలు, కార్పొరేట్ రంగంలో పనిచేసేందుకు మహిళలకు అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం తెలిపిన మంత్రివర్గం,కుప్పం నియోజకవర్గంలో రూ.8.22 కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండ్ విడుదల చేయాలని నిర్ణయించారు. పలు సంస్థలకు >>2

# నియంతలు కొట్టుకుపోయిన రోజు జూన్-4

## యేడాది కూటమి పాలన సందర్భంగా సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** మహా ప్రజా విప్లవంతో ఏపీలో దుష్టుని రాజ్యం అంతరించిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ఇక జనం జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రజలు దగ్గరకు రానివ్వరన్నారు. వైకాంగ్రెస్ పార్టీ అదృశ్యం కావడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి సరిగ్గా ఏడాది కావడంతో ఈ ఘనవిజయాన్ని గుర్తు చేస్తుకుంటూ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. జూన్ 4న ప్రజల తీర్పుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని గుర్తు చేశారు. అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు అని, సైకో పాలనకు అంతం పలికి ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు అని స్పష్టం చేశారు. ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు అని వెల్లడించారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమా >>2

# 700 ఎలక్ట్రికల్ బస్సులు

## ఆర్టీసి రీజనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి

**వెంకటగిరి, జూన్ 4, ప్రభాతవార్త:** కాలుష్య నివారణకు మొదట విడుదల 700 ఎలక్ట్రికల్ బస్సులను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు నెల్లూరు ఆర్టీసీ రీజినల్ చైర్మన్, రాష్ట్ర బోర్డు డైరెక్టర్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి ఆర్టీసీ డిపో, బస్టాండ్లను ఆయన పరిశీలించారు. మొదటి విడుదల 700 బస్సులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వనున్నట్లు తెలిపారు. అంచలంచెలుగా అన్ని డిపోలకు ఎలక్ట్రికల్ బస్సులను తెప్పిస్తామని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆర్టీసీ సమస్త లక్ష్యమని చెప్పారు. బస్సులను పరిశుభ్రంగా ఉంచడం, సమయానికి నడపడం వంటి కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఆర్టీసీ డిపో కార్యాలయం, బస్టాండు పైన పెచ్చులు ఊడుతున్నాయని వీటి రిపేర్లకు నిధులు తెప్పిస్తానని తెలిపారు. ఆగస్టు నెల 15 నుండి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో 300 మె.వా సౌర విద్యుత్ ప్లాంట్లు

## ఎస్ఎఇఎల్ సంస్థ ఏర్పాటు

**విజయవాడ, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో భారీ సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుంది.ఎస్ఏఈఎల్ సోలార్ ఎంహెచ్‌పీ1 ప్రైవేటు లిమిటెడ్ సంస్థ దీన్ని ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు రూ.1130 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి) నిర్వహించిన కాంపిటీటివ్ బిడ్డింగ్‌లో ఎస్ఏఈఎల్ 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ను దక్కించుకుంది. రాష్ట్రంలో ప్రాజెక్టు ఏర్పాటు చేయనుండటంతో, ఆ సంస్థతో డిస్కంలు విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని(పీపీఏ)కుదుర్చుకోవాల్సిన అవసరం లేదు. విద్యుత్ ఎక్స్‌పోర్ట్ పాలసీ నిబంధనలు వర్తిస్తాయి. దీని ప్రకారం ప్రాజెక్ట్ నుండి వచ్చే విద్యుత్‌ను తొలి ప్రాధాన్యత కింద రాష్ట్రం కోరితే ఇవ్వాల్సి ఉంటుంది. లేకుంటే ఆ విద్యుత్‌ను ఇతర రాష్ట్రాల్లో సంస్థ విక్రయిస్తుంది. ఎస్ఏఈఎల్ సుమారు 6.5 గిగావాట్ల కంటే ఎక్కువ ఇండిపెండెంట్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను(ఐపీపీ) నిర్వహిస్తోంది. ఆధునాతన టన్నెల్ ఆక్సైడ్ పాసివేటెడ్ కాంట్రాక్ట్(టాప్‌కాన్)సాంకేతికను వినియోగించి 3.5 గిగావాట్ల సామర్థ్యం ఉన్న సౌరమాడ్యూల్ తయారీ యూనిట్‌నూ నిర్వహిస్తోంది. పంజాబ్,హర్యానా,రాజస్థాన్‌లలో 11 వేస్ట్ టు ఎనర్జీ (చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి) ప్లాంట్లను నిర్వహిస్తోంది. వాటి ద్వారా ఏటా 2 మిలియన్ టన్నుల వ్యవసాయ వ్యర్థాలను సంస్థ వినియోగిస్తోంది.ప్రాజెక్ట్ ఏర్పాటుకు అవసరమైన నిధులను విదేశీ ఆర్థిక సంస్థల నుంచి సమకూర్చుకోనున్నట్లు సంస్థ తెలిపింది. ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్(ఏఐబీ) న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్(ఎన్‌డీబీ).సొసైటీ జనరల్ గ్రూప్‌లు ఒక్కొక్కటి 44 మిలియన్ డాలర్ల (రూ.377కోట్లు) చొప్పున అందిస్తాయని సెకికి దాఖలు చేసిన బిడ్డింగ్ ప్రతిపాదనల్లో తెలిపింది. ఈ మొత్తాన్ని ప్రాజెక్ట్ అమలు, అభివృద్ధి, నిర్వహణకు సంస్థ వినియోగించనుంది. విద్యుత్ ఎక్స్‌పోర్ట్‌పాలసీ కింద 16 వేల మెగావాట్ల >>2



ఆచార్య ఎవివిఎస్ స్వామి

# నేడే ఎపి ఎడ్‌సెట్ పరీక్ష

## ఏర్పాట్లు పూర్తి: ఆచార్య ఎవివిఎస్ స్వామి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా 2025-26విద్యా సంవత్సరంలో బిఈడి కోర్సుల్లో ప్రవేశాల కొరకు నిర్వహించే ఏపి ఎడ్‌సెట్-2025 ఆన్‌లైన్ కంప్యూటర్ బెస్డ్ టెస్టుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పర్యావరణ విభాగం ప్రొఫెసర్,ఏపి ఎడ్‌సెట్ -2025 కన్వీనర్ ఆచార్య ఏవివిఎస్ స్వామి తెలిపారు. ఎడ్‌సెట్ ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్టుకు మొత్తం 17,795మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 87 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం >>2

# యేడాదైనా హామీల అమలు హుళక్కి..

వైఎస్సార్సీ ఆధ్వర్యంలో రాష్ట్రమంతా 'వెన్నపోటు దినం'

ఒక్క యేడాదిలో రూ.లక్షా యాభైవేల కోట్ల అప్పు చేసిన కూటమి ప్రభుత్వం: మాజీ మంత్రి బుగ్గన

**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** సూపర్ సిక్స్ సహా 143 హామీలతో ప్రజలను నమ్మించి ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయలేదు. చంద్రబాబు చేసిన ఈ మోసంపై ప్రజల తరపున వైఎస్సార్‌సీపీ ఉద్యమబాట పట్టింది. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు ఏపీ ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజైన ఇవాళను వెన్నుపోటు దినంగా పాటించాలని నిర్ణయించి నిరసనలకు దిగింది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ఆందోళన, వెన్నుపోటు దినంలో పాల్గొంటున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు, కూటమి సర్కార్ ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిందని ప్రజాగ్రహం, చంద్రబాబు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని నినాదాలు చేశారు. చంద్రబాబు అబద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రోజు, ఓట్లేసిన ప్రజలకే వెన్నుపోటు పొడిచిన రోజు ఈ రోజు. అప్పుడు మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారనుకుంటే ఏడాది కాలంగా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారు. చంద్రబాబు గతంలో కూడా చెప్పిన హామీలను నెరవేర్చిన ఘనత ఎప్పుడూ లేదని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. చంద్రబాబు మారాడు మారాడు అనుకుంటే చంద్రబాబు ఎప్పటికీ మారడు. డోన్‌లో వైఎస్సార్‌సీపీ వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూడ లక్షల కోట్లు అప్పు చేస్తే నేడు కూటమి ప్రభుత్వం సంవత్సరంలోనే లక్ష యాభై వేల కోట్లు అప్పు చేసిందన్నారు. కరెంటు బిల్లులు పెంచబోమని చెప్పి ఇష్టం వచ్చినట్లు పెంచి సూపర్ సిక్స్ అంటూ పిల్లల నుంచి ముసలి వారి వరకు మోసం చేశారు. సంపద సృష్టిస్తాం అని చెప్పి చివరకు పథకాల హామీలలో చేతులు ఎత్తేస్తున్నారని విమర్శించారు.

పులివెందులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలప్పుడు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, నెలకు రూ.1500, రైతన్నలకు ఏడాదికి రూ.20000, అమ్మఒడి, ఫీజు రీయింబర్స్ మెంట్ ఆరోగ్యశ్రీ పథకాలను నిర్వీర్యం చేశారు.

పులివెందుల మెడికల్ కాలేజీకి 50 సీట్లు వస్తే వెనక్కు పంపిన నీచ చరిత్ర చంద్రబాబుది అన్నారు. పులి వెందుల నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో 90శాతం పనులు అయితే మిగిలిన 10 శాతం పనులను ఈ ప్రభుత్వం చేయలేదని వైఎస్సార్సీ నేతలు విమర్శించారు.

# జులై 21 నుంచి వర్షాకాల పార్లమెంటు 2లో

ఆగస్టు 12 దాకా సమావేశాలు




## 'కల్తీ' నెయ్యి కేసులో
# 'మాజీ'లకు నోటీసులు!

## సిట్ అదుపులో వైవి పిఎ అప్పన్న

సాక్ష్యాధారాలతో లోతుగా విచారణ

**తిరుమల,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీకి స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరాలో కల్తీనెయ్యితో సరిపెట్టుకున్నారని బలమైన ఆరోపణలపై సిబిఐ సిట్ అధికారులు సాక్ష్యాధారాలు సేకరించారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు ప్రధాన నిందితులు తమిళనాడు ఏఆర్ డెయిరీ ఎండి రాజశేఖరన్, నెయ్యిసరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌లోని పరాగ్‌డెయిరీ, ప్రీమియర్ అగ్రిపుడ్స్,అల్ఫామిల్క్‌పుడ్స్, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను సిట్ నాలుగునెలల క్రిందటే అరెస్టుచేసి కీలక ఆధారాలు రాబట్టింది. వీరేగాక మరో ఐదారుగురు టిటిడి ఉద్యోగులను సిట్ అరెస్టుచేసింది. ఇప్పుడు టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు(పిఎ) అప్పన్నను, మరో ఆరుగురు టిటిడి ఉద్యోగులను అదుపులోకి తీసుకున్న సిట్ >>2



# ముంబయి, చెన్నై, విశాఖ మునిగి పోతాయా?

శరవేగంగా కరిగిపోతున్న హిమనీ నదాలు

మూడు నగరాలకు జలప్రమాదం ఉందంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ, జూన్ 4:** అభివృద్ధి పేరుతో మానవ జాతి సృష్టిస్తున్న విధ్వంసం కారణంగా ఈ శతాబ్దం చివరి నాటికి భూమి సగటు ఉష్ణోగ్రత 2.7సెంటిగ్రేడ్ పెరిగే అవకాశం ఉందని దీనివల్ల ప్రపంచంలోని పలు దేశాలు మునిగిపోయే ముప్పు ఎదుర్కొంటాయని ఒక సర్వే నివేదిక సంచలనం సృష్టిస్తోంది. పైగా అందులో భారతదేశం కూడా ఉందంటూ ముంబై, విశాఖ, చెన్నై నగరాలు జల సమాధి అవుతాయని కూడా ఆనివేదికలో ప్రస్తావించారు. ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా ఈ శతాబ్దం చివరినాటికి భూమిపై ఉన్న మంచు పర్వతాలు, హిమనీ నదాలు కేవలం పావు వంతు మాత్రమే మిగిలి ఉంటాయని, మిగిలిన మూడు వంతులు కరిగిపోతాయని పేర్కొన్నారు. దీని కారణంగా ప్రపంచంలోని కొన్ని దేశాలతో పాటు భారతదేశంలో ముంబై, చెన్నై, విశాఖపట్నం వంటి తీరప్రాంత నగరాలు జలమయం అవుతాయని చెబుతున్నారు. దాదాపు రెండు అడుగుల మేర నీటిలో మునిగిపోతాయని ఈ సర్వేలో పేర్కొన్నారు అధ్యయనకారులు. ఇప్పటికే స్విట్జర్లాండ్‌లో ఎత్తైన పర్వతాల నుండి ఒక మంచు చరియలు విరిగిపడి దిగువప్రాంతాలలో విధ్వంసం సృష్టించింది. ఈ మంచు తుఫాను దిగువలోయలోని బ్లాటెన్‌అనే గ్రామాన్ని నామరూపాల్లేకుండా చేసింది. అక్కడి ప్రజలకు కనీసం దాని నుండి బయటపడే అవకాశం కూడా లేకుండాపోయింది.క్షణాల్లోనే ఆ ప్రాంతమంతా స్మశానంలా మారింది. బార్చ్ అని పిలువబడే ఈ హిమనీనది వల్ల గ్రామంలోని తొంభైశాతం ప్రాంతం పూర్తిగా నాశనమైంది. ఈ విలయం నుంచి 300మంది తప్పించుకుని బయటపడ్డారు. ఉష్ణోగ్రత మరో తాజా అధ్యయనం ప్రకారం ప్రపంచంలోని హిమానీనదాలు గతంలో అంచనా వేసిన దానికంటే చాలా వేగంగా కరుగుతున్నాయి.

వార్త


కిందపడిన ప్రతిసారి సర్దుకుని మళ్లీ లేచినప్పుడే అది మన అతి ఉత్తమమయిన గొప్పతనాన్ని చాటుతుంది.

-గోల్డ్‌స్మిత్

# బ్రహ్మోస్త్ర పాటవం!

అణ్వాయుధాలు ఉండడమే కాదు యుద్ధ నీతి, యుద్ధ రీతి కూడా తెలిసి ఉంటేనే యుద్ధంలో విజయం సాధించడం సాధ్యమౌతుంది. లేకుంటే శత్రువు చేతికి చిక్కి అవమానాలు పాలవడమే మిగులుతుంది. ఇప్పుడు పాకిస్థాన్‌కు అదొక్కటే మిగిలింది. మూడుసార్లు చావుదెబ్బతిన్నా నైజం మార్చుకోకుండా దాయాది దేశం భారత్‌ను సాధించాలనుకోవడమనేది అవివేకం. ఈ విషయాన్ని పాకిస్థాన్ గుర్తించేసరికి పుణ్యకాలం పూర్తయిపోతుంది. అణ్వాయుధాలున్నాయంటూ భయపెట్టడ మొక్కటే ఆ దేశ డొల్లతనానికి నిదర్శనం. ఆ దేశం, ఈ దేశం మద్దతు ఉన్నా నిన్నమొన్నటి ఇండో పాక్ యుద్ధంలో కనీసస్థాయిలో భయపెట్టలేక పోయింది. కేవలం భారత్ అస్త్రాలను మట్టుపెట్టామని చెప్పుకోవడమే ఆ దేశ యుద్ధరీతిగా బయటపడింది. ఆ వ్యూహానికి చైనా టర్కీ వంటి దేశాలు ఎంతగా తాళం వేసినా కుట్రలు, కుతంత్రాలు భారత్ యుద్ధతంత్రం ముందు వెలవెలపోయాయి. భారత్ నేవీ బలగాన్ని, పలు అస్త్రాలను మాత్రమే నమ్ముకుని యుద్ధానికి దిగింది. అణ్వాయుధాల ఊసే ఎత్త లేదు. ఒక్క బ్రహ్మోస్త్రంతో పాక్ సైన్యాన్ని మట్టి కరిపించింది. ఈ సందర్భంగా బ్రహ్మోస్త్రమే భారత్ పరువు నిలబెట్టిందని చెప్పాలి. భారత్ అమ్ములపొదిలో ఓ బాణమే బ్రహ్మోస్త్రం. ఒక విజయం వెయ్యేనుగుల బలాన్నిస్తుంది. ఇందులో ఒక్క అక్షరం కూడా పాలుపోలేదు. బ్రహ్మోస్ ఘన కీర్తి వెలుగులోకి వచ్చాక మరిన్ని బ్రహ్మోస్‌ల తయారీకి, రాఫెల్స్ తయారీకి దారి తీసింది. 2030 సంవత్సరం నాటికి 26 రఫేల్ మెరైన్ ఫైటర్ విమానాలతో భారత నౌకాదళ ఆయుధ సంపత్తి మరింత పటిష్ఠం కానుంది. ఈ రఫేల్‌మెరైన్ ఫైటర్ విమానాలను పూర్తిగా సముద్ర జలాల్లో మాత్రమే వినియోగించే అవకాశం ఉంటుంది. ఈ విమానాల కొనుగోలు కోసం రూ.63 వేల కోట్ల ఫ్రాన్స్, భారత్ అంతర్ ప్రభుత్వ ఒప్పందం జరిగింది. పాక్ మీద ఎప్పుడూ మనమే పైచేయిగా ఉన్నాం. ఈ విమానాల్లో అధిక భాగాన్ని భారత్‌లోనే తయారుచేస్తారు. శిక్షణ, సిమ్యులేషన్, పరికరాలు, ఆయుధాలు, పనితీరు ఆధారిత రక్షణ సరఫరాలు అన్నింటికీ ఈ ఒప్పందం వర్తిస్తుంది. దీంతో భారత దేశానికి 62 రఫేల్ ఫైటర్ విమానాలు అందుబాటులోకి వస్తాయి. ఈ రఫేల్‌మెరైన్ జెట్ విమానాలు జోడు కావడంతో ఫ్రాన్స్ తర్వాత రఫేల్ రెండు తరాల విమానాలు గల తొలిదేశంగా భారత్ మారుతుంది. ఫలితంగా భారత వాయు, నౌకాదళాల బలం మరింతగా పెరుగుతుంది. గగనతలం, సాగరజలాల్లో భారత దేశానికి ఆధిపత్యం లభిస్తుంది. బ్రహ్మోస్ క్షిపణి ఒక్కటే ఇంతటి ఘనకార్యం సాధిస్తే ముందస్తు వ్యూహంతో సిద్ధం జేసిన నేవీ దళాలనుకూడా రంగంలోకి పంపితే పాక్ భస్మీ పటలమేనని కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ చెప్పిన విషయాలు వింటే ఎంతో పకడ్బందీగా మన రక్షణ సంపత్తిని పెంపు చేసుకునే కార్యక్రమంలో వ్యూహాత్మక ప్రణాళికను జాతి నేతలకు ప్రణామాలు అర్పించాల్సిందే! పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లను లక్ష్యంగా చేసుకుని జరిగిన క్షిపణి దాడులు పాకిస్థాన్ వైమానిక లాజిస్టిక్స్, సైనిక సమన్వయాన్ని గణనీయంగా దెబ్బతీశాయి. ఇప్పట్లో కోలుకోవడం కష్టమే. బ్రహ్మోస్ దాడులు భారతదేశ సైనిక సామర్థ్యాలకు నిదర్శనంగా, పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై దాడితో గణనీయమైన నష్టం కలిగించాయి. కనుక మన దేశ సైనిక ఔన్నత్యాన్ని గుర్తుచేసుకుంటూ నిశ్చింతగా నిద్రపోవచ్చు. ఈ ఆపరేషన్ సిందూర ప్రభావమే భారత్ పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ కుదిర్చింది. ఐనా మాట నిలకడలేక, ఎన్నోసార్లు కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించిన ప్రబుద్ధ దేశం కనుక నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాంతో ఆయుధ సంపత్తిని పెంచుకోవాల్సినఅగత్యమే ఏర్పడింది. నిజమైన 'బ్రహ్మోస్త్రం'ఎలా వుంటుందో పురాణ ప్రవచనాల్లో చెప్పగా విన్నాం. మళ్ళీ ఇప్పుడు పాక్ అధ్యక్షుని నోట. పాక్ దుశ్చర్యలను, ఉగ్రవాద దురాగతాలను ప్రపంచ దేశాలకు తెలియచెప్పిఎండకట్టేందుకు అఖిల పక్ష నేతలు, పార్లమెంట్ సభ్యుల బృందాలు మన దేశం తరపున విదేశాల్లో తిరుగుతూ ఉంటే పాకిస్థాన్ మాత్రం పాక్ గడ్డమీద నుంచే మన బ్రహ్మోస్‌ను కీర్తిస్తోంది. బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని ప్రధాని నరేంద్రమోడీ కాన్పూర్ సభలో చెప్పడానికి ఇదే కారణమై ఉంటుంది. వివరించారు. ఆప రేషన్ సిందూర్ ప్రతాపాన్ని, సైనిక శక్తిని యావత్ ప్రపంచం చూసిందని, మన బలం, బలగాల విషయమై ప్రపంచానికి ప్రధాని గర్వంగా చాటి చెప్పారు. 290 కి.మీ కంటే ఎక్కువ దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం కలది. బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణి. లక్ష్యాల ఛేదనలో అత్యంత ఖచ్చితమైన ఫలితాలనిస్తుందని ప్రతీతి. ఆపరేషన్ సిందూర్, ఇతర సైనిక కార్యకలాపాలలో బ్రహ్మోస్ క్షిపణి పనితీరు భారత సైన్యానికి ఎనలేని ఆస్తిగా మారింది. భారత్ తనసొంత తెలివి తేటలతో రూపొందించుకున్న అతిశక్తి బ్రహ్మోస్ ఉంది. దానిపేరు వింటేనే పాక్‌హడలిపోతోంది. ఆవిషయం ఆ దేశ అధ్యక్షుడే సహబాజ్ షరీఫ్ స్వయం గా చెప్పారు. బ్రహ్మాస్ శక్తిని గుర్తించి ఎదుర్కొందామని చూసేసరికే తమ మీద దాడి చేసిందని చెప్పారు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేక్‌ఇన్ ఇండియా శక్తిని ప్రపంచం గమనించే స్థాయిలో తమ ప్రతిభ పాటవాలను చూపగలిగాయి. పాకిస్థాన్‌లోని వందల కిలోమీటర్‌ల దూరంలో ఉన్న పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందంటేనే భారత్ సంపూర్ణ విజయం సాధించినట్లే లెక్క!

ఒక వ్యక్తి పేదరికాన్ని సంపదను నిర్ణయించేది ఆ వ్యక్తి సంపాదనగాని, ఆదాయంకాని కాదు. అతడి ఆదాయానికి, ఖర్చుకీ మధ్య ఉన్న వ్యత్యాసం అంతే.



డేనియల్

గులాబీ బోధ చేయదు. పరిమళాన్ని గుబాళిస్తుంది. అలాగే అధ్యాపకుడు తన జీవిత పరిమళంతో బోధించాలి.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



## చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడులసంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదికప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతందాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి. బాధితులు భయంతో మౌనంగా ఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అంతేకాదు, మత్తు పదార్థాలు, అసభ్యవీడియోలు, సోషల్ మీడియా వల్లనూ బాలబాలికలు ప్రమాదంలో పడుతున్నారు. పోక్సో చట్టం వంటి చట్టాలున్నా అమలు లోపం వల్ల నేరగాళ్లకు శిక్షలు పడటం అరుదు .న్యాయవ్యవస్థ వేగంగా స్పందించాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## గురుకుల అడ్మిషన్లు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బాలుర, బాలికల గురుకులాలలో అడ్మిషన్లు5వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ కోర్సులలో అడ్మిషన్లను రాష్ట్రంలోని33జిల్లా కేంద్రాలలో విద్యార్థులకు వచ్చిన మార్కులు మెరిట్ ఆధారంగా అన్ని గురుకులాలకుఒక చోటకౌన్సిలింగ్ నిర్వహించాలి. ప్రభుత్వం నిర్ణయించిన సీట్లు ప్రతి కళాశాలలో భర్తీ అయ్యే విధంగా చూడాలి గురుకుల ఇంటర్ కళాశాలలో తప్పని సరిగాసైన్స్ మ్యాథ్స్ సబ్జెక్టులతోపాటుగా సామాజిక శాస్త్రాలు అయిన ఎకనామిక్స్, హిస్టరీ, సివిక్స్, కామర్స్, వంటి కోర్సులనునూతన విద్యాసంవత్సరంలో ప్రారంభించాలి.

- రాపాక రవీందర్, జనగాం

## ఆదాయ మార్గాలను సృష్టించాలి

ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు విపరీతంగా ఖర్చుచేస్తున్నాయి. ఇది దీర్ఘ కాలంలో ఆర్థిక అస్థిరతకు దారితీస్తుంది. వీలైనంత త్వరగా ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు కోత విధించి ఆదాయ మార్గాలను సృష్టించాలి. ఉచిత పథకాలను ఎత్తివేసి ఆదాయ మార్గాలను సృష్టించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

- టి.ముత్యంరెడ్డి, సిద్దిపేట జిల్లా

## ఓర్వలేకనే విమర్శలు

రేవంత్‌రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. వారి కోసంచాలా కష్టపడుతున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వారి కోసం ఎన్నోపథకాలను రూపొందిస్తూ అమలు పరుస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, పెన్షన్లు ఇస్తూ పేద ప్రజలను ఆదుకుంటున్నారు. పెట్టుబడుల కోసం విదేశీ పర్యటనలు చేస్తున్నారు. ఐ.టి, పరిశ్రమలనుస్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తాపత్రయపడుతున్నారు. మహిళా క్యాంటీన్లు, స్కిల్ యూనివర్సిటీ ఇలా ఎన్నో కార్యక్రమాలు, పథకాలకు కార్యరూపం ఇస్తున్నారు. తెలంగాణలో అన్నిరంగాలను అభి వృద్ధిచేసి రాష్ట్రాన్ని దేశంలో ముందువరసలో నిలబట్టేలా పనిచేస్తున్నారు. గత ముఖ్యమంత్రిలాగా అధికారులను, మంత్రులను, ప్రజలను ఎవరినీ కలవకుండా నిద్రపోవడం లేదు.

-మిథునం, హైదరాబాద్

## పాక్‌ను నమ్మేదెలా?

గాంధీ, బుద్ధుడువంటి అహింసావాదులు, వివేకానంద, పరమహంస లాంటి మహాపురుషులు, రామదాసు, త్యాగయ్య, అన్నమయ లాంటి గొప్ప భక్తులు జన్మించిన పవిత్ర దేశాన్ని ఏలిన ప్రభువులు పొరుగు దేశాలతో యుద్ధాలు చేయాలని వారిపై ఆధిపత్యం చెలాయించాలని ఎప్పుడూ కోరుకోలేదు. యుద్ధాలు చేసే పరిస్థితులు రాకూడదని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని విదేశీ ప్రతినిధులతో చర్చలు, సంప్రదింపులు జరిపే వారు. శాంతి ఒప్పందాలు కుదుర్చుకునేవారు. అయితే దేశంలో శాంతి వాక్యులు లేకుండాపోయాయి. పొరుగుదేశం వారు అల్లర్లు, అలజడులు సృష్టిస్తు అమాయక జనాల్ని చంపుతున్నారు. యుద్ధానికి కాలుదువ్వుతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఘనతను చాటిన పోటీలు

జూన్ ఒకటవ తారీఖున ముగిసిన ప్రపంచ సుందరి ఎన్నిక పోటీలు ఘనంగా ముగిసాయి. తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అనేక విమర్శల మధ్య కొన్ని రోజులుగా ఇతర దేశాల నుంచి వచ్చిన వారందరికి సకల సదుపాయాలు సమకూర్చి పోటీ నిర్వహణ నిర్విఘ్నంగా పూర్తిచేసి తన ఘనతను ప్రపంచానికి చాటిచెప్పింది. ఇందులో ప్రథమ ద్వితీయ శ్రేణి పొందిన సుందరిలకు హృదయ పూర్వక అభినందనలు. కవులు వర్ణించి నట్టు అందాన్ని కొలవడానికి పనిముట్లు లేవు.

-డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పెను ప్రమాదంలో ప్రకృతి శోకం

*పర్యావరణాన్ని పరిరక్షించకపోతే జరిగే పరిణామాలను తెలియచేయడానికి భూగ్రహం విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రతిఏటా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుగుతున్నది. జన జీవితాల్లోకి ఇబ్బడి ముబ్బడిగా వచ్చిచేరుతున్న ప్లాస్టిక్ వలన అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడమనే అంశాన్ని2025 సంవత్సరపు ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రధాన అంశంగా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయం. ప్రపంచం ఎదుర్కొంటున్న కాలుష్య సంబంధిత సమస్యలకు మూలం శిలాజఇంధనాల వాడకం విపరీతంగా పెరగడమే. సౌరశక్తి వాడకంపై దృష్టిసారించకుండా శిలాజ ఇంధనాల వినియోగం అధికంచేయాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వితండవాదం పర్యా వరణానికి పెద్దదెబ్బ. ఇప్పుడిప్పుడే 'క్లీన్ ఎనర్జీ' పై దృష్టి సారిస్తున్న ప్రపంచానికి ట్రంప్ నిర్ణయం ఆందోళన కలిగిస్తు న్నది. ట్రంప్ బాధ్యతారాహిత్యానికి ప్రపంచం మూల్యం చెల్లించుకోక తప్పదు.*



సుంకవల్లి సత్తిరాజు

ప్రకృతి భూమికి గొడుగు వంటిది. మానవ మనుగడకు రక్షణకవచం లాంటి ప్రకృతిని విధ్వంసం చేయడం మనల్ని మనం ప్రమాదంలో పడేసుకోవడమే. మన చుట్టూ ఆవరించిఉన్న ప్రకృతిని నిర్లక్ష్యం చేసి, పర్యావరణానికి ముప్పు కలగచేయడం క్షమార్హం కాదు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరిస్తూ, ఎన్నో అవగాహనా సదస్సులు, ఎన్నో అంతర్జాతీయసమావేశాలు జరుగుతున్నా పర్యావరణ విధ్వంసం యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. పర్యావరణ విధ్వంసంతో మానవ ప్రపంచం విలపిస్తున్నది. ప్రపంచాన్ని పచ్చదనంతో నింపితేనే భూగ్రహాన్ని కాపాడగలం. స్వీడన్, ఫిన్లాండ్, న్యూజిలాండ్, ఐస్‌లాండ్, డెన్మార్క్, యు.కె, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ వంటి దేశాలు హరిత దేశాలుగా పేర్కొనబడుతున్నాయి. సహజ వనరులను పరిరక్షించి, కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా డెన్మార్క్ గ్రీనెస్ట్ కంట్రీ దిశగా పయనిస్తున్నది. ఖతార్, నైజర్, గ్రీన్‌లాండ్ వంటి దేశాల్లో పచ్చదనం తక్కువగా ఉంది. ధరిత్రిని కలుషిత వ్యర్థాల నుండి కాపాడడం, ప్లాస్టిక్‌ను నెమ్మదిగా తగ్గించడం, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు ప్రపంచాన్ని మళ్ళించడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం, అడవులను సంరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి చర్యలతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు. ప్రస్తుత కలుషితభరితమైన ప్రపంచంలో ప్రతీ చోట వినిపించే మాట 'పర్యావరణం'. పర్యావరణం అనే పదానికి నిర్వచనం చాలా మందికి తెలియక పోవచ్చు. పచ్చదనమే పర్యావరణ పరిరక్షణకునిజమైన పరిష్కారమన్న అవగాహన మాత్రం సామాన్య ప్రజల్లో కూడా ఏర్పడింది. కాని ఆచరణలో పర్యావరణ పరిరక్షణ అంశం విఫలమవుతూనే ఉంది. పర్యావరణం శరవేగంగా విధ్వంస మౌతూనే ఉంది. మానవ ప్రపంచాన్ని పెను ప్రమాదం వెంటాడుతూనే ఉంది. మన చుట్టూ పంచభూతాలతో ఆవరించి ఉన్న సహజసిద్ధమైన ఏర్పాటును 'పర్యావరణం'గా పేర్కొనవచ్చు. అలాంటి పర్యావరణం మానవ స్వార్థంతో, తప్పిదాలతో విధ్వంసం కావడం పెను ప్రమాదానికి సంకేతం మానవ మనుగడకు శరాఘాతం. సకల జీవరాశుల మనుగడకు ఏకైక ఆధారం భూగ్రహం. మిగిలిన గ్రహాల్లో జీవించడానికి అనువైన పరిస్థితులు లేవు. ఇతర గ్రహాలపై పరిశోధనలు జరుగుతున్నా ఇప్పటివరకు జీవరాశుల జాడ కనిపించలేదు. వేలాది కోట్లధనం ఇతర గ్రహాలపై పరిశోధనలకు ఖర్చుపెడుతున్నా ఫలితాలు నిరాశాజనకంగానే ఉన్నాయి. ఇతర గ్రహాలపై తిష్ఠ వేయాలనే మానవ జిజ్ఞాస కేవలం అత్యాశగానే మిగిలిపోతుందేమో అనే సంశయం కలగడం సహజం. సువిశాలమైన భూగ్రహాన్ని నాశనం చేసి, ఇతర గ్రహాలపై నివాసానికి కలలు కనడం హాస్యాస్పదం. ప్రకృతి హోయలతో అలరాడే అందమైన భూగ్రహాన్ని కాలుష్యంతో కురూపిగా మార్చి, ఇతర గ్రహాలపై పరిశోధనలు చేయడం కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారింది. భూగ్రహం కూడా ఈ సమస్త విశ్వంలో ఒక భాగమే. భూగ్రహంపై మూడొంతుల నీరు, ఒక వంతు భూమి కలదు. వృక్షాలతో, నదీనదాలతో, కొండలు, లోయలు, సముద్రాలతో పలు జీవరాశులతో, విభిన్నమైన భౌగోళిక నైసర్గిక స్వరూపాలతో, పచ్చని ప్రకృతి మధ్య జీవించే మహద్భాగ్యాన్ని మానవుడే చెరిపేస్తున్నాడు. స్వార్థ ప్రయోజనాల కోసం విచక్షణ కోల్పోయి ప్రకృతిని చెరబట్టి, వికృతంగా మారుస్తున్నాడు. అడవులను నరికి నివాసాలను ఏర్పాటుచేసుకోవడం, పంటభూములను మానవావసరాలకు వినియోగించడం, కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఏర్పాటు చేయడం, శిలాజ ఇంధనాలను ఇబ్బడి ముబ్బడిగా వినియోగించడం వలన ధరిత్రిపై కాలు




ష్యపు క్రీనీడలు కమ్ముకుంటున్నాయి. శిలాజ ఇంధనాల వాడకం వలన, అడవులను ధ్వంసం చేయడం వలన, పారిశ్రామిక విప్లవం వలన వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్, మిథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి గ్రీన్‌హౌస్ వాయువుల శాతం పెరిగి, భూఉపరితల ఉష్ణోగ్రత పెరుగుతున్నది. ఇదేపరిస్థితి కొనసాగితే 'గ్లోబల్ వార్మింగ్' సమస్య పెరిగి భూమిపైమనుగడ సాగిస్తున్న పలుజీవరాశుల భవిష్యత్తు ప్రశ్నార్థకమౌతుంది. భూఉష్ణోగ్రతలు పెరగడానికి మానవ తప్పిదాలే కారణం. ప్రకృతిలో లభ్యమయ్యే వనరులను అవసరాలకు మించి వినియోగించడం, ధనాశతో, దురాశతో దూరదృష్టి కోల్పోయి, పర్యావరణానికి చేటుతేవడం మానవ మనుగడకు పెను ముప్పు. పచ్చదనమే ప్రపంచ మానవాళికి నిజమైన ధనం. మానవాళి మనుగడకు మూలాధారమైన ధరిత్రి పదిలంగా ఉండాలంటే పచ్చని ప్రకృతిని పరిరక్షించుకోవాలి. అవాంఛనీయమైన వాతావరణ మార్పులను అరికట్టి, కాలుష్యాన్ని కొంతవరకైనా నిరోధించగలిగితేనే ధరిత్రిపై జీవరాశుల అస్థిత్వం కొనసాగుతుంది. ఆధునికత, సాంకేతికత ప్రభావంతో రేడియేషన్ పెరిగి మనచుట్టూ ఉన్న పలురకాల పక్షి జాతులు అంతరించిపోవడం చూస్తున్నాం. ప్రకృతి సమతుల్యం లోపించడంతో జీవవైవిధ్యం దెబ్బతింటున్నది. పచ్చదనం నశించడం వలన ఏర్పడుతున్న విపత్కర పరిణామాల వలన ధరిత్రిపై భవిష్యత్తులోమానవ జాతి మనుగడ దుర్లభంగా మారబోతున్నది. మానవ నివాసయోగ్యం కాని ప్రదేశంగా భూగ్రహం పరివర్తన చెందబోతున్నది. అరణ్యాలు స్థానభ్రంశం చెంది కాంక్రీటు కట్టడాలతో ఆధునిక అరణ్యాలుగా రూపాంతరం చెందుతున్నాయి. పర్యావరణ వ్యవస్థను పచ్చదనంతో పునః ప్రతిష్ఠించడానికి ప్రపంచ దేశాలన్నీ చిత్తశుద్ధితో ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలి. పర్యావరణాన్ని పరిరక్షించకపోతే జరిగే పరిణామాలను తెలియచేయడానికి భూగ్రహం విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రతీ ఏటా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుగుతున్నది. జన జీవితాల్లోకి ఇబ్బడి ముబ్బడిగా వచ్చి చేరుతున్న ప్లాస్టిక్ వలన అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడమనే అంశాన్ని 2025 సంవత్సరపు ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రధాన అంశంగా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయం. ప్రపంచం ఎదుర్కొంటున్న కాలుష్య సంబంధిత సమస్యలకు మూలం శిలాజ ఇంధనాల వాడకం విపరీతంగా పెరగడమే. సౌరశక్తి వాడకంపై దృష్టి సారించకుండా శిలాజ ఇంధనాల వినియోగం అధికం చేయాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వితండవాదం పర్యావరణానికి పెద్ద దెబ్బ. ఇప్పుడిప్పుడే 'క్లీన్ ఎనర్జీ' పై దృష్టి సారిస్తున్న ప్రపంచానికి ట్రంప్ నిర్ణయం ఆందోళన కలిగిస్తున్నది. ట్రంప్ బాధ్యతారాహిత్యానికి ప్రపంచం మూల్యం చెల్లించుకోక తప్పదు. పెరుగుతున్న భూ ఉష్ణోగ్రతలను రెండు డిగ్రీల సెల్సియస్ దిగువ స్థాయికి తగ్గించడం, సగటు ఉష్ణోగ్రతల్లో పెరుగుదలను 1.5డిగ్రీల సెల్సియస్‌కి పరిమితి చేయాలన్న ఆలోచనతో గతంలో పారిస్ ఒప్పందం కుదిరింది. ఐక్యరాజ్య సమితిలోని మెజారిటీ సభ్యదేశాలు వాతావరణ మార్పులపై ఆందోళన చెంది, గ్రీన్‌హౌస్‌వాయు వులను తగ్గించి, ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఆమోదించిన ఒప్పందం 2016వ సంవత్సరం నుండి అమల్లోకి వచ్చింది. గతంలో డోనాల్డ్‌ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా అధికారంలో ఉన్నప్పుడు పారిస్ ఒప్పందం నుండి వైదలగడం జరిగింది. జోబైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్నకాలంలో అమెరికా తిరిగి పారిస్ ఒప్పందంలో చేరింది. ట్రంప్ ఈ సంవత్సరం అధికారంలోకి వచ్చాక తిరిగి పాతపాటే పాడుతూ పారిస్ ఒప్పందం నుండి తప్పుకున్నారు. తమదేశ అవసరాలకు ఖనిజ ఇంధనాన్ని వాడుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచానికి దశాదిశా నిర్దేశం చేయవలసిన అమెరికా తన తొందరపాటు నిర్ణయాలతో ప్రపంచాన్ని సాంప్రదాయేతర ఇంధనాల వన రుల వాడకం నుంచి శిలాజ ఇంధనాల వాడకంపై తిరిగి దృష్టిసారించేలా నిర్ణయాలు తీసుకోవడంలో ఎలాంటి ఔచిత్యం లేదు. ప్రపంచంలో ప్రకృతి ప్రేమికులకు కొదవలేదు. అయినా ఆశించినంత ప్రయోజనం ఆచరణలో కనిపించడంలేదు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరగకుండా, ప్రజల అవసరాలు తీర్చే ప్రణాళికలు చేపట్టకుండా పర్యావరణ విధ్వంసాన్ని ఆపలేం. 2025వ సంవత్సరం జూన్ 5వ తేదీన దక్షిణ కొరియా ఆతిథ్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఒక దశ, దిశ నిర్దేశించాలి. ప్రపంచస్థాయిసంస్థలు, ప్రభుత్వాలు, పర్యావరణ వేత్తలు పర్యావరణ పునరుద్ధరణకు నడుం బిగించి, మానవాళిని పెనుసంక్షోభం నుండి బయటకు తీసుకురావడానికి వడివడి అడుగులువేయాలి. సహజసిద్ధ మైన, కలుషిత రహితమైన వాతావరణాన్ని పునర్జీవింపచేయాలి. ●

# యుద్ధాలతో జనజీవనం అతలాకుతలం

కనుమ ఎల్లారెడ్డి

ఇద్దరు దేశాధినేతలు యుద్ధం వైపే మక్కువ చూపుతున్నట్లు ఉన్నారు. ఒకరి అంగీకారం మరొకరికి సమ్మతం కావడం లేదు. ఒకరు నెలరోజులు కాల్పుల విరమణ అంటే, మరొకరు కేవలం రెండు, మూడు రోజులే అంటుంది. ఇలా పరస్పర భేషజాలు పోతే ఎవరికైనా విసుగు వస్తుంది. అందుకేనేమో ఉక్రెయిన్ మునుపెన్నడూ లేని దాడులు చేసింది. ఆ దాడిలో రష్యా నష్టపోయినా సరైన వివరణ ఇవ్వడంలేదు. రష్యాను కోలుకోలేని దెబ్బతీశామని జెలెన్స్కీ వ్యాఖ్యానించాడు. ఈ దిశలో ఆ దేశ సెక్యూరిటీ సర్వీస్ చీఫ్ మాలిక్‌ను అభినందించాడు. రష్యాపై అతి పెద్దదాడి చేసిన ఉక్రెయిన్ ఇది తమ అతిపెద్ద విజయమని పేర్కొంది. ఇలా ఒకరి భూభాగాల నుంచి మరొకరు దాడి చేసుకుంటున్న తరుణంలో ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలు ఫలితాలు ఇవ్వలేదు. ఉక్రెయిన్ ముప్పై రోజులు కాల్పుల విరమణ అంటే రష్యా ససేమిరా అంటోంది. అయితే ఒక అంగీకారం కుదరకపోవడం యుద్ధం ఆగిపోతుందనే ఆశ మిణుకు, మిణుకు మంటోంది. అదేమంటే యుద్ధ ఖైదీల మార్పిడి, యుద్ధంలో మరణించిన వారి మృత శరీరాలను అప్పగింతలో ఒక్కటే అంగీకారం కుదిరింది. ఈ విషయం ఉక్రెయిన్ రక్షణ మంత్రి ఉమెరోవ్ చెప్పడం ముదావహం. కాని ఆదివారం ( జూన్ 1) నాటి దాడులలో ఆపరేషన్ స్పైడర్ వెబ్‌కు ప్రతిగా రష్యా భీకర దాడులు చేస్తోంది. అందుకు ఉక్రెయిన్ మేము ఆదివారం చేసిన దాడులలో దాదాపు ఒక వెయ్యిమందికి పైగా రష్యా సైనికులు మరణించారని చెప్పటం గమనార్హం. దీనిపై రష్యా పెదవి విప్పకపోవటం అనుమానాలకు తావిస్తోంది. ఇలా కాల్పులు, ప్రతి కాల్పులతో ఇక శాంతి చర్చలకు అవకాశం ఎక్కడ ఉంటుంది? రెండు దేశాల మధ్య యుద్ధం ఆగిపోతుంది అనేది ఇప్పట్లో జరిగేది కాదు. ఏదైనా అద్భుతం జరిగితే తప్పా. అటు ఉక్రెయిన్‌కు ఇటు రష్యాకు ఎవరు శాంతిచర్చలు జరిపినా ఫలితం శూన్యం. ఒకవేళ భారత్ మాత్రం నడుం బిగిస్తే యుద్ధం ఆగిపోయే అవకాశం ఉండొచ్చు. కాని భారత్, పాక్ మధ్య పొరపొచ్చలు రావడంతో భారత్ మిన్నకుండి పోయింది. పహల్గాం దాడిలో పాక్‌కు చెందిన లష్కరే హస్తం ఉండటంతో, దాన్ని పక్కదారి పాటించాలన్న పాక్ కుటిల శక్తులు పారలేదు. ఐక్యరాజ్య సమితిలోని భద్రతా మండలిలో పాక్, పహల్గాం ఉగ్రదాడి భారత్ స్వయంకృతం అని చెప్పబోయి చతికిల పడింది. భద్రతా మండలిలో పాక్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తిఖర్ అహ్మద్‌కు తగిన గుణపాఠం భద్రతా మండలి చెప్పింది. పాక్‌కు ఏ ఒక్క దేశం మద్దతు పలుకలేదు. పాక్ మిత్ర దేశమైనా చైనా కూడా పాక్‌కు మద్దతు చెప్పలేదు. పైగా భారత్ మాపై దాడిచేస్తే విశ్వంలో ఎవరూ మిగలరు అని పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలు దుమారం లేపాయి. ఆది భారత్‌పై మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. భద్రతా మండలిలోని సభ్యులు పాక్‌ను ఉక్కిరి, బిక్కిరి చేసి మీవి తప్పులు పెట్టుకుని మళ్ళీ భారత్‌పై చాడీలు చెబుతారా అంటూ ఏకిపారేసింది. చైనా మద్దతు ఏలాగూ భారత్‌కు ఉండటంతో భారత ప్రధాని మోదీ భద్రతా మండలిలోని శాశ్వత సభ్య దేశాలైన అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ దేశాలతో పాక్ వైఖరిని, ఉగ్రదాడిని వివరించారు. భద్రతా మండలిలో పాక్ ఏకాకి అయిపోయింది. ఇది భారత్ సాధించిన విజయం. భారత్‌తో పోరాడితే మనకే నష్టం అని పాక్‌లోని ఓ మత గురువు చెప్పడం, అక్కడి మసీదులో ఉన్న వాళ్లు కూడా ఎవరూ పాక్‌కు అనుకూలంగా మాట్లాడ లేదు. తప్పు మాదే అనే మిషతో ఉన్నారు. పాక్ ప్రజలు కూడా పాక్‌నే తిట్టిపోస్తుఉంటే ప్రభుత్వం తలలుపట్టుకుంది. భారత్‌ను శరణువేడటమే తరువాయి. అప్పుడే భారత్ శాంతిస్తుంది. లేకపోతే పాక్ నామరూపాలు లేకుండా పోతుంది. ●

# యువత ఉపాధిపై కృత్రిమ మేధ ప్రభావం

తరిగోపుల నారాయణస్వామి

ఇప్పటి యాంత్రిక యుగంలో కృత్రిమ మేధసు ప్రభావం వేగంగా విస్తరిస్తోంది. ఇది ఉద్యోగ రంగాన్ని కుదించే దిశగా ముందుకెళ్తోంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తేనే కాదు, మన దేశంలోనూ ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఏఐ సాంకేతికతతో ఎన్నో ఉద్యోగాలు యంత్రాల చేతుల్లోకి వెళ్లిపోయాయి. బ్యాంకులు, ఐటీరంగం, ఫ్యాక్టరీలు, కన్సల్టెన్సీలు, టెలికాలింగ్ కేంద్రాలు ఇలా ఏ రంగానైనా తీసుకున్నా మానవ శక్తికి బదులుగా యంత్రాలు పని చేస్తున్నాయి. ఇది ఆర్థికపరంగా సంస్థలకు లాభదాయకం కావచ్చు. కానీ సమాజానికి మాత్రం ఇది భవిష్యత్ సంక్షోభానికి నాంది. ఇప్పటికే మన దేశంలో యువత పెరుగుతున్న నిరుద్యోగం వల్ల తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అటు ప్రభుత్వ రంగం నుండి కొత్త ఉద్యోగ ప్రకటనలు తక్కువగా రావడం, ఇటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కోల్పోవడం, ఈ రెండు కలిసి ఒక కుంభమేళం లాగా నిరుద్యోగాన్ని పెంచిపెడుతున్నాయి. ప్రభుత్వ నియామక ప్రక్రియలు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయి. గ్రూప్ పరీక్షల ప్రకటనలు సంవత్సరాల తరబడి ఆలస్యం అవుతుండగా, నియామకాల్లో తారతమ్యాలు, కోర్టుల స్టేలు, రాజకీయ ప్రతిస్పందనలు మరింత కల్లోలం సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో యువత తమ జీవిత భద్రతపై ఆశను కోల్పోతున్నారు. అందుకే చాలామంది యువకులు పెళ్లిళ్లను వాయిదా వేస్తున్నారు లేదా పూర్తిగా వివాహం వైపు వెళ్లకుండా జీవితాన్ని ఒంటరిగా గడిపే దిశగా అడుగులు వేస్తున్నారు. ఒక కుటుంబం నెరవేర్చే సామర్థ్యం లేకపోతే, ఒకరికొకరు భరోసా ఇచ్చే పరిస్థితి లేకపోతే పెళ్లి ఎలా సాధ్యం అవుతుంది?ఈ ఫలితంగా మన దేశ జనాభా పెరుగుదల మందగిస్తోంది. ఇది కొంతవరకూ మంచి విషయంగా కనిపించొచ్చు, కానీ దీర్ఘకాలంలో ఇది శ్రమిక శక్తి లోపానికి దారితీస్తుంది. అనేక రంగాల్లో పనిచేసే చేతులు లేకపోవడం వలన ఉత్పత్తితీరు తగ్గుతుంది. పెన్షన్, హెల్త్‌కేర్ లాంటి రంగాల్లో వృద్ధ జనాభా కోసం పనిచేసే యంగ్ జనరేషన్ లేకుండా పోవచ్చు. ఇది వృద్ధుల భద్రతకు ప్రమాదాన్ని తీసుకువస్తుంది. ఇక్కడ ప్రశ్నించాల్సింది ఏమిటంటే - పాలకులు ఈ పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారా? వారు ఒక వైపు జనాభా తగ్గితే అభివృద్ధి తగ్గుతుందని చెబుతున్నారు. మరొకవైపు ఉద్యోగ అవకాశాలు సృష్టించకుండా నిరుద్యోగాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇది అంతర్గత విరోధం. పాలకుల వైఖరిచూస్తే, వారు సమాజ భవిష్యత్తుగురించి కాక, తాత్కాలిక లాభాలు, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తు




న్నట్టు స్పష్టమవుతోంది. ఇలాంటి పరిస్థితే కొనసాగితే, రాబోయే 10-20ఏళ్లలో మనం తీవ్ర జనాభా సంక్షోభాన్ని, సామాజిక అసమతుల్యతను ఎదుర్కోవల్సి వస్తుంది. దీనికి పరిష్కార మార్గాలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయాలన్న చొరవ పాలకుల నుండీ, ప్రైవేట్ రంగం నుండీ గోచరించటం లేదు. ఈ సమస్యకు సరైన నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం అత్యవసరం. కొన్ని కీలక పరిష్కారాలను ఇక్కడ సూచించవచ్చు. ప్రతిరంగంలో ఉద్యోగ సృష్టికి ఏఐ తో సహజీవనం, ఏఐని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం లేదు. కానీ అది తీసుకొచ్చే ప్రమాదాలను గుర్తించి, కొత్త రకాల ఉద్యోగ అవకాశాలను రూపొందించాలి. డేటా మేనేజ్మెంట్, ఎథికల్ ఏఐ, మానవ అనుసంధానం వంటి రంగాల్లో శిక్షణలు ఇవ్వాలి. ప్రభుత్వ రంగాన్ని పునర్వ్యవస్థీకరించాలి. ఉద్యోగ నియామక ప్రక్రియలు వేగవంతం చేయాలి. ఖాళీలను నిబంధనలతో నింపాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. నిరుద్యోగ యువతకు నిరంతరం ధైర్యం ఇచ్చేవిధంగా ప్రభుత్వ రంగం ముందుకు రావాలి. ప్రైవేట్ రంగానికి నిబంధనలు విధించాలి. ఉద్యోగులు తొలగింపుల విషయంలో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాలి. కర్మాగారాలు, సంస్థలు తమ సామాజిక బాధ్యతను గుర్తించాలి. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఆర్థిక మద్దతు లేదా స్వయం ఉపాధి యోజనల ద్వారా భరోసా కల్పించాలి. నవతరానికి సామాజిక భద్రత, పెన్షన్, ఆరోగ్యబీమా, విద్యా సహాయం వంటి రంగాల్లో యువతకు మద్దతు ఇవ్వడం ద్వారా వారి భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచాలి. ఈ మార్గాల్లో చర్యలు తీసుకోకపోతే రేపటి సమాజం ఘోరసంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. యువత మన దేశ భవిష్యత్తు, వారి భద్రత, అభివృద్ధిపై పెట్టే పెట్టుబడే నిజమైన జాతీయ పెట్టుబడి. కృత్రిమ మేధస్సుతో సమతుల్యంగా మానవమేధస్సును అభివృద్ధి చేయాలంటే, ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, సమాజం - మూడూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పాలకులు ప్రైవేటు ఉద్యోగాలు సృష్టించి ఇస్తామని చెప్పడమే కాకుండా ప్రభుత్వ రంగంలో కూడా ఉద్యోగాలు కల్పించవలసిన అవసరం ఉన్నది ఒక మాటలో చెప్పాలి అంటే పాలకులు పిసినారితనమును వదులుకోవలసిన అవసరము ఉన్నది. అదే సమయంలో ప్రైవేట్ రంగంలో కూడా నియంత్రణలో ఉంచుకొని నిరుద్యోగ సమస్యలేకుండా ఉద్యోగ కల్పన చూపించే బాధ్యత పాలకులపైఉన్నది. అది ఇప్పుడు స్పందించకుండా ఉంటే మన మనుగడకే ముప్పుగా మారుతుంది. కనుక పాలకులు జనాభా పెంచండి అని చెప్పడమే కాకుండా పెరిగిన జనాభాకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ప్రవేటు రంగంతో పాటు ప్రభుత్వ రంగంలో ఇవ్వవలసిన బాధ్యత ఉన్నది. అప్పుడే పాలకులు చెప్పే మాటలు యువత ఆచరణలో చూపే అవకాశం ఉంటుంది. పాలకులు అలా చేయకుండా ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చిన యువత పాటించదు. దీనిని గమనంలోకి తీసుకోవలసిన ఆవశ్యకత పాలకులపై ఉన్నది. ఆ విధంగా పాలకులు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం. ●



# దాడుల్లో 9పాక్ యుద్ధ విమానాలు ధ్వంసం

**'ఆపరేషన్ సిందూర్'పై అధికార వర్గాల వివరణ**

**న్యూఢిల్లీ, జూన్ 4:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో దాయాది పాకిస్థాన్‌కు భారీ నష్టం వాటిల్లింది. భారత్ ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణి వంటి కచ్చితత్వంతో కూడిన ఆయుధాలు పాక్‌లోని అనేక ప్రాంతాల్లో భారీ విధ్వంసం సృష్టించాయి. ఈ దాడుల్లో పాక్ సైనిక, వైమానిక స్థావరాలు పెద్దమెత్తంలో దెబ్బతిన్నాయి. భారత బలగాలు చేసిన దాడుల్లో పాక్‌కు చెందిన సాయుధ డ్రోన్లతో సహా తొమ్మిది యుద్ధ విమానాలు ధ్వంసమైనట్లు. సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఈ దాడిలో పాక్ చెందిన ఆరు పాక్ యుద్ధ విమానాలు, రెండు నిఘా విమానాలు ఒకటి సీ 130 హెర్క్యులస్ రవాణా విమానం ధ్వంసమైనట్లు అధికారికవర్గాలు పేర్కొన్నాయి. అంతేకాదు, పదికి పైగా సాయుధడ్రోన్లు, పలు క్రూయిజ్ మిసైల్స్‌ను భారత బలగాలు నేలకూల్చినట్లు వెల్లడించాయి. పాక్‌లోని పంజాబ్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రాంతాల్లో భారత్ చేపట్టిన వైమానిక దాడుల్లో వీటిని కూల్చివేసినట్లు చెప్పాయి. భారత రాడార్ వ్యవస్థ సంగ్రహించిన ట్రాకింగ్, థర్మల్ సిగ్నేచర్‌ల ద్వారా వీటి కూల్చివేతను నిర్ధారించినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. నాలుగు రోజులుపాటు జరిగిన ఈ ఘర్షణల్లో పాక్ నిఘావ్యవస్థకు భారీ నష్టం చేసినట్లు రక్షణ శాఖ వర్గాలు చెప్పాయి. నిఘా విమానాలను. భారత్ బలగాలు కూల్చివేసినట్లు పేర్కొన్నాయి. భారత సుదర్శన చక్రఎస్400తో 300 కిలో మీటర్ల దూరం నుంచే ఈ రెండు విమానాలను కూల్చివేసినట్లు వెల్లడించాయి. స్వీడన్ పరిజ్ఞానంతో రూపొందించిన ఏఈడబ్ల్యూ అండ్ సీ నిఘా విమానాన్ని భోలారి ఎయిర్ బేస్‌లో పాక్ ఉంచింది. ఈ ఎయిర్ బేస్‌పై చేసిన దాడిలో ఆ నిఘా విమానం ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాల్లో కనిపిస్తోంది. పాక్‌లోని పంజాబ్‌పై చేసిన మరోకదాడిలో సీ130 హెర్క్యులస్ రవాణా విమానం ధ్వంసమైంది. ఆపరేషన్ సిం దూర్‌లో పాక్ డ్రోన్లను అత్యంత కచ్చితత్వంతో భారత బలగాలు నేలమట్టం చేశాయి. ఈ ఆపరేషన్‌లో చైనాకు చెందిన వింగ్ లూంగ్ సిరీస్‌కు చెందిన మీడియం, లాంగ్ ఎండ్యూర్సెన్స్ డ్రోన్లను కూల్చివేశాయి. పదుల సంఖ్యలోడ్రోన్లను ఒకే ఒక్క దాడితో భారత ధ్వంసం చేసింది. అంతేకాదు జమ్మూ కశ్మీర్, రాజస్థాన్ భూభాగాలపై పాక్ ప్రయోగించిన డ్రోన్లను భారత బలగాలు సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణ శాఖ వర్గాలు చెప్పాయి. భారత్ దాడుల్లో పాకిస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో విధ్వంసం జరిగినట్లు ఆ దేశం తాజాగా విడుదల చేసిన పత్రాలు వెల్లడించాయి. ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రంలోని పెషావర్, సింధ్ రాష్ట్రంలోని అట్టాక్, బహావల్‌నగర్, హైదరాబాద్, పంజాబ్‌లోని గుజ్రాత్, ఝంగ్ ప్రాంతాలపై భారత్ దాడి చేసినట్లు అవి పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిగా పాకిస్థాన్ చేపట్టిన 'ఆపరేషన్ బున్యన్ ఉమ్ మర్సూస్'పై విడుదల చేసిన పత్రాల్లో ఈ వివరాలు బహిర్గతమయ్యాయి.



# ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు..

**ఈ ఆర్థిక సంవత్సరంలో ఇవ్వనున్న బ్రిటన్**

**లండన్, జూన్ 4:** ఇటీవల రష్యాలోని వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీగా డ్రోన్ దాడులకు పాల్పడడంతో మాస్కోకు చెందిన 41 యుద్ధ విమానాలు ధ్వంసమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కీవ్‌కు భారీ సంఖ్యలో డ్రోన్‌లను సరఫరా చేయడానికి బ్రిటన్ ముందుకువచ్చింది. 2026 ఏప్రిల్ నాటికి ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు అందజేస్తామని హామీ ఇచ్చింది. ఆ దేశానికి ఇచ్చే 4.5 బిలియన్ పౌండ్ల మిలిటరీ మద్దతులో ఈ 350 మిలియన్ పౌండ్ల డ్రోన్ ప్యాకేజీ భాగమని పేర్కొంది. స్వతంత్రంగా ఉత్పత్తి చేసిన స్ట్రాటజిక్ డిఫెన్స్ రివ్యూను బ్రిటన్ ప్రభుత్వం ఆమోదించింది. రష్యన్ దురాక్రమణతో సహా ఉద్భవించిన మరిన్ని ముప్పులను ఎదుర్కోవడానికి కీవ్‌కు మిలిటరీ మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. బ్రస్సెల్స్‌లో నిర్వహించనున్న 50 దేశాల ఉక్రెయిన్ డిఫెన్స్ కాంటాక్ట్ గ్రూప్ సమావేశంలో బ్రిటన్ రక్షణ కార్యదర్శి జాన్ హీలీ ఈ ప్రకటన చేయనున్నారు. రష్యా వద్ద అపారమైన క్షిపణి సంపద ఉంది. ఆ దేశంతో పోలిస్తే ఉక్రెయిన్ దగ్గర భారీ ఆయుధాలు లేకపోవడంతో కీవ్‌ను ఆయుధాల కొరత వెంటాడుతోంది. ముఖ్యంగా గగనతల రక్షణ వ్యవస్థ లేకపోవడంతో కీవ్‌ను ఆయుధాల కొరత వెంటాడుతోంది. ముఖ్యంగా గగనతల రక్షణ వ్యవస్థ లేకపోవడంతో రష్యా చేసే క్షిపణులు, డ్రోన్ల దాడులను తట్టుకోలేకపోతోంది. దీంతో రిమోట్ సాయంతో సుదీర్ఘంగా ప్రయాణించగలిగే డ్రోన్ల వ్యవస్థను అభివృద్ధి చేసుకుంది. వీటితో తాజాగా రష్యాలోని అనేక ప్రాంతాల్లో భారీ దాడులకు పాల్పడింది. గతంలోనూ రష్యా సైనిక స్థావరాలు, చమురు బావులపై దాడులు చేసేందుకు ఉక్రెయిన్ వీటిని ప్రయోగించింది. భవిష్యత్తులో రష్యా ఆక్రమణల ను ఎదుర్కోవడానికి మరిన్ని డ్రోన్లు సరఫరా చేయాలని మిత్ర దేశాలను కోరింది. మాస్కో కీవ్‌పై భీకర దాడులకు పాల్పడుతుండడంతో రష్యా దాడుల నుంచి తమ దేశాన్ని రక్షించుకోవడానికి పలు పశ్చిమ దేశాలు, బ్రిటన్, అమెరికా ఉక్రెయిన్‌కు ఆయుధాలను పంపిణీ చేస్తున్నాయి. ఇటీవల రష్యాపై దీర్ఘశ్రేణి ఆయుధాలు ప్రయోగించకుండా ఉక్రెయిన్‌పై ఉన్న ఆంక్షలను పశ్చిమదేశాలు తొలగించడంతో కీవ్‌కు దీర్ఘశ్రేణి ఆయుధాలు ప్రయోగించే అవకాశం లభించింది.



# పోలీసుల అదుపులో మరో దేశద్రోహి!

**ఛండీఘర్, జూన్ 4:** గూఢచర్యం ఆరోపణలపై మరోపంజాబీ యూట్యూబర్‌ను మొహాలిలోని రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్స్ సెల్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. జస్బీర్ అనే ఈ యువకుడు రూప్‌నగర్ జిల్లా మహ్లాన్ గ్రామానికి చెందినవాడు. జాన్‌మహల్ అనే యూట్యూబ్‌ఛానల్ నిర్వహిస్తున్నాడు. ఐఎస్ఐకి కీలక సమాచారం చేరవేస్తుననట్లు ఆధారాలు లభించడంతో అతడిని ఎస్ఎస్ఓసి అదుపులోకి తీసుకుంది. ఇప్పటివరకూ మొహాలిలో ఉన్న ఈసెల్ 12మందికిపైగా అదుపులోకి తీసుకుంది. వారిలో ఇద్దరు యూట్యూబర్లుకూడా ఉన్నారు. పాకిస్థానీ ఉగ్రవాద నెట్‌వర్క్‌కు గతనెలలో కీలక రహస్యాలను చేరవేస్తున్నట్లు తేలింది. జ్యోతి మల్హోత్రాతోపాటు ఈ పంజాబీ యూట్యూబర్ కూడా అదే విద్రోహ చర్యలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్ మాట్లాడుతూ స్పష్టమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఈ కీలక విద్రోహచర్యల నెట్‌వర్క్‌ను మా ఎస్ఎస్ఓసి ఛేదించిందని జస్బీర్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. జస్బీర్‌సింగ్ పర్సన్ ఆఫ్ ఇండియన్‌ఆరిజన్ షకీర్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్నాడని ఉగ్ర సంబంధిత విద్రోహ కార్యకలాపాల విభాగానికి జట్ రణ్‌ధావా పేరుతో అత్యంత కీలకంగా వ్యవహరించాడు. ఇషాన్ ఉర్ రహమాన్ ఆలియాస్ డ్యానిష్‌తో కూడా అత్యంతసన్నిహితంగా ఉననట్లు తేలింది. ఢిల్లీలోజరిగిన పాక్ నేషనల్ డే వేడుకల్లో పాల్గొన్నాడు. డానిష్ ఆహ్వానంతో వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. అక్కడే పాకిస్తాన్ ఆర్మీ అధికారులు, వ్లాగర్లను కలుసుకున్నాడు. మూడు ప్రత్యేక సందర్భాల్లో జస్బీర్ పాకిస్తాన్‌లోపర్యటించాడు. సింగ్‌నుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలనుంచి మొత్తం డేటాను సమీకరించారు. పాక్ ఆధారిత నంబర్లు అధికంగా ఉన్నాయి. వీటన్నింటిని సమగ్ర పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. జ్యోతి అరెస్టుతో జస్బీర్ తన కమ్యూనికేషన్ హిస్టరీ మొత్తం డిలిట్‌చేయాలని చూసాడు. పిఐఒలతో సంప్రదింపులన్నింటిని చెరిపివేసి అరెస్టును తప్పించుకోవాలని చూసినట్లు అధికారులు చెపుతున్నారు. మొహాలి ఎస్ఎస్ఓసి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసామని, దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు.

# రేపే జమ్మూకాశ్మీర్‌లో ప్రధాని మోడీ పర్యటన

**చీనాబ్ వంతెన, రైల్వేలైన్, వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లు ప్రారంభం**

**ఆపరేషన్ సిందూర్ తర్వాత కాశ్మీర్‌లో మోడీ తొలిపర్యటన**




**శ్రీనగర్, జూన్ 4:** ఆపరేషన్ సింధూర్ తర్వాత జమ్ముకాశ్మీర్‌లో మొదటిసారి ప్రధానిమోడీ పర్యటిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన వంతెనచీనాబ్ వంతెనను ప్రారంభించడంతోపాటు శ్రీనగర్‌ను కొత్త రైల్వేలైన్‌తో దేశంలోని ఇతర రైల్వే నెట్‌వర్క్‌తో కలిపే ప్రాజెక్టును జాతికి అంకితంచేస్తారు. అలాగే ఎప్పటినుంచో కాశ్మీర్ వాసులు కలలు కంటున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రధానిమోడీ ఈనెల ఆరవ తేదీ ప్రారంబించనున్నారు. చీనాబ్ వంతెన ద్వారా భారత రైల్వే నెట్‌వర్క్‌తో జమ్ముకాశ్మీర్ అనుసంధానంఅవుతుంది. మరి కొన్ని రోజుల్లో కాట్రా శ్రీనగర్ వందేభా రత్‌రైలు నడుస్తుంది. జమ్ముఉద్ధంపూర్ రైల్వే లింక్‌ప్రాజెక్టు, శ్రీనగర్ బారాముల్లా మధ్య తుది రైలు లింక్‌ప్రాజెక్టులు కూడా ఇపుడు అమలుకు రానున్నాయి. అమర్‌నాధ్ యాత్రీకులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే వందేభారత్‌రైలును కూడా ఈనెల ఆరోతేదీనే ప్రారంభిస్తున్నారు. కాట్రా బారాముల్లామధ్య తొలిదశలో రైళ్లు నడిచేందుకు వీలుగా రైల్వేస్టేషన్ విస్తరణపనులు కూడా పూర్తిచేసారు. జమ్ముతావి రైల్వేస్టేషన్ విస్తరణ పనులు పూర్తి కావస్తున్నందున రైలు సర్వీసులు జమ్ముకు కూడా నడుపుతారు. కాట్రాలో దిగి మరోరైలు ఎక్కాల్సి ఉంది. ఇపుడు కాట్రా శ్రీనగర్ వందేభారత్‌వల్ల ఏటా అమర్‌నాథ్ యాత్రసీజన్‌లో యాత్రీకులకు ఎంతో అనువుగా ఉంటుందని అంచనా. ఉధంపూర్ శ్రీనగర్ బారా ముల్లా రైల్వేలైన్‌పరిధిలో 36 సొరంగాలున్నాయి. 119 కిలోమీటర్ల దూరం ఇవి కవర్ చేస్తున్నాయి. ఇక చీనాబ్ వంతెన పరంగా చూస్తే నీటిమట్టానికి 359 మీటర్ల ఎత్తులో నిర్మించారు. జమ్ముకామ్మీర్‌లోనిరియాసి జిల్లాలో ఉన్న బక్కల్ కౌరి గ్రామాలను కలుపుతున్నది. రైల్వేలింక్ ప్రాజెక్టులో భాగమే చీనాబ్ వంతెన నిర్మాణం. ఈ వంతెన నిర్మాణంకోసం కేంద్రం 1486 కోట్లు ఖర్చుచేసింది. ఈనెల ఆరోతేదీ ప్రధాని పర్యటన కోసం మోడీ భద్రతా టీమ్ రంగంలోకి దిగింది. కాట్రా రైల్వేస్టేషన్, స్పోర్ట్స్ స్టేడియంలలో మోడీకి ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మోడీ ర్యాలీ వేదిక, రైల్వేస్టేషన్, వంతెన ప్రాంతాలను ఇప్పటికే తమ అధీనంలోకి ఎస్‌పిజి తీసుకుంది. సమగ్ర తని ఖీలు చేపట్టింది.

# పాక్‌కు ఎడిబి 500 మిలియన్ డాలర్ల సాయం




**ఇస్లామాబాద్, జూన్ 4:** భారత్‌నుంచి ఆర్థిక ఆంక్షలు ప్రకటించాలని, రుణపరపతులపై అంతర్జాతీయ ద్రవ్యసంస్థలకు పదేపదే అభ్యంతరాలు చెపుతున్నా పాకిస్తాన్‌కు అటు ఐఎంఎఫ్, ఇటు ఆసియా అభివృద్ధి బ్యాంకులు రుణపరపతిని అందించాయి. అమెరికా ఐఎంఎఫ్ సుమారు 8500 కోట్ల రుణపరపతిని అందిస్తే తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంకు 300 మిలియన్ డాలర్ల పాలసీ ఆధారిత రుణాన్ని మంజూరు చేసింది. అలాగే 500 మిలియన్ డాలర్ల పథక ఆధారిత గ్యారంటీని కూడా ఇచ్చింది. ఐఎంఎఫ్‌నుంచి 8500 కోట్లు రుణపరపతిని సాధించిన వెంటనే ఈ కొత్తరుణం పాకిస్థాన్ సాధించుకోగలిగింది. ఆర్థికమంత్రి సలహాదారు ఖుర్రమ్ షెహజాద్ ఈ ఎడిబి ప్యాకేజిని ధృవీకరించారు. పాకిస్థాన్ ఆస్థిక సుస్థిరతను మరింతగా పెంచుకునేందుకు ఈ ప్యాకేజి ఉపయోగపడుతుందని ఎడిబి వెల్లడించింది. పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్‌కు కూడా సంస్కరణలతో అమలుచేసేందుకు వీలుకలుగుతుంది. ఎడిబి కంట్రీ డైరెక్టర్ ఎమ్మా ఫాన్ మాట్లాడుతూ పాకిస్థాన్ స్థూల ఆర్థికవ్యవస్థ మెరుగుపడేందుకు అవసరమైన ప్రగతిని సాధించిందని చెప్పారు. ఈ ఆర్థికసాయంతో ఆర్థికరంగపరంగా పాక్‌ప్రభుత్వం సంస్థాగత సంస్కరణలుమరిన్ని చేపట్టి ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను పట్టిష్టంచేసుకుంటూ సుస్థిర వృద్ధిని నమోదుచేస్తుందని ఎడిబి వ్యాఖ్యానించింది. పన్ను వ్యవస్థను మరింతగా సంస్కరిస్తుందని ప్రభుత్వ వ్యయం, నగదు పర్యవేక్షణలను నియంత్రిస్తుందని చెపుతున్నారు. డిజిటలైజేషన్, పెట్టుబడుల సౌకర్యం, ప్రైవేటు రంగ అభివృద్ధిని మరింతపెంచుకోవాలని ఎడిబి సూచించింది. ఈ చర్యల వల్ల పాకిస్థాన్ ఆర్థిక లోటును, ప్రభుత్వ రుణాన్ని మరింతగా తగ్గించుకోగలవని, సామాజిక అభివృద్ధి, సంక్షేమం పరంగా కూడా మరింతగా వ్యయం చేసేందుకు వీలవుతుందని నిపుణులు చెపుతు న్నారు. దేశీయంగా వనరుల సమీకరణ చేసుకుంటూ ఆర్థికవ్యవస్థను పటిష్టంచేసుకునేందుకు ఆర్థిక రంగ సంస్కరణలు అమలుచేసే వీలుటుందని చెప్పారు.

ఈ ఆర్థికసాయంతో పాక్ పన్నుల వ్యవ స్థ మెరుగుపడుతుందని, రాబడులు పెంచి ఆర్థిక క్రమశిక్షణ మెరుగుపడుతుందని దేశీయ నిపుణులు చెపుతున్నారు. ఎడిబి, ఐఎంఎఫ్‌ల సాయంతో దేశరాబడుల బేస్‌ను పెంచుతుందని, ఆర్థికంగా స్వయం సమృద్ధికి చేరుకునే వీలువుతుందని భావిస్తోంది. అయితే ఎడిబి అందించిన సాయాన్ని పాకిస్థాన్ దుర్వినియోగం చేస్తుందని, పన్ను నుంచి జిడిపి నిష్పత్తిలో వ్యయంచేయకుండా అంతర్జాతీయసాయాలను ఉగ్రవాదులకు సాయంగాఉపయోగించగలదని ఆందోళన వ్యక్తంచేసింది. రక్షణరంగవ్యయం అంచనాలకు మించి పెంచుకోవడంవల్ల ఆర్థిక సుస్థిరత ఏం బాగుపడుతుందని ప్రశ్నించింది.

# ఉత్తరకొరియాతో చర్చలు పునరుద్ధరిస్తా

**దక్షిణకొరియా కొత్త అధ్యక్షుడు లీజె మ్యూంగ్**



**సియోల్, జూన్ 4:** ఉత్తర కొరియాతో చర్చలను పునఃప్రారంభిస్తానని, అమెరికా మరియు జపాన్‌లతో త్రైపాక్షిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తానని దక్షిణ కొరియా కొత్త అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ బుధవారం హామీ ఇచ్చారు, తన ఐదు సంవత్సరాల పదవీకాలానికి కీలక విధాన లక్ష్యాలను ఆయన నిర్దేశించారు. అసమానత మరియు అవినీతిపై పోరాడతానని ప్రతిజ్ఞ చేస్తూ దక్షిణ కొరియాలో ప్రముఖ లిబరల్ రాజకీయ నాయకుడిగా బాల్యం నుండి ఎదిగిన లీ, బుధవారం తన పాలనను అధికారికంగా ప్రారంభించారు, గత సంవత్సరం చివర్లో అప్పటి అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ విధించిన మార్షల్ లా కారణంగా తొలగించడం ద్వారా ఏప్రిల్‌లో జరిగిన ఆకస్మిక ఎన్నికల్లో గెలిచిజాతీయ అసెంబ్లీలో తన ప్రారంభోపన్యాసంలో, లీ తన ప్రభుత్వం దక్షిణ కొరియాయుఎస్ సైనిక కూటమి ఆధారంగా "బలమైన నిరోధకత"తో ఉత్తర కొరియా దురాక్రమణలను ఎదుర్కొంటుందని చెప్పారు. కానీ అతను "ఉత్తర కొరియాతో కమ్యూనికేషన్ ఛానెల్‌ను తెరిచి, చర్చలు మరియు సహకారం ద్వారా కొరియా ద్వీపకల్పంలో శాంతిని నెలకొల్పుతానని" అన్నారు. పొరుగు దేశాలతో ఆచరణాత్మక దౌత్యాన్ని కొనసాగిస్తానని మరియు బలమైన దక్షిణ కొరియాయుఎస్ కూటమి ఆధారంగా సియోల్‌వాషింగ్టన్‌టోక్యో త్రైపాక్షిక సహకారాన్ని పెంచుతానని ఆయన అన్నారు. "జాతీయ ప్రయోజనాల ఆధారంగా ఆచరణాత్మక దౌత్యం ద్వారా, ప్రపంచ ఆర్థిక మరియు భద్రతా దృశ్యాలలో ప్రధాన మార్పు వల్ల ఏర్పడిన సంక్షోభాన్ని మన జాతీయ ప్రయోజనాలను పెంచుకునే అవకాశంగా మారుస్తానని లీ అన్నారు. లీ ఎన్నిక దక్షిణ కొరియా విదేశాంగ విధానంలో ఏదైనా పెద్ద, తక్షణ మార్పుకు కారణమవుతుందా అనేది అస్పష్టంగా ఉంది. గతంలో చైనా మరియు ఉత్తర కొరియా వైపు మొగ్గు చూపుతున్నారని మరియు అమెరికా, జపాన్ నుండి దూరంగా ఉన్నారని విమర్శకులు ఆరోపించిన లీ, ఇటీవల దక్షిణ కొరియా తన విదేశాంగ విధానానికి పునాదిగా అమెరికాతో పొత్తును పదే పదే నొక్కి చెప్పారు. లీ కోసం ఎదురుచూస్తున్న అత్యంత కఠినమైన బాహ్య సవాళ్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యొక్క సుంకాల విధానం మరియు ఉత్తర కొరియా ముందుకు సాగిస్తున్న అణు కార్యక్రమం. కానీ అధ్యక్షుడు ఎవరు అయినా ఆ అంశాలపై దక్షిణ కొరియాకు అనుకూలంగా పెద్ద పురోగతి సాధించడానికి పెద్దగా చేయలేరని నిపుణులు గతంలో అన్నారు. తన పదవీ స్వీకార ప్రసంగంలో, లీ అమెరికాతో వాణిజ్య సమస్యలను నేరుగా ప్రస్తావించలేదు. నెమ్మదిస్తున్న దేశీయ ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేయడం తన ప్రధాన ప్రాధాన్యత అని మరియు మాంద్యం ముప్పులకు వ్యతిరేకంగా "ముఖ్యమైన పోరాటం" నిర్వహించడానికి తన ప్రభుత్వం వెంటనే అత్యవసర టాస్క్ ఫోర్స్‌ను ప్రారంభిస్తుందని లీ అన్నారు. ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి మరింత దూకుడుగా ప్రభుత్వ ఖర్చును కూడా ఆయన హామీ ఇచ్చారు. దక్షిణ కొరియా కేంద్ర బ్యాంకు తన కీలక వడ్డీ రేటును తగ్గించి, 2025 సంవత్సరానికి దాని వృద్ధి అంచనాను 0.8శాతానికి తగ్గించింది. జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మన్ కిమ్ మ్యుంగ్‌సూతో టెలిఫోన్ కాల్‌లో, స్థానిక టీవీ ఫుటేజ్ ప్రకారం, ఉత్తర కొరియా కదలికలను నిశితంగా పర్యవేక్షించాలని మరియు దక్షిణ కొరియాయుఎస్ సైనిక కూటమి ఆధారంగా దృఢమైన సంసిద్ధతను కొనసాగించాలని లీ సైన్యాన్ని కోరారు. తరువాత లీ సియోల్‌లోని జాతీయ శ్మశానవాటికను సందర్శించి, అక్కడ ఖననం చేయబడిన కొరియా నాయకులు, దేశభక్తులు మరియు యుద్ధంలో మరణించిన వారికి నివాళులు అర్పించారు.

# పాకిస్థాన్‌కు ఎప్పుడూ ఎదురుదెబ్బలే

**తమ పరాభవాలు బయటపెట్టిన బిలావల్ భుట్టో**



**ఇస్లామాబాద్, జూన్ 4:** అంతర్జాతీయ వేదికలపై తమ దేశానికి తగిలిన ఎదురుదెబ్బల గురించి స్వయంగా పాక్ నేత బిలావల్ భుట్టో వెల్లడించారు. కాశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితిలో లేవనెత్తేందుకు చేసిన ప్రయత్నాలకు ఫలితం దక్కలేదని వాపోయారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన భారత అఖిలపక్షం తరహాలో పాక్ కూడా తన విదేశాంగ శాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఆధ్వర్యంలో ఓ ఎంపిల బృందాన్ని ఏర్పాటు చేసింది. వీరిని అమెరికా పంపగా, ఆ పర్యటనలో భాగంగా న్యూయార్క్‌లోని ఐరాస కేంద్ర కార్యాలయంలో భుట్టో మాట్లాడారు.

'కాశ్మీర్ అంశానికి సంబంధించినంత వరకు మనం ఎదుర్కొంటున్న అడ్డంకులు ఇప్పటికే ఉన్నాయి. దీంతోపాటు ఇతర వేదికలపై ఎదురుదెబ్బలు తగిలాయి' అని వ్యాఖ్యానించారు. 'రెండు అణ్వస్త్ర దేశాల మధ్య వివాదాల పరిష్కార వ్యవస్థను తీసుకురావడం అసాధ్యం. మా రెండు దేశాలకు చెందిన నిఘా సంస్థలు ఐఎస్ఐ, రా..కలిసి కూర్చొని, ఈ ఉగ్రవాద శక్తులపై పోరాటం కోసం కలిపి పనిచేస్తే, ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గిపోతాయని నేను భావిస్తున్నాను' అని మాట్లాడారు. రెండు దేశాల మధ్య నిరంతర ఘర్షణ విద్రోహశక్తులను బలోపేతం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. నిత్యం ఉగ్రవాదాన్ని ఎగదోసే ఆ దేశం నీతులు చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. గతంలోనూ తన దేశం గురించి ఆయన వాస్తవాలు బయటపెట్టారు. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు నిజమేనంటూ ఇటీవల వెల్లడించారు. 'పాకిస్థాన్‌కు గతం ఉందనేది రహస్యం కాదని నేను భావిస్తున్నా. ఫలితంగా మనం బాధపడ్డాం. పాకిస్థాన్ నష్టపోయింది. ఆ పరిణామాల నుంచి పాఠాలు నేర్చుకున్నాం. ఈ సమస్య పరిష్కారానికి అంతర్గత సంస్కరణలు చేపట్టాం. పాకిస్థాన్ తీవ్రవాద చరిత్ర తిరస్కరించలేనిది. అయితే, అది ముగిసిన అధ్యాయం. అది మన చరిత్రలో ఒక దురదృష్ట భాగం' అని స్థానిక మీడియాతో భుట్టో వెల్లడించారు.

# హమాస్ కొత్త అధినేతగా అల్‌హద్దాద్!



**జెరూసెలేం, జూన్ 4:** గాజాలో హమాస్ సైనిక విభాగం అధిపతి మహమ్మద్ సిన్వార్ ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో మరణించడంతో, ఆ సంస్థ తదుపరి నాయకుడిగా ఇజ్ అల్‌దిన్ అల్‌హద్దాద్ బాధ్యతలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. గాజాలో ప్రస్తుతం జీవించి ఉన్న అత్యంత సీనియర్ కమాండర్ అల్‌హద్దాదే కావడంతో, కార్యాచరణ నియంత్రణ ఆయన చేతుల్లోకి వెళ్తుందని జెరూసలేం పోస్ట్ నివేదించింది. ఖాన్ యూనస్‌లోని యూరోపియన్ ఆసుపత్రి ప్రాంగణంలో ఇజ్రాయెల్ ఐడీఎఫ్ జరిపిన దాడిలో మహమ్మద్ సిన్వార్ మరణించారు. 2024లో యహ్యా సిన్వార్, మహమ్మద్ డెయిఫ్‌ల హత్యల అనంతరం మహమ్మద్ సిన్వార్ హమాస్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఈ దాడిలో రఫా బ్రిగేడ్ కమాండర్ మహమ్మద్ షబానా, దక్షిణ ఖాన్‌యూనస్ బెటాలియన్ చీఫ్ మెహదీ క్వారా కూడా మరణించినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. కేవలం 30 సెకన్లపాటు సాగిన ఈ దాడిలో 50కి పైగా ప్రెసిషన్‌గైడెడ్ ఆయుధాలను ఉపయోగించినట్లు తెలిసింది. ఆసుపత్రి భవనానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా, దాని కింద ఉన్న హమాస్ కమాండ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగినట్లు సమాచారం. ఇజ్ అల్‌దిన్ అల్‌హద్దాద్ చాలాకాలంగా హమాస్ మిలిటరీ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్నారు. 2021 నుంచి గాజా నగరంలోని ఇజ్ అల్‌దిన్ అల్ ఖస్సామ్ బ్రిగేడ్స్‌కు నాయకత్వం వహిస్తున్నారు. నవంబర్ 2023 లో, ఆయనను హమాస్ ఉత్తర గాజా బ్రిగేడ్ అధిపతిగా నియమించారు. గాజాలోని హమాస్ ఐదుగురు అసలు బ్రిగేడ్ కమాండర్లలో ప్రస్తుతం జీవించి ఉన్నది అల్‌హద్దాద్ మాత్రమేనని జెరూసలేం పోస్ట్ పేర్కొంది. అత్యంత రహస్యంగా వ్యవహరించే అల్‌హద్దాద్, ఆరుసార్లు ఇజ్రాయెల్ హత్యాప్రయత్నాల నుంచి తప్పించుకున్నట్లు భావిస్తున్నారు. ఆయన తలపై ఇజ్రాయెల్ ప్రభుత్వం 6.22 కోట్ల రూపాయల రివార్డు ప్రకటించింది. అక్టోబర్ 7, 2023న ఇజ్రాయెల్‌పై జరిగిన దాడులకు కీలక ప్రణాళిక రచయితలలో అల్‌హద్దాద్ ఒకరని, ప్రస్తుతం ఇజ్రాయెల్ బందీలను నిర్బంధంలో ఉంచిన బృందాన్ని కూడా ఆయనే నియంత్రిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. హమాస్‌లోని అత్యధిక సీనియర్ నాయకులు మరణించిన నేపథ్యంలో, అల్‌హద్దాద్ ఇప్పుడు సైనిక వ్యూహర చనతో పాటు బందీలపై చర్చలను కూడా నిర్దేశించే అవకా శం ఉంది. ఈ పరిణామాలపై స్పందించిన ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్, తదుపరి వరుసలో నువ్వే ఉన్నావని అల్‌హద్దాద్‌ను నేరుగా హెచ్చరించారు. ఈ పరిణా మం గాజాలో ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.



# జాతిపితిగా ముజిబుర్ రహ్మాన్ పేరు తొలగింపు..

**చట్టంలో మార్పు చేసిన యూనస్ ప్రభుత్వం**

**ఢాకా, జూన్ 4:** బంగబంధు ముజిబుర్ రహ్మాన్, మాజీ ప్రధాని షేక్ హాసీనా కుటుంబాన్ని చరిత్ర నుంచి కనుమరుగు చేసేలా బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం తన ప్రయత్నాలు కొనసాగిస్తోంది. దానిలో భాగంగా బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు ఉన్న 'ఫాదర్ ఆఫ్ నేషన్' బిరుదును తొలగించింది. అలాగే స్వాతంత్ర్య సమరయోధులు అనే పదానికి కొత్త అర్థాన్ని ఇచ్చింది. ఈ మేరకు నేషనల్ ఫ్రీడమ్ ఫైటర్స్ కౌన్సిల్‌యాక్ట్‌ను సవరించిందని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనికి సంబంధించి మంగళవారం రాత్రి న్యాయశాఖ ఆర్డినెన్స్ జారీ చేసిందని తెలిపాయి. 'యూనస్ ప్రభుత్వం జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ పదాలు, చట్టంలో ఆయన పేరు ఉన్న భాగాలను తొలగించింది' అని ఓ మీడియా కథనం పేర్కొంది. ఇటీవల ముజిబుర్ చిత్రం ఉన్న కరెన్సీనోట్ల స్థానంలో కొత్త డిజైన్‌తో కూడిన నోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. దాని స్థానంలో హిందూ, బౌద్ధ ఆలయాల ఫొటోలను కరెన్సీనోట్లపై ముద్రిస్తోంది. జూన్ 1వ తేదీ నుంచి కొత్తనోట్ల జారీ మొదలైంది. 'కొత్త డిజైన్, సిరీస్‌ప్రకారం.. కరెన్సీ నోట్లపై మానవ చిత్రాలు ఉండవు. వీటికి బదులుగా ప్రకృతి, ప్రాచుర్యం పొందిన ప్రదేశాలు ఉంటాయి' అని బంగ్లాదేశ్ బ్యాంక్ అధికార ప్రతినిధి వెల్లడించారు. తూర్పు పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌గా పేరు మార్చుకున్న తర్వాత 1972లో కరెన్సీనోట్లపై ఓ మ్యాప్‌ను ముద్రించారు. అనంతరం షేక్ హాసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్ చిత్రంతో కూడిన నోట్లను విడుదల చేశారు.

# అమెరికా అణుఒప్పంద ప్రతిపాదనలపై ఖొమైనీ ఆగ్రహం

**టెహ్రాన్, జూన్ 4:** ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఒమన్ రాజధాని మస్కట్‌లో జరిగిన పరోక్ష సమావేశంలో చర్చలు కొనసాగించాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నాయి. దాంతో ఈ విషయంలో తొలి అడుగు పడింది. అయితే అణుఒప్పందానికి సంబంధించి అమెరికా నుంచి వచ్చిన తొలి ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ విమర్శలు చేశారు. యూఎస్ ప్రతిపాదన తమ చర్యలకు పూర్తి వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించారు. దేశంలో 100 న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లు ఉన్నా దేశం సుసంపన్నం కాకుంటే అవి ఉపయోగపడవని, మళ్లీ నిధుల కోసం అమెరికా ముందు చేయి చాచాల్సి వస్తుందని అన్నారు. అయితే అమెరికాతో అణు ఒప్పందాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు మాత్రం ఖమేనీ పేర్కొనలేదు. అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ యూఎస్ ప్రతిపాదన గురించి మాత్రం ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. అయితే ఆక్సియోస్ అనే వార్తా వెబ్‌సైట్ వివరాల ప్రకారం ఇరాన్ తన చుట్టు పక్కల దేశాలతో కలిసి యురేనియం శుద్ధి కోసం ఒక కన్సార్టియంను ఏర్పాటు చేయాలని అమెరికా ప్రతిపాదించింది. కానీ దీనివల్ల టెహ్రాన్‌కు ఎంత నష్టం వాటిల్లుతుందనే విషయం తెలియాల్సి ఉంది. అయితే ఇరుదేశాల మధ్య ఒప్పందం విఫలమైతే ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఇరాన్ ఆర్థికవ్యవస్థ మరింత పతనమయ్యే అవకాశం ఉంది. మరో వైపు మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశంఉంది. ఇరాన్ అణ్వాయు ధా లను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు కొద్దికాలంగా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది.

# అయోధ్యను సందర్శించిన ఎలాన్‌మస్క్ తండ్రి ఎరోల్‌మస్క్



**అయోధ్య, జూన్ 4:** ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తండ్రి ఎరోల్ మస్క్ భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరానికి వెళ్లారు. అక్కడ నూతనంగా నిర్మించిన అయోధ్య రామ మందిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. భారతదేశం ఓ అద్భుతమైన ప్రదేశం అని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలు ప్రేమ, దయ కలిగిన వ్యక్తులు అని అన్నారు. కాగా, దక్షిణాఫ్రికాకు చెందిన ఎరోల్ మస్క్ తన స్కూల్ ఫ్రెండ్ అయిన మాయే మస్క్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు పుట్టారు. ఆ తర్వాత కొన్నేళ్లకే వీరు విడాకులు తీసుకున్నారు. మాయే మస్క్ తన ముగ్గురు పిల్లల్ని ఒంటరిగానే పెంచింది. సింగిల్ మదర్‌గా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంది. ఇక ఎలాన్ మస్క్‌కు తన తండ్రి ఎరోల్ మస్క్‌తో విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. తండ్రంటే మస్క్‌కు అస్సలు ఇష్టం ఉండదు. 'మా నాన్న దుర్మార్గానికి ప్రతిరూపం. ఒక మనిషి ఎంత దారుణానికి ఒడిగట్టగలడో, అంతా తను చేయగలడు' అని ఓ సందర్భంలో స్వయంగా మస్క్ భారంగా వెల్లడించాడు.

**భారత్ దౌత్య బృందాల సమావేశాన్ని పాకిస్థాన్ అడ్డుకునే ప్రయత్నం..**

# పట్టించుకోని మలేసియా ప్రభుత్వం!

**న్యూఢిల్లీ, జూన్ 4:** ఆపరేషన్ సిందూర్‌పై వివిధ దేశాలకు వివరించడానికి పార్లమెంటు సభ్యులతో కూడిన ప్రతినిధి బృందాలు ఆయా దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. జనతా దళ్‌కు చెందిన పార్లమెంట్ సభ్యుడు సంజయ్ ఝా నేతృత్వంలోని అఖిలపక్ష దౌత్య ప్రతినిధి బృందం మలేసియాలో నిర్వహించాలనుకున్న కార్యక్రమాలన్నింటిని రద్దు చేయాలంటూ పాక్ ఎంబసీ మలే సియా ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమయంలో మతం అంశాన్ని ముందుపెట్టింది. 'మనవి ముస్లిందేశాలు భారత ప్రతినిధుల మాటలు వినకండి.

ఆ దేశ బృందం కార్యక్రమాలను రద్దు చేయండి' అని అభ్యర్థించింది. దీంతోపాటు కశ్మీర్ అంశం ఐక్యరాజ్యసమితి పరిశీలనలో ఉం దని కొన్ని దేశాలను భారత్‌కు దూరం చేసే ప్రయత్నాలు చేసింది. కానీ మలేసియా మాత్రం ఇవేవీ పట్టించుకోలేదు.

# అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు మెమూ రైలు ప్రారంభం

**- జెండా ఊపి ప్రారంభించిన ఎంపి అంబికా లక్ష్మినారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా**



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 4 ప్రభాతవార్త** అనంతపురం రైల్వేస్టేషన్‌లో బుధవారం అనంతపురం కె.ఎస్.ఆర్ బెంగళూరు (రైలు నెం. 66560 అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు మెమూ) రైలును జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైలును ప్రారంభించి అనంతపురం రైల్వే స్టేషన్ నుండి ప్రసన్నాయనపల్లి రైల్వేస్టేషన్ వరకు రైలులో ఎంపి, ఎమ్మెల్యే, రైల్వే అధికారులు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ అనంతపురం నుండి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలు ఏర్పాటు చేసే సువర్ణావకాశం తమకు లభించిందన్నారు. అనంతపురం నుండి బెంగళూరుకు ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు, విద్యార్థులు కేవలం 50 రూపాయలతో వెళ్ళవచ్చన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రులు అశ్వినివైష్ణవ్, వి.సోమన్న సహకారంతో అనంతపురం నుండి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలును విజయవంతంగా ఏర్పాటు చేసుకున్నామని, ఇందుకు చాలా సంతోషంగా వుందన్నారు. గతంలో ఈ రైలు శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నుండి బెంగళూరు వెళ్లేదని, వెస్టన్ రైల్వే ఆధ్వర్యంలో వున్న పుట్టపర్తి బెంగుళూరు నుండి, సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో అనంతపురం నుండి రైలు ఏర్పాటు చేయాలంటే ప్రత్యేకంగా పైలట్ కావాల్సి వుందన్నారు. గతంలో 8 బోగిలతో నడుస్తుండగా ప్రస్తుతం 12 బోగిలతో అనంతపురం నుండి బెంగళూరుకు రైలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రైలు ఏర్పాటు చేయడం పట్ల నగరవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి వుందన్నారు. ఇప్పటికే పెన్షన్, గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, తల్లికి వందనం, ఇతర పథకాలు కూడా అమలు చేస్తామన్నారు. జిల్లాలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని, ఇందుకు జిల్లా కలెక్టర్ బాగా పని చేస్తున్నారన్నారు. కేంద్రం గుంతకల్లు డివిజన్‌కు 500 కోట్ల రూపాయలను కేటాయించారని, అనంతపురం రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులను 50 కోట్ల రూపాయలతో చేపడుతున్నారని, ధర్మవరం, తాడిపత్రి, గుంతకల్లు, హిందూపురం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతపురం మీదుగా విజయవాడ నుండి బెంగళూరుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. యశ్వంతపూర్ నుండి మచిలీపట్నం వెళ్లే మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు వెళ్లేలా చూడాలని, యశ్వంతపూర్ నుండి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ధర్మవరం నుండి మచిలీపట్నం వెళ్లే ఎక్స్‌ప్రెస్ యాడికి మండలం రాయలచెరువులో నిలపాలని, యశ్వంతపూర్ నుండి లాతూర్ రోడ్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో నిలపాలని, యశ్వంతపూర్ నుండి బీదర్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ఇందుకు రైల్వే అధికారుల కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పండుగ వాతావరణంలో అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు రైలు ప్రారంభించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయ్యిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కార్యక్రమం చేయడం సంతోషకరమన్నారు. అనంతపురం, హిందూపురం ఎంపిలు అంబికా లక్ష్మినారాయణ, పార్థసారథిలు పార్లమెంట్‌లో మాట్లాడారని, ఎన్నో ఏళ్ల కల అయిన అనంతపురం నుండి బెంగళూరుకు రైలు వచ్చేలా కృషి చేశారన్నారు. గతంలో రాయితీపై వెళుతున్న జర్నలిస్టు పాసులను కరోనా సమయంలో రైల్వే అధికారులు రద్దు చేశారని తిరిగి మరలా రాయితీ మీద జర్నలిస్టులు ప్రయాణం చేయడానికి అవకాశం కల్పించాలని పలువురు జర్నలిస్టులు ఎంపి, ఎమ్మెల్యేలకు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం డైరెక్టర్ ఈశ్వర్, మెడికల్ బోర్డు మెంబర్స్ రవికాంత్, రమణ, నరసింహులు, సౌత్ సెంట్రల్ రైల్వే డిజిఎం ఉదయ్‌నాథ్, రైల్వే సీనియర్ డిజిఎం మనోజ్, సీనియర్ డిఓఎం శ్రవణ్‌కుమార్, సీనియర్ డిఇఇ, టిఆర్‌డి సుదర్శన్‌రెడ్డి, ఎడిఆర్ఎం సుధాకర్, రైల్వే స్టేషన్ మాస్టర్ అశోక్‌కుమార్, స్టేషన్ ఎస్‌సి ఈ మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లారీలు ఢీ : చెలరేగిన మంటలు

**మర్రిపాడు (నెల్లూరు), జూన్ 4, ప్రభాతవార్త :** నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై మర్రిపాడు మండలం కంద్రిక సమీపంలో బుధవారం తెల్లవారుజామున రెండు లారీలు ఢీకొనడంతో ఒక లారీలో మంటలు చెలరేగాయి. జాతీయ రహదారిపక్కన ఒక ట్యాంకర్ తో కూడిన లారీ పడి ఉండడం చూసి అటువైపు వెళుతున్న మరొక లారీ చూసేందుకు జాతీయరహదారి పక్కన నిలిపివేశాడు. ఈ తరుణంలో మరొక లారీ ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. బోల్తాపడిన ఆయిల్ ట్యాంకర్‌లోని ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో లారీ డీజిల్ ట్యాంక్ పగిలిపోవడంతో అక్కడికక్కడే మంటలు చెలరేగాయి. ప్రమాదం నుండి డ్రైవం, క్లీనర్ బయటపడ్డారు. చెలరేగిన మంటలను మర్రిపాడు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దీంతో పెనుప్రమాదం తప్పిందని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసిపి నిరసనలు గ్రాండ్ సక్సెస్

**- వెన్నుపోటు దినం పేరుతో పోటాపోటీగా నిరసన కార్యక్రమాలు - కార్యకర్తల నుంచి అనూహ్యస్పందన**



నిరసనలు వ్యక్తం చేస్తున్న దృశ్యాలు

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో** వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బుధవారం వెన్నుపోటు దినం పేరుతో నిర్వహించిన నిరసనలు, రార్యలీలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఎక్కడ చూసినా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నియోజకవర్గాల సమన్వయ కర్తలు పోటాపోటీగా ఈ నిరసన కార్యక్రమాన్ని, ర్యాలీలను సక్సెస్ చేసేందుకు గట్టిగా శ్రమించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా వెన్నుపోటు దినం పేరుతో ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాలను చేపట్టాలని వైసిపి రాష్ట్ర శాఖ పిలుపునివ్వడంతో ఆ మేరకు అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున సన్నాహాలు చేసుకున్నారు. ఒక్క తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దరెడ్డిని ఎల్లనూరు మండలం తిమ్మంపల్లిలో గృహ నిర్భందం చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని పెద్దారెడ్డి నేతృత్వంలో నాయకులు నిర్ణయం తీసుకున్నారు. తాడిపత్రిలోకి ప్రవేశం లేనందున యాడికిలో నిరసన కార్యక్రమం చేపట్టాలని యత్నించారు. అయితే అక్కడికి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళ్లేందుకు పోలీసు అధికారులు అనుమతించకపోవడంతో యాడికిలో వెన్నుపోటు నిరసన కార్యక్రమాన్ని వైసిపి కార్యకర్తలు నాయకులు నిర్వహించారు. ఇదే విధంగా అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో అనంతపురంలోనూ, శ్రీ సత్యసాయిజిల్లా వైసిపి అధ్యక్షు రాలు ఉషాశ్రీ చరణ్ నేతృ త్వంలో పెను కొండలో వైసిపి కార్యకర్తలు, నాయకులు నిర సన ర్యాలీలు పెద్ద ఎత్తున నిర్వహించారు. మాజీ మంత్రి శింగనమల సమన్వయ కర్త డా.శైలజానాథ్ నేతృత్వంలో నార్పలలోనూ, మాజీ ఎంపి రంగయ్య నేతృత్వంలో కళ్యాణదుర్గంలోనూ, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నేతృత్వంలో రాప్తాడులోనూ, మడకశిర సమన్వయ కర్త ఈరలక్కప్ప నేతృత్వంలో మడకశిరలోనూ, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో ఉరవకొండలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇదే విధంగా ఆయా నియోజకవర్గాల్లో వైసిపి సమన్వయ కర్తలు, పార్టీ పరిశీలకులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. వైసిపి చేపట్టిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీల్లో వైసిపి సీనియర్ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఇతర ముఖ్య నేతలు కూడా ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీలో పాల్గొనడం విశేషం. వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాల్లో కూటమి ప్రభుత్వం ఏడాదైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, సూపర్‌సిక్స్ పథకాలను పట్టించుకోలేదని, ఇంటిదగ్గరకు వచ్చి అందించే రేషన్‌ను తీసివేశారని, చంద్రబాబుపాలన అధ్వానంగా ఉందని, కూటమి ప్రభుత్వంలో అరాచకాలు ఎక్కువయ్యాయని ఆరోపణలు సంధించారు.



జగ్గయ్యపేటలో భారీ ఎత్తున వైఎస్ఆర్సీపి వెన్నుపోటు దినోత్సవ ఆందోళనలో పార్టీ నేతలు, కార్యకర్తలు

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై దద్దరిల్లిన జగ్గయ్యపేట

**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో భారీ ఎత్తున వైఎస్ఆర్సీపి వెన్నుపోటు దినోత్సవ ఆందోళన నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మాజీఎంపి, పార్టీ పరిశీలకులు వేణుగోపాలరెడ్డి పాల్గొని కార్యకర్తలు, నేతలను ఉత్తేజపర్చారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు పట్టణ ప్రధాన వీధుల్లో కొనసాగిన ర్యాలీలో కూటమి ప్రభుత్వం అరాచక పరిపాలన కొనసాగిస్తుందని నినాదాలుచేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం రెవిన్యూశాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కాగా నిరసన కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనటం పట్టణంలో చర్చనీయాంశమయ్యింది.

# ఎలక్ట్రానిక్ పద్ధతిలో పెన్షన్ మంజూరు పత్రాలు

**- రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతిప్రియ**

**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 4, ప్రభాతవార్త :** బుధవారం నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక అదాలత్ నిర్వహించారు. 55 మందికి పెన్షన్ మంజూరు పత్రాలను, 15 మందికి జి పి ఎఫ్ ఆథరైజేషన్ లేఖలను నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతిప్రియ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పెన్షన్ ప్రతిపాదనల మంజూరు ప్రక్రియ ఏజి కార్యాలయంలో ఏవిధంగా జరుగుతుందో తెలుసుకోవాలన్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పెన్షన్ ప్రతిపాదనలను పంపే సమయంలో దరఖాస్తుతో పాటు ఏయే పత్రాలను జతపరచవలెనో ప్రతి ఒక్కరూ విధిగా తెలుసుకోవాలన్నారు. అలాగే సదరు ప్రతిపాదనలను పంపుటకు రిటైర్ అయ్యేంతవరకు వేచి ఉండక్కర్లేదని, మూడు నెలలు ముందుగానే పంపవచ్చని తెలిపారు. కానీ అనేకమంది ఇప్పటికీ పదవీ విరమణ చేసిన అనంతరమే పెన్షన్ ప్రతిపాదనలను పంపుతున్నారని వివరించారు. దీని వల్ల ఆయా ఉద్యోగులు రిటైర్ అయ్యాక పెన్షన్ మంజూరు కాలేదని ఆవేదన చెందుతుండటం గమనించామన్నారు. అదేవిధంగా ఈమాసం నుండి ఆర్థిక శాఖ పరిధిలోని ట్రెజరీ, పే అండ్ అకౌంట్స్, ఏపీజిఎల్ఐ తదితర శాఖల నుండి రిటైరయ్యే ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఇ పి పి ఓ పెన్షన్ మంజూరు పత్రాలను అందజేస్తామన్నారు. అందులోని సాధక బాధకాలను సవరిస్తూ వచ్చే నెల నుండి విద్యాశాఖతో మొదలుపెట్టి క్రమంగా అన్ని శాఖల్లోని ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ పద్ధతిలోనే పి పి ఒ లను అందజేస్తామన్నారు. ఇందుకోసం ప్రతి ఉద్యోగి నేరుగా తానే ఆన్లైన్లో దరఖాస్తును పూరించి అవసరమైన పత్రాలను జతచేసి డిడిఓ లకు సమర్పించవలసి ఉంటుందన్నారు. ఆయా డిడిఓ ల నుండి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి, ఆన్లైన్ ద్వారానే పెన్షన్ మంజూరు పత్రాలను పంపుతామన్నారు. ఆన్లైన్లో దరఖాస్తును సమర్పించవలసిన విధానం గురించి వీడియో సైతం తయారు చేయడం జరిగిందని, ఈ వీడియోను అందరి ఉద్యోగులకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఉద్యోగులు సాధారణంగా చేసే తప్పులను వివరిస్తూ, నిర్ణీత సమయంలో పంపకపోవడం, సంతకాలు చేయకపోవడం, నామినేషన్ పత్రాలను సరిగా నింపకపోవడం తదితరాల వలన పెన్షన్ మంజూరు ఆలస్యం అవుతుందన్నారు. ఇప్పటివరకు ఇటువంటి అదాలత్ లు పది జిల్లాల్లో పూర్తి చేశామని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సేవలందించేందుకు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని వివరించారు. రాష్ట్ర ట్రెజరీ శాఖ డైరెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ సర్వీసు పూర్తిచేసి పెన్షన్ మంజూరు కొరకు రాష్ట్ర కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేకుండా ఏజీ కార్యాలయం వారు నేరుగా జిల్లాలకు కదిలి రావడం ఉద్యోగుల అదృష్టమని అన్నారు. డిఆర్వో ఉదయ భాస్కర్ మాట్లాడుతూ పెన్షన్ ప్రతిపాదనలను పంపేటప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా చూసుకోవడం, అవసరమైన పత్రాలను జత చేయడం, పదవీ విరమణకు ముందే సదరు ప్రతిపాదనలను పంపడం వంటి చర్యలతో ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్ పొందే అవకాశం ఉందన్నారు.

## డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు క్షేత్రస్థాయిలో భూములు-సర్వే నివేదికల పరిశీలన



డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు డిఆర్‌డిఓ డిజె ఆర్ జోషితో కలిసి భూములు, సర్వే నివేదికలు పరిశీలిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురం, వేదాద్రి గ్రామాల్లో ఎంపికచేసిన భూములను, సర్వే నివేదికలను డిఆర్‌డిఓ డిజె ఆర్ జోషితో కలిసి బుధవారం జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు నిర్దేశించిన భూముల్లో సాయిల్ టెస్టింగ్ చేయాల్సిన అవసరం ఉన్నదని రెండు వారాల్లో సంబంధిత డిపార్ట్‌మెంట్ యంత్రాంగం వచ్చి వారి విధులను నిర్వర్తిస్తారని అన్నారు. ఈప్రాజెక్టు ద్వారా నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉపాధికల్పనలు పెరుగుతాయని సంతోషం వ్యక్తంచేశారు. ఈయూనిట్ ఏర్పాటుకు ఎంతో కృషిచేసిన సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కాగా ఈకార్యక్రమంలో డిఆర్‌డిఓ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ఎస్ఎస్ ప్రసాదు, డిప్యూటీ కలెక్టర్ ఏపిఐఐసి బాబ్జి, జెడ్ఎం నాగార్జునరెడ్డి, ఆర్డీఓ బాలకృష్ణ, తహసీల్దార్ పెద్ది మనోహర్ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు. జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతలకు అభినంద ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతలు గొట్టే సురేష్, గొట్టే తరుణ్‌లను స్థానియ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ అభినందించారు. 22వ వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు కుమారుడు సురేష్, మిట్టగూడానికి చెందిన గొట్టే ఉపేంద్ర కుమారుడు తరుణ్ జగ్గయ్యపేట పట్టణంలోని ఐ జిమ్‌లో పవర్ లిఫ్టింగ్‌లో శిక్షణ పొందుతూ గత నెల 30, జూన్ 1వ తేదీల్లో ఢిల్లీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని 93 కిలోల విభాగంలో సురేష్ ద్వితీయస్థానాన్ని, సబ్ జూనియర్స్‌లో తరుణ్ 53 కిలోల విభాగంలో తృతీయస్థానాన్ని సాధించారు.

## తెలంగాణలో 18 నుంచి టెట్-2025 పరీక్షలు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) -2025 పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలు ఈ నెల 18 నుంచి 30 వరకు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను పాఠశాల విద్య డైరక్టర్ ఈవి నరసింహారెడ్డి బుధవారం విడుదల చేశారు. పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ) విధానంలో నిర్వహించనున్నారు. రోజూ రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహిస్తారు. మొదటి సెషన్‌ను ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి 4:30 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ నెల 9 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ ప్రకటించింది. టెట్ పరీక్షలను ఈ నెల 15 నుంచి ప్రారంభిస్తామని నోటిఫికేషన్‌లో పేర్కొన్నప్పటికీ ఈ నెల 15 నుంచి కాకుండా 18వ తేదీ నుంచి నిర్వహించాలని నిర్ణయిం

# తిరుమల సమాచారం

## ఆనందనిలయం అనంతస్వర్ణమయం దాతలకు విఐపి బ్రేక్ దర్శనం

**- ఏడాదిలో 3రోజులు జనరల్ బ్రేక్, 20 చిన్నలడ్డూలు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠం ఏడుకొండలపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి నిలయమైన ఆనందనిలయం అనంతస్వర్ణమయం చేసే పనులకు గతంలో విరివిగా విరాళాలిచ్చిన దాతలకు ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం సౌకర్యాలు సవరించింది. దీంతో గతంలో ఆనందనిలయం అనంతస్వర్ణ మయంకు విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో ఐదుమందికి మూడుసార్లు విఐపి బ్రేక్ జనరల్ దర్శనం ఇవ్వాలని ఇటీవల టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. 2008వ సంవత్సరంలో టిటిడి సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్యకారణాల వల్ల నిలిపివేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతరం దర్శనం కల్పించాలని నిర్ణయించారు. అయితే ఇప్పుడు గత కొంతకాలంగా అర్చనానంతరం దర్శన సేవ లేకపోవడంతో ప్రస్తుతం టిటిడి ధర్మకర్తలమండలి ఈ పథకం దాతలకు ప్రత్యామ్నాయంగా విఐపి బ్రేక్ జనరల్ కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దాతలకు సవరించిన సౌకర్యాలను వెల్లడించింది. అర్చనానంతరం దర్శనానికి బదులుగా ఏడాదిలో గరిష్టంగా 5మంది కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతిచ్చారు. 2,500 రూపాయలు టారిఫ్‌లో అద్దెగది సంవత్సరానికి మూడురోజులు వసతి కల్పిస్తారు. సంవత్సరానికి 20 చిన్నలడ్డూలు ప్రసాదంగా అందిస్తారు. దాతల దర్శన సమయంలో 5గ్రాముల బంగారుడాలర్, 50గ్రాముల వెండి నాణెం బహుమానంగా ఇవ్వనున్నారు. సంవత్సరానికి ఒకసారి 10మహాప్రసాదం ప్యాకెట్లు అందిస్తారు. విరాళం పాస్‌బుక్ జారీచేసిన తేదీనుండి 25సంవత్సరాలు చెల్లుబాటులో ఉంటుంది.

## తిరుమలలో తప్పిపోయిన గద్వాల భక్తుడు

**తిరుమల,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** వారంరోజుల క్రిందట శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చి క్యూలైన్ రద్దీలో తప్పిపోయిన తెలంగాణ గద్వాల పెద్దపోతులపాడుకు చెందిన మద్దిలేటి(52) తప్పిపోయాడని తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. మద్దిలేటి తన భార్యలక్ష్మిదేవి బంధువులతో కలసి గతనెల 27న తిరుమలకు వచ్చారు. అలిపిరి మెట్టమార్గంలో తిరుమలకు చేరుకుని అదేరోజు రాత్రి వైకుంఠమ్ 2 కంపార్టుమెంట్‌నుండి క్యూలైన్‌లోకి వస్తూ భక్తుల రద్దీతో తప్పిపోయాడు. దర్శనం ముగించుకుని ఆలయం వెలుపలకు వచ్చిన బందువులతో మద్దిలేటి కనిపించలేదు, అందరూ తిరుగుప్రయాణమైన స్వగ్రామం, కుటుంబసభ్యులు, బందువుల ఇళ్ళలో వెదికారు. ఆయన ఆచూకీ తెలియకపోవడంతో బుధవారం తిరుమలకు వచ్చి కుటుంబసభ్యులు 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై తిరుమల 1టౌన్ ఎస్ఐ కేసు నమోదు చేశారు. వృద్ధుని ఆచూకీ తెలిస్తే 0877-2289027, 9440796771, 9581832190, 9014468661 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## సాంకేతికతతో భద్రతను మెరుగుపరచుకోవాలి

**- విధుల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించండి**

**- తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ**



**తిరుమల, జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి ప్రతిరోజూ పలు రకాల మనస్తత్వాలు కలిగిన భక్తులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తుంటారని, ప్రధానప్రవేశద్వారం అలిపిరి తనిఖీ కేంద్రం నుండి తిరుమల ఆనందనిలయం వరకు భద్రతా విభాగాలు సమన్వయంతో వ్యవహరించాలని తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ సూచించారు. పూర్తిగా నిఘాతో పరిసరాలపై డేగకన్ను వేయాలన్నారు. భక్తుల కదలికలు, వారి ప్రవర్తన కూడా గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా ఉన్నా, చేతుల్లో నిషేధిత పదార్థాలు ఉన్న వెంటనే అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి అదుపులోకి తీసుకోవాలన్నారు. తిరుపతి అలిపిరితనిఖీకేంద్రంతో బాటు తిరుమలలో యాత్రికుల విశ్రాంతి సముదాయాలు, అతిథిగృహాలు, భక్తుల రద్దీగా ఉండే ప్రాంతాల్లో భద్రత సిబ్బంది విధుల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. సామాన్యభక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా భద్రత ఉండాలన్నారు. అంతేగాక తిరుమలకు వచ్చే భక్తులు నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అవగాహన కల్పించాలని, వారిలో చైతన్యం కలిగించాలన్నారు. నిషేధిత వస్తువులు తనిఖీ చేసే సమయంలో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా వ్యవహరించాలని అదనపు ఎస్పీ తెలిపారు. తిరుమల ఆస్థానమండపంలో తిరుమల భద్రత, భక్తులకు రక్షణ,లగేజీలకు భద్రత కల్పించే అంశాలపై పోలీస్, విజిలెన్స్ సెక్యూరిటీ, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, టిటిడి ఉద్యోగులు, సిబ్బంది, దుకాణాల యజమానులు, వ్యాపారులతో బుధవారం ఉదయం కీలక సమావేశం నిర్వహించారు. అందరికీ సాంకేతిక పరంగా అవగాహన కల్పించడంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. భక్తులను తనిఖీ చేయడం,వారి లగేజీలను తనిఖీ ,వాహనాలను ఎలా తనిఖీ చేసి పంపుతున్నారనే విషయాలపై మరింత క్షుణ్ణంగా అవగాహన ఉండాలన్నారు. సిసికెమెరాలు ఏర్పాటు, వాటి పనితీరును కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిరంతరాయంగా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. భక్తుల వాహనాలను,అనుమానాస్పద కార్యకలాపాలను, వస్తువులను పసిగట్టి బయటకు తీయాలన్నారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. భక్తుల రద్దీ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, టిటిడి సెక్యూరిటీ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, విజిలెన్స్ విఎస్ఒ అల్లం సురేంద్ర, టిటిడి ఓఎస్‌డి సత్రానాయక్,తిరుమల సిఐలు విజయకుమార్, శేషాద్రి,హరిప్రసాద్,ఆక్టోపస్ అధికారులు, దుకాణాల యజమానులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కేసులో ఎపి కానిస్టేబుల్ అరెస్ట్

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ కూకట్‌పల్లిలో భారీగా పట్టుబడిన డ్రగ్స్ ఘటన కేసులో నిందితుడిగా ఉన్న ఏపీ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను బుధవారం సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల ఓ ముఠా డ్రగ్స్ సరఫరా చేస్తుందనే విశ్వసనీయ సమాచారంతో బాలానగర్ పోలీసులతో కలిసి ఎస్వోటీ పక్కా నిఘాతో దాడులు చేయడంతో మాదకద్రవ్యాల ముఠా పట్టుబడింది తెలిసిందే. 840గ్రాముల కొకైన్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా..తిరుపతికి చెందిన సదరు కానిస్టేబుల్ గుణశేఖర్ తప్పించుకున్నాడు. పరారీలో ఉన్న అతన్ని కోసం పోలీసులు బృందాలుగా ఏర్పడి ఫోన్‌డేటా, సీసీకెమెరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టగా ఎట్టకేలకు పట్టుబడ్డాడు. అయితే సురేంద్ర, గుణశేఖర్‌లు తిరుపతిలో ఎన్నో అక్రమ కలాపాలు చేశారన్న ఆరోపణలు కూడా వెలుగుచూస్తున్నాయి. అక్రమ ఫ్లాట్ల దందా కూడా నడిపి ఎందరినో మోసగించిన చరిత్ర కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే తిరుపతికి చెందిన ఉన్నం సురేంద్ర, బాపట్ల జిల్లాకు చెందిన దొంతి రెడ్డి హరిబాబు రెడ్డి , అద్దంకికి చెందిన చెగుడు మెర్సీ మార్గరెట్, షేక్ మస్తాన్‌వలీ, దేవరాజు యేసుబాబులు పోలీసుల అదుపులో ఉన్నారు.

## నవీముంబయిలో భగ్గుమన్న ఐదు బస్సులు

**బస్సు టెర్మినల్‌లో భారీ అగ్నిప్రమాదం**

**నవీముంబయి, జూన్ 4:** బస్సు టెర్మినల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో కనీసం ఐదు బస్సులు దగ్ధం అయ్యాయి. నవీముంబయిలోని ఘన్‌సోలి బస్ డిపోలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వాటిలో కొన్ని ఎలక్ట్రిక్, డీజిల్ బస్సులున్నట్లు అధికారులు తెలిపారు.విద్యుత్ బస్సులో రిపేర్ల సందర్భంగా జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌వల్లనే ఈప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే కార్మికులు సిబ్బందికి ఎలాంటి ప్రాణహాని లేదని అగ్నిమాపక సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈప్రమాదానికి ముందే కొన్నిరోజుల క్రితమేబృహన్‌ముంబయి ఎలక్ట్రిక్ సప్లయి అండ్‌ట్రాన్స్‌పోర్టు(బెస్ట్)పరిధిలో 50 కొత్త విద్యుత్ బస్సులు పంపిణీచేయగా వాటిని బస్ డిపోల్లోనే పార్కుచేసి ఉంచారు. అయితే వీటిలో కొన్నింటికి భద్రతా ప్రమాణాలు క్షీణించినట్లు తేలింది.

# ప్రజాచైతన్యానికి యేడాది పూర్తి - జూన్ 4 దేశ రాజకీయ చరిత్రలో నిలిచిపోయేరోజు: డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ రాజకీయ చరిత్రలో 2024 జూన్ 4వ తేది నిలిచిపోయే రోజని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. 5 ఏళ్ల అరాచక పాలనను తరిమికొట్టి, నిరంకుశ ఫ్యూడలిస్టిక్ కోటలను ప్రజలు తమ ఓటు హక్కుతో బద్దలుకొట్టి, ప్రజాస్వామ్య పరిరక్షణకు నాంది పలికిన రోజని తెలిపారు. ప్రజా తీర్పుకు, ప్రజా చైతన్యానికి ఏడాది పూర్తయ్యిందని చెప్పారు. విదితి కూటమి చారిత్రక



ఆనందాన్ని పంచుకుంటున్న డీసీఎం పవన్,మంత్రులు దుర్గేష్, నాదెండ్ల

విజయానికి, జనసేన పార్టీ 100 స్ట్రైక్ రేట్ విజయానికి ఏడాది గడిచిందని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ దృఢమైన నాయకత్వం, నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో దశాబ్ద కాలంగా పోరాటాలు చేసి, దాష్టీకాలను తట్టుకుని నిలిచిన జన సైనికులు, వీర మహిళల పోరాట స్ఫూర్తి, వ్యవస్థలో మార్పు తీసుకురావాలనే జనసేన సంకల్పానికి ప్రజలు అండగా నిలిచి చారిత్రాత్మక విజయాన్ని అందించిన రోజని చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా తీసుకున్నామని, గత తప్పిదాలను సరిచేస్తూ, భావి తరాలకు బంగారు భవిష్యత్తు అందించేలా, రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర 2047 దిశగా నడిపిస్తున్నామన్నారు. వైఎస్సార్సీపీ పీడ విరగడై ఏడాది గడిచిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని తీర్పును రాష్ట్ర ప్రజలిచ్చారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన మొదలై ఏడాది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయ కోసం చేయబడిన, ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని నింపేందుకు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మోదీ, చంద్రబాబు, పవన్ నాయకత్వం రాష్ట్రానికి అవసరమని మంత్రి నాదెండ్ల వ్యాఖ్యానించారు. ప్రజలు ఎక్కడా సమన్వయ లోపం లేకుండా కూటమిని నడిపిస్తున్నారన్నారు. వికసిత్ భారత్ 2047లో కీలక భాగస్వామిగా అయ్యేందుకు ఉమ్మడి ప్రణాళికతో, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలనను అందిస్తుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరింత సమర్థవంతమైన పరిపాలన అందిస్తామని, సంక్షేమాభివృద్ధి సాధించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మొక్కలు నాటండి, 'ప్రకృతిని కాపాడండి - పర్యాటకాన్ని పరిరక్షించండి'

## పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ

**విజయవాడ జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితో, పర్యావరణ పరిరక్షణను ప్రభుత్వ ధ్యేయంగా మలుచుకుంటూ రాష్ట్ర అభివృద్ధిని హరిత దిశలో నడిపిస్తున్నారు. వారి ప్రేరణతో, పర్యాటకాభివృద్ధి సంస్థ ఈ సంవత్సరం జూన్ 5న ఒక వినూత్న పథకాన్ని ప్రారంభించింది "ఒక యూనిట్ – ఒక మొక్క – ఒక హరిత బాధ్యత" అనే నినాదంతో. ఈ సందర్భంగా, సంస్థ ఛైర్మన్ డా. నూకసాని బాలాజీ గారు మాట్లాడుతూ:"మన పర్యాటక స్థలాలు భద్రంగా, ఆకర్షణీయంగా ఉండాలంటే ఆరోగ్యవంతమైన పర్యావరణం అనివార్యం. ఈ రోజు ఒక మొక్కను నాటడం ద్వారా మనం భవిష్యత్ తరాలకు జీవించగల ప్రకృతిని అందించగలమని గుర్తించాలి. ఇది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు – ఇది మనందరి సామూహిక కర్తవ్యం. పర్యాటక అభివృద్ధి అంటే కేవలం భవనాలు కట్టడం కాదు – ప్రకృతిని కాపాడే పనులు చేయడం కూడా అనివార్యం." ఈ కార్యక్రమంలో ప్రతి యూనిట్ అధికారి, ఉద్యోగి తాము స్వయంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించారు. పర్యాటక కేంద్రాల స్థానిక వనరులను వినియోగిస్తూ, పర్యాటకులతో పాటు గ్రామీణ ప్రజలను కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయాలన్నదే సంస్థ లక్ష్యమన్నారు.

మొక్కలు మన జీవన రేఖ హరిత భవిష్యత్తు కోసం ప్రతి అడుగులో ప్రకృతి పట్ల ప్రేమతో నడవాలి ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ తరఫున ప్రజలందరికీ పిలుపు – మొక్కలు నాటండి, ప్రకృతిని కాపాడండి – పర్యాటకాన్ని పరిరక్షించండి."

# ఏనుగుల దాడిలో రైతు మృతి



మృతుని కుటుంబసభ్యులకు నష్టపరిహారం చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్, డీఎఫ్ఓ భరణులు

**ఐరాల, జూన్ 4 ప్రభాతవార్త:** ఏనుగుల దాడిలో రైతు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా ఐరాల మండలం నాగంవాండ్లపల్లె పంచాయతీలో బుధవారం వేకువజామున జరిగింది. సంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు.. మండలంలోని నాగంవాండ్లపల్లెకు చెందిన సూరిమాని గణపతి(60) తన వ్యవసాయ పొలంలో వద్ద వున్న ఇంటిలో తన భార్య ఎస్.మునీశ్వరితో కలసి కాపురముంటున్నారు. ఈనేపథ్యంలో బుధవారం వేకువజామున రెండు ఏనుగులు సమీప అటవీ ప్రాంత నుండి వచ్చి గణపతి పొలంపై దాడి చేసి పంటలను ధ్వంసం చేశాయి. దీనితో అలికిడి విని గణపతి ఇంటి బయటకు వచ్చి ఏనుగులను అక్కడి నుండి తరమడానికి ప్రయత్నించడంతో అవి గణపతిపై దాడికి పాల్పడ్డాయి. ఈదాడిలో గణపతికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈవిషయాన్ని స్థానికులు స్థానిక అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. చిత్తూరు డీఎఫ్ఓ భరణి పూతలపట్టుకు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అలాగే మృతుని కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, మండల టీడీపీ నాయకులతో కలసి పరామర్శించారు. అలాగే ఆయన మృతుని కుటుంబసభ్యులకు ఐదు లక్షల రూపాయల ప్రభుత్వం తరఫున నష్ట పరిహారం చెక్కును డీఎఫ్ఓ భరణితో కలసి అందించారు. ఈకార్యక్రమంలో డీఆర్ఓ ఆనంద్, ఎఫ్ఎస్ఓ మోహన్, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పది నెలల్లో రూ.24,556 కోట్ల రుణం తీర్చిన కూటమి ప్రభుత్వం

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** గత వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పుల్లో 44 శాతం అప్పుల్ని కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాది లోనే చేసిందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని,ఏపీ బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ ధ్వజమెత్తారు. ఏదేళ్ల సరాసరిని ఒక్క ఏడాది సమాచారంతో ఎవరూ పోల్చరన్నారు.మంగళగిరి లోని టిడిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసింది. దీనికి గాను కూటమి ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.31,321 కోట్లు వడ్డీలే చెల్లించిందని అని విజయకుమార్ మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు.రెండు నెలల్లో రూ.22వేల కోట్ల అప్పులు చేశారరెండు నెలల్లో రూ.22వేల కోట్ల అప్పులు చేసిన చరిత్ర వైకాపా పార్టీది. అలాంటి వాళ్ళు ఇప్పుడు ఆర్థిక ప్రమాణాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. వైకాపా ప్రభుత్వంలో 4.08 శాతంగా ఉన్న జీఎస్‌డీపీ సగటు లోటు..ఇప్పుడు 5.12 శాతానికి పెరిగిందనడం అవాస్తవం.కోవిడ్ కారణంగా ఎక్కువ రుణాలు చేయాల్సి వచ్చిందని వైకాంగ్రెస్‌పార్టీ వాళ్ళు చెప్పడమూ అబద్ధం.అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని జగన్ చూస్తున్నారు అని విజయకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం లోకి వచ్చిన పది నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.24,556 కోట్ల రుణాలు తీర్చిందని వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం రూ.1,41,515 కోట్లు కాగా 2023-24లో ఆదాయం రూ.1,31,632 కోట్లు మాత్రమే ఉందన్నారు. గతంలో పోలిస్తే రూ.పది కోట్ల ఆదాయం పెరిగిందని వెల్లడించారు.

# రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

## సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథ రామిరెడ్డి

**హిందూపురం టౌన్ జూన్ 04 ప్రభాతవార్త :** రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని రాయలసీమ ప్రాజెక్టులకు శ్రీశైలం నుండి కృష్ణా నది నీటిని తరలించే విధంగా కృషి చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జలసాధన సమితి నాయకులు

హంద్రీనీవా, నగరి తెలుగు గంగా రాయలసీమ ప్రాజెక్టులు ప్రారంభించి 37 సంవత్సరాలు గడిచిన నేటికీ రిజర్వాయర్లు, కాలువల పనులు పూర్తి చేసి ఒక ఎకరా ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదని అన్నారు. ఈ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి 40 వేల కోట్ల రూపాయల బడ్జెట్ అవసరం ఉండగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు చెప్పడం అనాలోచితమైన నిర్ణయం అని అన్నారు. ప్రతి సంవత్సరం వందల టీఎంసీలు కృష్ణానది నీళ్ల సముద్రంలో కలిసిపోతున్నాయని ఈ సంవత్సరం సముద్రంలోకి పోయిన నీటితో 90 లక్షల ఎకరాలకు నీరు పారించవచ్చని అయినా గాలేరు నగరి ప్రాజెక్టుల ద్వారా తగిన నీటిని తీసుకోలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి బనకచర్ల ప్రాజెక్టులను విరమించాలని పోలవరం, అమరావతి ఒక ప్రాంతంలోని అభివృద్ధి కేంద్రీకరించడం ద్వారా రాయలసీమకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు, అభివృద్ధి అంటే అమరావతి పోలవరం మాత్రమే కాదని తరతరాలుగా కరువుకు గురవుతున్న రాయలసీమ అభివృద్ధిని పట్టించుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, జలసాధన సమితి నాయకులు చిదంబర రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ ముఠా కోసం పోలీసుల ముమ్మర గాలింపు

## - పరమసముద్రం పరిసర ప్రాంతాల్లో డ్రోన్.. డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు!

**కుప్పం, జూన్ 4 ప్రభాతవార్త** వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల దోపిడీలకు పాల్పడే ఓ ముఠా ఆచూకీ కోసం జిల్లా ఎస్పీ మణికంఠ చ ందోలు ఆదేశాల మేరకు కుప్పం డిఎస్పీ పార్థసారథి నేతృత్వంలో సిఐలు, ఎస్సైలు గాలింపు చర్యలు ముమ్మరంగా చేపడుతున్నారు. ఈ దోపిడీ ముఠా ఉత్తరాది రాష్ట్రానికి చెందిన వారుగా భావిస్తున్నారు. కుప్పం డిఎస్పీ పార్థసారథి తెలిపిన మేరకు వివరాలిలా.. చిత్తూరు పోలీసు శాఖ నేర విభాగం నుంచి తమకు అందిన సమాచారం మేరకు మంగళవారం రాత్రి కుప్పం వైపు ఓ ఉత్తరాది ముఠా వస్తోందనే సమాచారం అందిందన్నారు. ఈనేపథ్యంలో కుప్పం తంబిగానిపల్లి చెక్‌పోస్టు వద్ద రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సైలు, సిబ్బంది వాహనాన్ని ఆపే యత్నం చేయగా వారు పోలీసులపైనే వాహనం ఎక్కించే ప్రయత్నం చేశారన్నారు. దీంతో ఆత్మరక్షణలో భాగంగా వాహనంపై షూటింగ్ చేసినా దుండగులు పారిపోయారన్నారు. వారిని పోలీసులు వాహనంలో వెంబడించగా పరమసము ద్రం చెరువు కట్ట వద్ద వాహనం నిలిపేసి అదృశ్యమయ్యారన్నారు. దుండగుల వాహనంను స్వాధీనం చేసుకున్నామన్నారు. పరమసముద్రం పరిసర ప్రాంతాల వద్ద బుధవారం ఉదయం నుంచే విస్తృత గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డ్రోన్, డాగ్ స్క్వాడ్ ద్వారా దుండుగుల ఆచూకీ కోసం యత్నించామన్నారు. బుధవారం రాత్రి సైతం ఆపరేషన్ కొనసాగిస్తామని డిఎస్పీ తెలిపారు. ప్రజలకు ఎవరైనా కొత్తవారు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.కాగా ఈ ముఠా ఉత్తరాదికి చెందిన హర్యానా రాష్ట్రంకు చెందినదిగా పోలీసులు భావిస్తున్నారు.

# రాజేంద్రకుమార్ వ్యవహారంపై విచారణ జరపండి

## - వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించిన కేంద్రం

**విజయవా,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆయుష్ మాజీ కమీషనర్ రాజేంద్రకుమార్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా వ్యవహరించిన సమయంలో ఉద్యోగులను వేధించినట్లు,నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించి నివేదించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. గత వైకాపా పాలనలో రాజేంద్రకుమార్ ఆయుష్ కమీషనర్‌గా వ్యవహరిస్తూనే...ఎయిడ్స్ నియంత్రణ మండలి ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా 2023 ఆగస్టు నుండి 2024 జులై వరకు పనిచేశారు. ఆయన విధుల నిర్వహణ తీరుపై ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి మంజుల డి.హోస్మని గతేడాది డిసెంబరులో విచారణ జరిపారు. ఆయన విధుల నిర్వహణలో ఉద్యోగుల పట్ల అమర్యాదగా,దురుసుగా వ్యవహరించారని తేలినట్లు సమాచారం. తదుపరి చర్యల గురించి తెలియరాలేదు. మరోవైపు రాజేంద్రకుమార్ కేంద్ర సర్వీసుకు వెళ్ళారు. ఈ నేపథ్యంలో అందిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఇన్‌కంటాక్స్(విజిలెన్స్)వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని కోరుతూ ఇటీవల లేఖ రాసింది. తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా విచారణ నివేదిక ఉండాలని పేర్కొంది. కేంద్ర ఆర్థిక శాఖ కూడ రాజేంద్రకుమార్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని సీబీడీటీ డైరెక్టర్‌ను కోరింది. సెంట్రల్ విజిలెన్స్ కమీషన్,ప్రధానమంత్రి కార్యాలయానికికూడ రాజేంద్రకుమార్ వ్యవహారంపై ఫిర్యాదులు వెళ్లాయి.

# కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పాదయాత్రకు అడుగడుగునా ఆటంకం

## పాదయాత్రను అడ్డుకునేందుకు చుట్టుముట్టిన పోలీసులు



పాదయాత్రను అడ్డుకుంటున్న పోలీసులు

**కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలనలో 50 ఏళ్లకు పైగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్డీటికీ కేంద్ర ప్రభుత్వం ఎస్ సి ఆర్ ఏ ( ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేటరీ యాక్ట్) రెన్యువల్ చేయకపోవడంతో ఆర్డిటి సంస్థ మనుగడ ప్రశ్నార్థకం అవుతున్న నేపథ్యంలో జిల్లా ప్రయోజనాల దృష్ట్యా ఆర్టీసీ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ నిధులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం త్వరలో తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పాదయాత్ర ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికార ప్రభుత్వం అడ్డుకోవడానికి ప్రయత్నించడం స్వామి కమని కళ్యాణదుర్గం సమన్వయకర్త పాదయాత్ర రూపకర్త తలారి రంగయ్య మండిపడ్డారు. ప్రభుత్వాలు చేయలేని ఎన్నో కార్యక్రమాలను ఆర్డిటి నిర్వహిస్తోందని, వ్యవసాయం విద్యా వైద్యం మహిళా పక్క గృహాలు లాంటి అనేక సేవా కార్యక్రమాలు ప్రజల గుండెలను తాకిన నేపథ్యంలో ఆర్డిటి అధినేత ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి గుడి కట్టి పూజిస్తుండటమే నిదర్శనమని అన్నారు. కరువుకు నిలయమైన అనంతపురం జిల్లా ప్రజల ప్రయోజనాలను నెరవేర్చకుండా ఆర్డిటి సంస్థను అడ్డుకోవడం వల్ల పేదలకే ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు. ఆర్డిటి కోసం పోరాడుతుంటే ఆంక్షలుతో అడ్డుకోవడం సరైనది కాదని, ఇది చారిత్రాత్మకమైన సంస్థ కోసం మా తాపత్రయం మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా బెలుగుప్ప మండలం గొంచి తండా నుండి బ్రహ్మసముద్రం మండలంలోని కుర్లగుండకు పాదయాత్ర చేరుకుంది. అక్కడ రాత్రి బస్సు నిర్వహించి గురువారం ఉదయం పాదయాత్రను కొనసాగిస్తున్నట్లు తలారి రంగయ్య పేర్కొన్నారు. పాదయాత్రకు మద్దతుగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరి జమ్మ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి లతోపాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మాదినేని ఉమామహేశ్వర నాయుడులతో పాటు పార్టీ మండల కన్వీనర్లు, జెడ్పిటిసిలు ఎంపీపీలు, సర్పంచ్లు కౌన్సిలర్లు వేల సంఖ్యలో నాయకులు కార్యకర్తలు , ఆర్డిటీ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# దినచర్యలో 'యోగా'భాగం కావాలి

## - చంద్రగిరి కోటలో యోగాంధ్రలో అతిధులు

**తిరుపతి,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగ ఒకభాగం కావాలని, జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర -2025అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. యోగాంధ్రలో భాగంగా బుధవారం ఉదయం చంద్రగిరికోట వద్ద యోగాంధ్ర చేపట్టారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, తుడ ఛైర్మన్ ఎస్.దివాకర్‌రెడ్డి, రాష్ట్ర యాదవఅభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, డిఆర్ఒ నరసింహులు, తిరుపతి ఆర్‌డిఒ రామ్మోహన్,పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్ ,3వేలమంది ప్రజలు భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని యోగాంధ్ర క్యాంపెన్‌లో చంద్రగిరికోటలో చేయడం శుభపరిణామమన్నారు. సచివాలయం పరిధి, వార్డు పరిధిలో యోగా గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రధాన పర్యాటక ప్రాంతాలు గురించి యోగాలో తెలియజేయడం, తద్వారా పర్యాటం అభివృద్ధిచెందేలా చూడటం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. చంద్రగిరి కోట లైడ్‌అండ్‌సౌండ్స్ ప్రముఖసంస్థ ద్వారా అభివృద్ధి చేయడంజరుగుతుందని ఎమ్మెల్యే నాని తెలిపారు. ప్రాచీన కాలంలో ఋషులు యోగా చేసేవారని, యోగాతో మంచి ఆరోగ్యం అలవడుతుందన్నారు. రాష్ట్రమంతటా పండుగ వాతావరణంలో యోగా కార్యక్రమాలతో ప్రజల్లో మరింత అవగాహన కలుగుతోందన్నారు.

# రైలు మార్గం భద్రతా పనులను తనిఖీ చేసిన డిఆర్ఎం

**గుంతకల్లు రైల్వే,జూన్ 4,ప్రభాతవార్త** ప్రస్తుత వర్షాకాలంలో రైల్వే భద్రతా చర్యలలో భాగంగా డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా డివిజన్‌లో రైలు మార్గాల పటిష్టత పనులను తనిఖీలు నిర్వహిస్తున్నారు. డివిజన్ పరిధిలోని గుంతకల్లు-ఖాదర్‌పేట్- కల్లూరు సెక్షన్‌లో ప్రత్యేక రైలులో గుంతకల్లు-గూళ్యపాలేం స్టేషన్‌ల మధ్య 272 /28కి.మీల వద్ద జరుగుతున్న రైలు మార్గం పునరుద్ధరణ పనులను పరి శీలించారు. నిర్ణీత కాలవ్యవధిదాటిన రైలు కమ్మీలను ఏమాత్రం అలసత్వం వహించకుండ తొలగించి కొత్త రైలు కమ్మీలను అమర్చే ట్రాక్ రెన్యువల్ పనులను చేపట్టాలని ఆయన సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సీనియర్ డిఇఎన్(కో-ఆర్డినేషన్) జిబిఎస్ శ్రీనివాస్,ప్రోటోకాల్ ఇన్‌స్పెక్టర్ మురళీధర,సంబంధిత అధికారులు,సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.



రైలు మార్గం భద్రతా పనులను తనిఖీ చేస్తున్న డిఆర్ఎం గుప్తా

# జెసితో కలసి నా మీద ఎస్పీ కుట్ర : కేతిరెడ్డి పెద్దారెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**తాడిపత్రి, జూన్ 4, ప్రభాతవార్త:** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డితో కలిసి అనంతపురం జిల్లా ఎస్పీ తనపై కుట్రపన్నుతున్నాడని తాడిపత్రి తాజా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం ఘాటుగా వ్యాఖ్యానించారు. తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలంలో పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్న తనను తన స్వగ్రామంలోని తిమ్మంపల్లిలో స్వగృహంలో పోలీసులు నిర్బంధించడంపై ఆయన ఘాటుగా స్పందించారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ తనను తాడిపత్రికి వెళ్లడానికి ఎస్పీ అనుమతించకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. జిల్లాలో ఎక్కడో హత్యలు జరిగినా, కుప్పంలో మహానాడు జరిగినా వాటిని సాకుగా చూపి తనకు బందోబస్తు ఇవ్వలేమంటూ తన తాడిపత్రి పర్యటనను ఎస్పీ వాయిదా వేస్తున్నారని, వీటన్నింటినీ పరిశీలిస్తే ఎస్పీ జేసీతో కుమ్మక్కయ్యారనే దానికి బలం చేకూరుతోందని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఆయన సూచనల మేరకే తాను హైకోర్టును ఆశ్రయించి తాడిపత్రిలో ప్రవేశించడానికి అనుమతి తెచ్చుకున్నానని, అప్పటి నుంచి పొంతనలేని సమాధానాలు చెబుతూ తనపై ఆంక్షలు విధిస్తున్నారని ఎస్పీపై విమర్శలు గుప్పించారు. తన ప్రవేశాన్ని అడ్డుకుంటున్న ఎస్పీ తీరును చూస్తుంటే తాడిపత్రిలో జరుగుతున్న అరాచకాలకు, అసాంఘిక చర్యలకు ఆయనే పరోక్షంగా సహకరిస్తున్నట్లు అనిపిస్తోందని పెద్దారెడ్డి ఆరోపించారు. తమను ధిక్కరించి ఎస్పీ ముందుకు పోలేదని జేసీ కుటుంబం చెబుతోందంటే ఎస్పీకి వారు అన్నీ సమకూరుస్తున్నారనే అనుమానం వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. తాడిపత్రిలో బాధితులు ఫిర్యాదులు చేస్తున్నా కేసులు కూడా నమోదు చేయడం లేదని, ఇక వైకాపా కార్యకర్తలు, సానుభూతి పరులు ఫిర్యాదులు చేస్తే పట్టించుకునే నాథుడే కరవయ్యారన్నారు.



పోలీసులు అడ్డుకోవడంతో వెనుదిరిగి వెళుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

# భార్యపట్టించుకోవడంలేదని పురుగుల మందు తాగిన భర్త, ఇద్దరు పిల్లలు

**కోనసీమ బ్యూరో, జూన్ 4( ప్రభాతవార్త ):** అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం,కేశనపల్లి గ్రామంలో తండ్రి పలివెల నాగేశ్వరరావు (50),కుమారుడు సుమన్ (15), కుమార్తె ప్రశాంతి (13) బుధవారం ఉదయం పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉన్నారు. ఆ ముగ్గురుని రాజోలు ఏరియా హాస్పిటల్ కి చుట్టుప్రక్కల వాళ్ళు తరలించారు. నాగేశ్వరరావు భార్య ఐదు సంవత్సరాల క్రితం గల్ఫ్ దేశం వెళ్లి భర్తని పిల్లల్ని పట్టించుకోవట్లేదని కలత చెంది భర్త, ఇద్దరు పిల్లలు పురుగుల మందు త్రాగారు. వారు రాజోలు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణతోనే మానవమనుగడ

## - కల్చరల్ అఫైర్స్‌విభాగం వ్యాసరచన వక్తృత్వపోటీలు

**తిరుపతి,జూన్ 4 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ద్వారానే మానవ మనుగడ సాధ్యమవుతుందని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రధాన గ్రంధాలయ డైరెక్టర్ ఆచార్య కొంగర సురేంద్రబాబు తెలిపారు. ఎస్వీయూ స్టూడెంట్స్ వెల్ఫేర్ కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై బుధవారం వ్యాసరచన వక్తృత్వపోటీలు నిర్వహించారు. యూనివర్సిటీ కల్చరల్ అఫైర్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్‌చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ,దానిద్వారా పరిసరాల్లో పచ్చదనం పెంపొందుతుందన్నారు. మనుషులకు ఆహ్లాదం కలగడంతోబాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. సామాన్యప్రజల్లో విద్యావంతులు పర్యావరణ పరిరక్షణ పట్ల తగిన అవగాహన కల్పించాలని వివేక్ కోరారు. యూనివర్సిటీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన వ్యాసరచన వక్తృత్వ పోటీలకు విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది.




# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల ఫీజుల్లో రాయితీ

## ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల ఫీజుల్లో రాయితీ ఇచ్చే అంశానికి సంబంధించి త్వరలో ఆదేశాలు జారీ అవుతాయని సమాచారశాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఎపి సెక్రటేరియట్ జర్నలిస్టుల అసోసియేషన్ అందజేసిన వినతిపై స్పందించిన ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఫోన్‌లో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలు త్వరలోనే ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఈ అంశంపై సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి కూడా సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)
NIT No. 43/MAU61-ADMN0IS(APSW)/17/2025-IS, Dt.04.06.2025
**E Procurement Tender Notice**
**Name of Work :** APCRDA- "RFP for Selection of Solution Provider to Configure, Customize, Integrate, Implement and Maintain ICT Platform for Construction Management for APCRDA and ADCL"
The bid can be downloaded on AP e-procurement portal from **05.06.2025 to 20.06.2025** up to 14.00 Hrs. Due date for submission of Bid is **20.06.2025** up to 15.00 Hrs, Technical bid opening **20.06.2025** @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Addl.Commissioner, APCRDA, Vijayawada.

# 'షష్టిపూర్తి' టీమ్‌కు మ్యూజిక్ మాస్ట్రో అభినందనలు



షష్టిపూర్తి చిత్రానికి ఇంత క్రేజు, గుర్తింపు లభించడానికి ప్రధాన కారణం ఇళయరాజా. ఆయన ప్రోత్సాహాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. ఇదే ఊపుతో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్‌లో మరిన్ని మంచి సినిమాలు తీస్తాను. హీరోగా, నిర్మాతగా చాలా వృద్ధిలోకి వస్తావని ఆయన నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఇంతకన్నా నాకేం కావాలి అని సంబరపడిపోయారు రూపేష్. నటకిరీటి డా.రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేశ్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్ పై రూపేశ్ నిర్మించిన చిత్రం షష్టిపూర్తి. పవన్ ప్రభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలై, ప్రజాదరణ పొందుతోంది. ఇళయరాజా పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఉదయం చెన్నై వెళ్లి మరీ ఇళయరాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసింది షష్టిపూర్తి బృందం. డా.రాజేంద్ర ప్రసాద్, ఇళయరాజాకు పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంలో డా.రాజేంద్ర ప్రసాద్ ఏప్రిల్ 1 విడుదల, ప్రేమించు పెళ్ళాడు చిత్రాల్లోని పాటల్ని పాడితే, బాగా పాడుతున్నావ్ ప్రసాద్ అని మెచ్చుకున్నారు. ఇళయరాజా గంటసేపు రాజేంద్ర ప్రసాద్, రూపేష్, పవన్ ప్రభ, పాటల రచయిత చైతన్య ప్రసాద్, కెమెరామెన్ రామ్‌తో ముచ్చటించి, షష్టిపూర్తి లాంటి మంచి ప్రయత్నం చేసినందుకు అభినందించారు.

# 6న 'ప్రీ-లుక్' ఫస్ట్ లుక్

బన్నీ వాస్ వర్క్స్ తో కలిసి నవతరం నిర్మాణ సంస్థలు సప్త అశ్వ క్రియేటివ్స్ మరియు వైరా ఎంటర్టైన్మెంట్స్ ఒక ఆసక్తికర చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కట్టిపడేసే ప్రీలుక్ పోస్టర్ విడుదలైంది. ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారి, ట్రేడ్‌తో పాటు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ తొలిసారిగా సినిమాను సమర్పిస్తుండటం.. ఈ ప్రాజెక్ట్‌పై నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. ఈ చిత్ర నిర్మాతలలో ఒకరైన భాను ప్రతాప గతంలో బన్నీ వాస్‌తో కలిసి తండేల్‌కి పని చేసి, బ్లాక్ బస్టర్‌ను అందించారు. ఈ ద్వయం ఆయ్, సింగిల్ వంటి సినిమాలతో తమ విజయ పరంపరను కొనసాగిస్తూ, ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను పెంచుతున్నారు. హాయ్ నాన్న వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని అందించిన వైరా ఎంటర్టైన్మెంట్స్ సంస్థ చేతులు కలపడం ఈ ప్రాజెక్ట్‌కి అదనపు బలాన్ని చేకూరుస్తుంది. తాజాగా ఆవిష్కరించబడిన ఆసక్తికరమైన ప్రీలుక్ పోస్టర్.. ఉత్సుకతను రేకెత్తించడంతో పాటు, నవ్వులను చిందించేలా ఉంది. ఎరుపు రంగు టోపీలు, నీలిరంగు ముసుగులు ధరించి వరుసగా నిల్చొని ఉన్న కొందరు వ్యక్తులతో కూడిన ఈ పోస్టర్.. ఫన్, మిస్టరీ, మ్యాడ్ నెస్‌తో రోలర్‌కోస్టర్‌ను సూచిస్తుంది. జూన్ 6న ఫస్ట్ లుక్‌ని విడుదల చేయనున్నట్లు పోస్టర్ లో ప్రకటించిన నిర్మాతలు.. సరికొత్త వినోదాత్మక చిత్రాన్ని అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ చిత్రంతో విజయేంద్ర ఎస్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా.విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమాకి సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, ఆర్ట్ డైరెక్టర్‌గా గాంధీ నడికుడికర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజీవ్ కుమార్ రామా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరు వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఒక ప్రత్యేకమైన కథన శైలితో వినోదం యొక్క సరికొత్త రుచిని అందించడానికి సిద్ధమవుతోంది. ఆసక్తికరంగా రూపొందించిన ప్రీ లుక్ పోస్టర్ ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఫస్ట్ లుక్ విడుదలైన తర్వాత ఈ చిత్రంపై అంచనాలు మరో స్థాయికి వెళ్ళడం ఖాయమని చెప్పవచ్చు. జూన్ 6న ఫస్ట్ లుక్ విడుదల కానుంది. ప్రేక్షకుల ఎదురు చూపులకు తగిన ఫలితం అన్నట్టుగా నటీనటులను ఆవిష్కరిస్తూ ఉండే ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ అసలుసిసలైన మ్యాడ్ నెస్‌ను అందించనుంది.



# 'డకాయిట్' ఫైర్ థీమ్ రిలీజ్

అడివి శేష్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియన్ థ్రిల్లర్ డకాయిట్. ఇటీవలే విడుదలైన ఫైర్ గ్లింప్స్ ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్‌తో అదిరిపోయింది. నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. విజువల్‌గా ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజాగా ఫైర్ థీమ్ రిలీజ్ చేశారు మేకర్స్. భీమ్స్ సిసిరోలియో ఫైర్ థీమ్‌ని పవర్ ఫుల్‌గా కంపోజ్ చేశారు. ఇది ఆడియన్స్‌కి ఒక మ్యూజికల్ ఫీస్ట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తోంది. అన్ని మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో వుంది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్. షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మాతగా, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈ క్రిస్మస్, డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ విడుదల కానుంది. ఈ హాలిడే బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోందని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. శేష్‌కు ఇది తొలి హాలిడే రిలీజ్ కావడం విశేషం.





# 'కుబేర' నుంచి సెకండ్ సింగిల్

ధనుష్, నాగార్జున హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్ ప్యాక్డ్ డ్రామా కుబేర టీం దూకుడుగా ప్రమోషన్స్ చేస్తోంది. తాజాగా రిలీజ్ చేసిన సెకండ్ సింగిల్ అనగనగ కథ సినిమా పవర్ ఫుల్ మోరల్ కోర్‌కి పర్ఫెక్ట్ మ్యూజిక్ ప్రజెంటేషన్‌ని అందిస్తోంది. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై అంచనాలని పెంచుతూ కొత్త సాంగ్ సినిమా సారాంశాన్ని తెలియజేస్తోంది. ఇది దురాశ, అవినీతి మధ్యలో చిక్కుకున్న దుర్బలమైన మానవత్వం ఇతివృత్తాలతో డీప్‌గా కనెక్ట్ అయ్యే సాంగ్. చార్ట్‌బస్టర్ మాస్ నంబర్‌లకు పేరు గాంచిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ అనగనగ కథని మనసుని కదిలించే ట్రాక్‌గా కంపోజ్ చేశారు. గేయ రచయిత చంద్రబోస్ ఆర్థిక అసమతుల్యత, డబ్బు అవినీతి ప్రభావం వంటి సమస్యలను పరిష్కరించడానికి లోతైన పదాలతో అందించిన సాహిత్యం అద్భుతంగా వుంది. ఈ పాట నైతిక దిక్సూచిగా, ప్రేక్షకులకు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతోంది. హైదే కార్తీ, కరీముల్లా వోకల్స్ ట్రాక్‌కు మరింత ఎనర్జీ నింపాయి. ధనుష్, నాగార్జున డిఫరెంట్ అవతార్స్‌లో కనిపించడం ఆకట్టుకుంది. వారి ఎక్స్‌ప్రెషన్స్ డిఫరెంట్ ఐడియాలజీని ప్రజెంట్ చేస్తున్నాయి. సంపద, హోదాపై వ్యామోహంతో ఉన్న సమాజం ఒత్తిళ్ల ద్వారా రూపొందించబడిన కాంప్లెక్స్ క్యారెక్టర్స్‌ని సూచించే స్నిప్పెట్‌లలో వారి పెర్ఫార్మెన్స్ ఎమోషనల్‌గా వుంది. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా, జిమ్ సర్భ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ లిలిశి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మించిన ఈ చిత్రం జూన్ 20న థియేటర్లలోకి వస్తోంది.

# 'ప్రొడక్షన్ నంబర్ 3' షూటింగ్ పూర్తి

టిఎస్ఆర్ మూవీ మేకర్స్ సమర్పణలో ప్రొడక్షన్ నంబర్ 3గా రూపొందిన కొత్త చిత్రం షూటింగ్ విజయవంతంగా ముగిసింది. తిరుపతి శ్రీనివాసరావు నిర్మాణ సారథ్యంలో, ఆదినారాయణ పినిశెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకోనుంది. నటుడు హరికృష్ణ హీరోగా, భవ్యశ్రీ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా ప్రేమ, త్యాగం, కుటుంబ విలువలను ఆవిష్కరిస్తూ భావోద్వేగాలతో నిండిన కథాంశంతో రూపొందింది. సినిమాటోగ్రఫీ బాధ్యతలను ప్రభాకర్ రెడ్డి నిర్వహించగా, గౌతమ్ రవిరామ్ సంగీతం సినిమాకు ప్రాణం పోసింది. విజయ్ కందుకూరి రచించిన సంభాషణలు కథను మరింత బలపరిచాయి. ప్రేమ, త్యాగం, కుటుంబ బంధాలను ఆలంబనగా చేసుకున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక భావోద్వేగ అనుభవాన్ని అందించనుంది. షూటింగ్ పూర్తయిన సందర్భంగా నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మా బృందం అంకితభావంతో పని చేసింది. ఈ సినిమా అందరి హృదయాలను తాకుతుందని ఆశిస్తున్నాం అన్నారు. దర్శకుడు ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రేక్షకులకు ఒక అర్థవంతమైన కథను అందించడమే మా లక్ష్యం అని తెలిపారు. త్వరలో విడుదల తేదీని, ఆసక్తికరమైన టైటిల్‌తో ప్రకటించనున్న చిత్ర బృందం, ప్రేక్షకుల నుంచి గొప్ప ఆదరణ ఆశిస్తోంది.

బ్యానర్: టిఎస్ఆర్ మూవీ మేకర్స్, ప్రొడ్యూసర్: తిరుపతి. శ్రీనివాసరావు.






# ఒటిటికి 'దేవిక అండ్ డానీ'

జియోహాట్‌స్టార్, డిస్నీ+ హాట్‌స్టార్ నుంచి జియో హాట్ స్టార్‌గా పున: నిర్మితమై ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు తిరుగులేని, బెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా హాట్‌స్టార్ స్పెషల్స్‌లో భాగంగా, ఈ ఓటీటీ ప్లాట్‌ఫామ్ దేవిక అండ్ డానీ అనే వెబ్ సిరీస్‌ను జూన్6 నుంచి అందిస్తుంది. ఈ వెబ్‌సిరీస్‌లో రీతూ వర్మ, సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, కోవై సరళ, సోనియా సింగ్, గోకరాజు రమణ, శివన్నారాయణ, వివా హర్ష, షణ్ముఖ్, అభినయ శ్రీ, మోనికా రెడ్డి, ఈశ్వర్య వుల్లింగల తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. బి.కిషోర్ దర్శకత్వంలో సుధాకర్ చాగంటి దీన్ని నిర్మించారు. జూన్6 నుంచి ఈ సిరీస్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హీరోయిన్ రీతూవర్మ మాట్లాడుతూ, వెబ్ సిరీస్ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నాను. ఔట్ ఆఫ్ ది బాక్స్ కాన్సెప్ట్ వస్తే చేద్దామనుకున్నాను. ఆ సమయంలో దేవిక అండ్ డానీ వంటి నిజాయతీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇలాంటి ఓ కథను నమ్మి ప్రొడ్యూస్ చేసిన మా సుధాకర్‌గారికి థాంక్స్. ఆయన మంచి సినిమాలను, సిరీస్‌లను అందించాలనే ఉద్దేశంతో జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌ను స్టార్ట్ చేశారు. ఇంకా ఇలాంటిసిరీస్‌లు, సినిమాలను ఎన్నింటినో చేయాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ కిషోర్‌గారు చాలా సరదాగా ఉండే వ్యక్తి. ఫోకస్‌గా ఉంటారు. వెంకట్ దిలీప్‌గారు మిస్టర్ పర్‌ఫెక్ట్. ఇప్పుడు స్క్రీన్‌పై చూస్తుంటే ఆయన ఎంత గొప్పగా ఆలోచించారో అర్థమవుతుంది. మా డానీ సూర్య ఎంతో హార్డ్ వర్కింగ్ పర్సన్. చాలా ఇన్వాల్వ్ అయ్యి నటించాడు. సుబ్బు పాత్రలో నటించిన శివ కందుకూరి తన పాత్రలో ఒదిగిపోయారు. సుబ్బరాజు, కోవైసరళ సహా ఎంటైర్‌టీమ్‌కు థాంక్స్. నందిని ఎంతో హార్డ్ వర్క్ చేసింది. తనకు స్పెషల్ థాంక్స్. చాలా మంది అమ్మాయిలకు చుట్టు పక్కల ఉండేవాళ్లు నువ్వు ఇది చేయలేవు అని చెప్పి డిస్కరేజ్ చేస్తుంటారు. కానీ అలాంటి వారికి ఈ సిరీస్ ఓ నమ్మకాన్ని కలిగిస్తుంది. మా సిరీస్ దేవిక అండ్ డానీ జూన్6 నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది అన్నారు. సూర్యవశిష్ట మాట్లాడుతూ, సాధారణంగా ఊర్లలో ఉండే అమ్మాయిలకు చాలా ఇబ్బందులుంటాయి. ఈ పని చేయాలని, ఆ పని చేయకూడదని అంటుంటారు. అలాంటివాళ్లు బయటకు వెళితే ఎలా మారుతారనే ఓ విషయాన్ని చక్కగా దేవిక అండ్ డానీలో చూపించారు. దేవిక అనే అమ్మాయి జీవితాన్ని డానీ, సుబ్బు లాంటి పాత్రలు ఎలా మార్చాయనేది కూడా ఇందులో చూడొచ్చు. తప్పకుండా ఈ సిరీస్ అందరికీ నచ్చుతుంది. నిర్మాత సుధాకర్ అరుదైన వ్యక్తి. మా డైరెక్టర్ కిషోర్‌గారు మా ఫ్యామిలీ మెంబర్‌లా మాతో కలిసిపోయారు. సినిమాటోగ్రాఫర్ దిలీప్ ఫ్రేమింగ్, లైటింగ్ సూపర్బ్. నందినిగారు బిహైండ్ ది సీన్స్ ఎంతో కష్టపడ్డారు. ఫ్రెష్ కంటెంట్‌ను అందిస్తోన్న జియో హాట్‌స్టార్‌కి థాంక్స్. రీతూవర్మ చాలా మంచి కోస్టార్. శివ కందుకూరి అయితే నా బ్రదర్‌లా మారిపోయారు. తను అద్భుతంగా నటించాడు. డానీ పాత్రలో చాలా షేడ్స్ ఉంటాయి. ఆడియెన్స్‌కు అన్నీ పాత్రలు చక్కగా కనెక్ట్ అవుతాయి అన్నారు. శివ కందుకూరి మాట్లాడుతూ, వెబ్ సిరీస్ అంటే సాధారణంగా ఎంత వల్గర్ ఉందనే దాని గురించి మనం మాట్లాడుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో దేవిక అండ్ డానీ వంటి క్లీన్ స్క్రిప్ట్‌ను యాక్సెప్ట్ చేయటం గొప్ప విషయం. మంచి వేల్యూస్ ఉన్న స్క్రిప్ట్‌ను ఒప్పుకున్నందుకు జియో హాట్‌స్టార్ వారికి ధన్యవాదాలు. మంచి కంటెంట్‌ను అందించటానికి వారు ముందుకొచ్చారు. మా నిర్మాత సుధాకర్‌గారికి థాంక్స్. సినిమాకు ఏమాత్రం తగ్గకుండా గొప్ప టెక్నికల్ వేల్యూస్‌తో సిరీస్‌ను రూపొందించారు. ఇందులో నేను సుబ్బు అనే పాత్రను పోషించాను. దేవిక అనే అమ్మాయి జీవితంలో వచ్చే ప్రతీ పాత్ర ఎలా ట్రావెల్ చేసిందో ఇందులో మనం చూడొచ్చు. సుబ్బుఅనే ఫన్నీ పాత్రను చేయటాన్ని ఎంజాయ్ చేశాను. నాపై నమ్మకంతో నాకు ఇంత మంచి పాత్ర ఇచ్చిన మా డైరెక్టర్ కిషోర్‌గారికి థాంక్స్. మా అందరినీ ఇంత బాగా చూపించిన మా సినిమాటోగ్రాఫర్ వెంకట్ దిలీప్‌గారికి థాంక్స్. దేవికపాత్రను రీతూవర్మ గొప్పగాచేసింది. ఆమె ఇంతకుముందు చాలా మంచి పాత్రల్లో మనకు కనిపించింది.



# యష్ రాజ్ ఫిల్మ్స్ 'సయ్యారా'

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి తెరకెక్కించిన చిత్రం సయ్యారా. వైఆర్ఎఫ్ బ్యానర్ నుంచి వచ్చే ప్రేమ కథా చిత్రాలకు ఉండే ఫాలోయింగ్, క్రేజ్ అందరికీ తెలిసిందే. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగానే ఈ సయ్యారా చిత్రాన్ని రూపొందించారు. అహాన్ పాండేను హిందీ చిత్ర పరిశ్రమకు ఈ చిత్రంతోనే హీరోగా పరిచయం చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. టీజర్ విడుదలైనప్పటి నుంచి 2025లో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదరుచూసే రొమాంటిక్ మూవీగా మారింది సైయారా. ఓ వైపు మోహిత్ సూరి, మరోవైపు యష్‌రాజ్ ఫిల్మ్స్ ఇద్దరూ అద్భుతమైన ప్రేమకథలను రూపొందించటంలో సుప్రసిద్ధులు. వీరిద్దరి కలయికలో ఇప్పుడు వస్తున్న ప్రేమకథా చిత్రం సైయారాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. హీరోహీరోయిన్ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. ఈరోజున యష్‌రాజ్‌ఫిల్మ్స్ సయ్యారా మూవీ నుంచి టైటిల్ ట్రాక్‌ను విడుదల చేసింది. ఐదేళ్ల నుంచి ఎంతో జాగ్రత్తగా సేకరించి, శ్రద్ధగా రూపొందించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ ఈ సినిమాలో ఉన్నాయని డైరెక్టర్ మోహిత్ సూరి పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, నాకు ఎంతో దగ్గరైన స్నేహితులకు మాత్రమే తెలిసిన విషయమేమంటే నేను కొత్త మ్యూజిక్ డైరెక్టర్స్, సింగర్స్‌ని కలవటానికి ఇష్టపడుతుంటాను. పుస్తకాలను ఎంతో ఇష్టంగా చదివేవాళ్లు పుస్తకాలను ఎలాగైతే సేకరిస్తారో నేను అలాగే పాటలను, స్వరాలను సేకరిస్తుంటాను. సయ్యారా సినిమా విషయానికి వస్తే నేను ఐదేళ్లుగా సేకరించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ ఈ ఆల్బమ్‌లో ఉన్నాయి. మనసుని తాకేలా, సరికొత్త, ఆహ్లాదకరమైన ఆల్బమ్‌ను సయ్యారా సినిమాతో అందించాలనుకుంటు న్నాను. కొత్తవారితో చేస్తున్న ఈ సినిమాలో పాటలన్నీ.. సరికొత్త రొమాంటిక్ ఆల్బమ్‌ను సిద్ధం చేయాలనుకుని చేసినవే. ఈ పాటలు నా హృదయానికెంతో దగ్గరైనవి. ప్రతీ పాట నాకెంతో ప్రత్యేకమైనది. ప్రమోషన్స్‌లో భాగంగా ముందుగా సయ్యారా టైటిల్ ట్రాక్‌ను విడుదల చేశాం. ఈ పాటలో ప్రేమ, ఆర్ద్రత, ఓ ఆత్మ ఉంటుంది. ఈ పాటతో నేను వెంటనే ప్రేమలో పడ్డాను. సయ్యారా టైటిల్ ట్రాక్‌తో పాటు ఫహీమ్ అబ్దుల్లా, అర్సలాన్ నిజామి అనే ఇద్దరు అత్యంత ప్రతిభావంతమైన భారతీయ సంగీత దర్శకులు, గాయకులను (కాశ్మీర్ నుండి) బాలీవుడ్‌కు పరిచయం చేయబోతున్నాం. ఈ ట్రాక్‌ను ప్రతిభాశాలి తనిష్క్ బాగ్చీ స్వరపరిచారు. ఫహీమ్, అర్సలాన్‌ను పరిచయం చేసినందుకు ఆయనకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇర్షాద్ కామిల్ ఈ పాటకు అందమైన సాహిత్యాన్ని అందించారు. సయ్యారా మొదటి పాటపై పని చేసిన వాళ్లంతా అద్భుతమైన ప్రతిభ కలిగిన కళాకారులు.



# ఖద్దరులో 'టింబక్టు వీవ్స్' మహిళలు !

మల్లెపూవు తెల్లదనం వేడికి ఉపశమనం మనసు మెచ్చే మెత్తదనం..చలివేళ వెచ్చని కవచం పొందూరు ఖద్దరు అనగానే ఈ ఉపమానాలన్నీ గుర్తురావాల్సిందే! రాజసానికీ ప్రతీకే.. అందుకే ఎంతోమంది రాజకీయ నాయకులు, తారల నేస్తంగానూ వెలుగొందింది. శ్రీకాకుళానికే మకుటమైన ఈ నేత ఇప్పుడు అనంతపురంలోనూ సిద్ధమవుతోంది. ఆదరణ కరవైన మహిళలకు ఉపాధినిస్తోంది. కొన్ని దశాబ్దాల క్రితం దేశంలో అందరూ నూలు వదించి దుస్తులను తయారుచేసుకునేవారు. బ్రిటిష్‌వారు అడుగుపెట్టాక వివిధ రకాల వస్త్రాలకు ఆదరణ పెరిగింది. నేటి తరంలో కూడా ఎన్ని రకాల దుస్తులున్నా ఆరోగ్యం, పర్యావరణంపై ప్రేమ లాంటి కారణాలతో సహజ ఖాదీ వస్త్రాల కోసం వెతుకుతోంది. దీన్నే



గమనించింది టింబక్టు కలెక్టివ్' సంస్థ. అనంతపురం జిల్లా చెన్నేకొత్తపల్లి వారి గ్రామాల్లో కుటుంబ సభ్యుల ఆదరణకు నోచుకోని, సమాజంలో హేళనకు గురవుతున్నారు. పూట గడవని స్థితిలో ఉన్న మహిళలను ఎంపిక చేసింది. వారికి 2007 నుంచి నేతలో శిక్షణనిచ్చింది. పూర్తయ్యాక ఆ మహిళలంతా 2011లో టింబక్టు భవానీ చేనేత సంఘంగా ఏర్పడ్డారు. ముడి నూలు, సహజ రంగులు, పర్యావరణహిత సాంకేతికతను అనుసరిస్తూ మగ్గాలపై పత్తి ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. చీరలు, దుప్పట్లు, చొక్కాలు, పంచెలు ఇలా పలు రకాలుగా తయారు చేసి, 'టింబక్టు వీవ్స్' పేరుతో విక్రయిస్తున్నారు. సహజ సిద్ధమైన 'టింబక్టు వీవ్స్' పేరిట విక్రయిస్తున్నారు. సహజ సిద్ధమైన వస్త్రాలతో ఆర్థిక ప్రగతివైపు అడుగులు వేస్తున్నారు. తయారు చేయాల్సిన డిజైన్లపై ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పిస్తున్నారు సంస్థ ప్రతినిధులు. ఆసక్తి ఉన్న మహిళలకు చేర్చుకొని శిక్షణనీ కొనసాగిస్తున్నారు. కావాల్సిన ముడినూలును పొందూరు నుంచి తెప్పిస్తున్నారు. దాన్ని పలు విధాలుగా శుభ్రపరిచి... చెట్లు, ఆకులు, బెరళ్లు, కాయలు, పండ్ల వంటి వాటితో తయారు చేసి రంగులు అద్దుతారు. తరవాత మగ్గంపై వస్త్రాలను నేస్తారు. దుస్తులుగానూ రూపొంది స్తున్నారు. చంటి పిల్లలకోసమూ ప్రత్యేక దుస్తులు, టవళ్లు, దుప్పట్లను తయారుచేస్తున్నారు. వీటిని వివిధ పట్టణాలు, నగరాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి సంఘ మహిళల విక్రయిస్తున్నారు. ముడినూలు దిగుమతి నుంచి వస్త్రాలు విక్రయించడం వరకు అన్నీ వీళ్లే చూసుకుంటారు. గతంలో వ్యవసాయ పనులకు వెళ్లేదాన్ని. కుటుంబమంతా కష్టపడినా పూట గడిచేది కాదు. తెలిసినవాళ్ల ద్వారా 2017లో చేనేత సంఘంలో చేరాను. పని నేర్పడమే కాదు, ఆత్మస్థైర్యాన్నీ అందించారు టింబక్టు ప్రతినిధులు. ఇప్పుడు పిల్లలను చక్కగా చదివించుకుంటున్నా. మహిళలం అంతా సంఘటితంగా సాగడం గొప్పగా అనిపిస్తుంది అని చెబుతారు రాజేశ్వరి. మరో సభ్యురాలు చంద్రకళ... 'కూలీ పనులకు వెళ్లేదాన్ని. పనులు లభించని రోజుల్లో కుటుంబ పోషణ కష్టమయ్యేది. ఇప్పుడు నేత పనితో నెలకు రూ.13500 వేతనం అందుకుంటున్నా. వస్త్రాల తయారీ మాత్రమే కాదు, మధ్యవర్తులు లేకుండా మేమే మార్కెటింగ్ చేసుకుంటున్నాం. ఇక్కడ అందరం సమానమే. భేదాభిప్రాయాలకు చోటివ్వం అంటారు.

# ప్రధాని మెచ్చిన రిషిక



**గ్రామీణ నేపథ్యం... మధ్యతరగతి కుటుంబం... గోగాడ రిషిక కలలకు ఇవేమీ అడ్డంకులు కాలేదు. కళల్లో రాణించాలంటే పట్టుదల, అమ్మ చెప్పిన మాటలే ఆమెకిప్పుడు. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టాయి. ప్రధాని మోదీ ప్రసంగాలు అందుకునేలా చేశాయి. తాజాగా ముంబయిలో జరిగిన అంతరంగ ఉత్సవాల్లో వేలమందితో పోటీపడి బంగారు పతకాన్ని గెలుచుకున్న రిషిక అంతరంగమిది.**

మాది విజయనగరం దగ్గర ఎస్.కోట. ప్రస్తుతం విశాఖలోని కేంద్రీయ విద్యాలయంలో 12వ తరగతి చదువుతోంది. నాన్న అప్పారావు ప్రైవేటు కళాశాలలో గుమాస్తాగా పనిచేస్తున్నారు. అమ్మ బి. రామలక్ష్మి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్. ఇంట్లో ఎవరికీ సంగీతం, నాట్య రంగంతో సంబంధం లేదు. కానీ నాకు డాన్స్ అంటే ఇష్టం. దాన్ని గుర్తించి అమ్మే నాకు శిక్షణ ఇప్పించింది. తన ప్రోత్సాహంతోనే ఎనిమిదేళ్ల వయసు నుంచి కూచిపూడి నేర్చుకుంటున్నా. మొదట్లో రోజూ శిక్షణ తీసుకునేదాన్ని. కానీ ఇప్పుడు చదువునీ, నృత్యాన్నీ సమన్వయంతో వారానికి నాలుగు సాయంత్రాలు దీనికి కేటాయిస్తున్నా. ఇది నాకు వ్యాపకం మాత్రమే కాదు.. ఒత్తిడికి మంత్రం కూడా. అవకాశం అలా.. విశాఖ క్లస్టర్ స్థాయిలో జరిగిన పోటీల్లో విజయం సాధించింది. తర్వాత హైదరాబాద్‌లో రీజియన్ లెవెల్లో



పాల్గొన్నా... జాతీయ స్థాయికి ఎంపికయ్యా. ఢిల్లీ కళా ఉత్సవాల్లో పాల్గొని బంగారు. పతకం సాధించాను. దీనితో దేశ రాజధానిలో గుర్తింపు లభించింది. దీని ద్వారానే విద్యార్థులతో ప్రధాని మోదీ ముఖాముఖి నిర్వహించే 'పరీక్షా పై చర్చా' కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కింది. అందులో నా ప్రత్యేక నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అక్కడ ప్రధాని మోదీ బాగా చేశావు అని ప్రశంసించడం మరచిపోలేను. చదువు కుంటూ, నృత్యరీతులపై అధ్యయనం చేయడమే నా లక్ష్యం. బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి జాతీయ పోటీల్లో నృత్య ప్రయాగ్ అవార్డు సాధించా. మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ ఆధ్వర్యంలో 2023లో రూట్స్ టు రూట్స్ సాంస్కృతిక నృత్య విభాగంలో రెండో స్థానంలో నిలిచా. 2019లో ఆల్ ఇండియా ఇంటర్ స్కూల్ పోటీల్లో ప్రతిభా అవార్డును గెలుచుకున్నా.


ఫ్యాషన్ ఫ్యాషన్

# కెంపుల అందం కొత్తగా..









అమ్మమ్మల కాలంలో ఓ వెలుగు వెలిగిన కెంపులు, తెల్ల రాళ్ల నగలు గుర్తున్నాయా? నిన్న మొన్నటి వరకూ వీటిని ఓల్డ్ ఫ్యాషన్ అని చిన్న చూపు చూశాం. కానీ, కాలంతోపాటు అభిరుచులూ మారిపోతాయి కదా! అలా కాలచక్రం గిర్రున తిరిగొచ్చింది. ఇప్పుడు మళ్లీ వీటి హవా మొదలైంది. ముఖ్యంగా ఇవి జత కట్టి మరీ చూపరులను కట్టిపడేస్తున్నాయి. అందుకే, ఇటు సంప్రదాయ వేడుకలైనా, అటు ఫ్యూజన్ పార్టీలైనా రూబీవైట్ స్టోన్స్ చేసిన కాంబినేషన్‌కే మా ఓటు అంటోంది యువతరం. సింపుల్ చోకర్‌లు, గాజులు మొదలగునవి... కళాత్మకంగా తీర్చిదిద్దిన పూలు, లతలతో డిజైన్ చేసిన నెక్లెస్‌లు, ఉంగరాలు, హారాలు ఒకటేమిటి అన్నింటా వీటిపై చేయి. మరి ఇంకెందుకాలస్యం... వీటిని ఎంచుకుని ధరించి మురిసిపోవడమే తరువాయి.
బాగా ఉన్నాయి కదూ!













# బద్ధకాన్ని తగ్గించే ఆసనం

**అశ్వం అంటే గుర్రం.. సంచలం అంటే కదలడం. ఈ ఆసనం** వేయడం వల్ల తొడల నుంచి ఛాతీ భాగం వరకు శరీరం దృఢత్వాన్ని సంతరించుకుంటుంది. మెదడూ చురుగ్గా మారుతుంది. ఇందుకోసం..నిటారుగా నిలబడి శరీరాన్ని ముందుకు వంచాలి. రెండు చేతులను పాదాలకు ఇరువైపులా ఆనిస్తూ.. కుడికాలిని వీలైనంత వెనకకు చాపి, నేలపై ఆనించాలి. ఎడమమోకాలిని మాత్రం ఫొటోలో చూపిన విధంగా చేతులకు సమాంతరంగా ఉంచాలి. శరీర బరువు రెండు చేతులూ, కుడికాలిపై సమానంగా పడేలా చూసుకోవాలి. చివరిగా తలను కొంతపైకి ఎత్తి వెనకకు వాల్చి నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ, కంటి చూపును రెండు కనుబొమల మధ్య



నిలిపి ఉంచాలి. ఈ భంగిమలో ఇరవై సెకన్లపాటు ఉండాలి. మకరాసనంలో కాసేపు విశ్రాంతి తీసుకుని, మరోవైపు ప్రయత్నించాలి. చివరిగా శవాసనంలో విశ్రాంతి తీసుకోవాలి. బద్ధకం, అలసట, నీరసం వంటివి దూరం అవుతాయి. సయాటికా, నెలసరి సమస్యలు, ఉన్నవారికి ఈ ఆసనం బాగా పనిచేస్తుంది. వాతపు నొప్పులను దూరం చేస్తుంది. మోకాళ్ల సర్జరీలూ, మెడకు గాయాలైనవారు, ప్రెగ్నెన్సీ సమయంలోనూ ఈ ఆసనానికి దూరంగా ఉండాలి. దీంతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఆకుకూరలు, కాయగూరలను ఎక్కువ తీసుకోవాలి. చిలగడదుంప, డ్రైఫ్రూట్స్, నట్స్.. వంట వాటిలో ఇవి ఎక్కువ ఉంటాయి. చల్లటి ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలి.

## చెలి చిట్కా

✦ **వేపపూత బెల్లం కొంచెం ఉప్పు కారం వేసి కొద్దిగా నీరు కలిపినూరండి పచ్చడిలా ఆహారములో తింటే కడుపులో క్రిములో పోవడమేకాక జీర్ణశక్తిని కలిగించి ఆకలిని పుట్టిస్తుంది.**

✦ **అన్నం మెత్తబడినపుడు కొద్దిగా క్యారెట్‌కోరు వేయండి. పొడిపొడిగా ఉంటుంది.**

# వ్యాధినిరోధక శక్తినిచ్చే బెల్లం !

**శీతలంలో బెల్లానికి మించిన దివ్యౌషధం మరొకటి ఉండదేమో! వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉండే ఈ కాలంలో బెల్లం వ్యాధులు రాకుండా అడ్డుకుంటుంది. శ్వాసకోశ ఇబ్బందులు రాకుండా ఉండేందుకూ ఉపకరిస్తుంది.**



★ బెల్లం శరీరంలోని వ్యర్థాలను బయటకు నెట్టేస్తుంది. కాలేయంపై భారం పడకుండా చేస్తుంది. అందుకే భోజనం తర్వాత ఒక చిన్నబెల్లం ముక్క తింటే మంచిదనేది. ★ జలుబు దగ్గువంటివి చికాకు పెట్టే రోజులివి. ఆ సమస్య నుంచి ఉపశమన పొందాలంటే టిలో పంచదారకు బదులు బెల్లాన్ని వాడి చూడండి.


★ బెల్లానికి రక్తాన్ని శుద్ధి చేసే గుణం ఉంది. రోజూ ఓ చిన్నముక్క తింటే రక్తంలోని దోషాలు తొలగిపోతాయి. బిపిని అదుపులో ఉంచుతుంది.

★ దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తహీనతను తగ్గించి, ఇన్‌ఫెక్షన్లను దరిచేరకుండా చూస్తాయి. కీళ్లనొప్పులు రాకుండా ఉంటాయి. ★ ఫ్యాక్టరీలు, కాలుషియం ఎక్కువగా ఉండే చోట్ల పనిచేసేవాళ్లు బెల్లాన్ని తింటే ఊపిరితిత్తుల్లో ఉన్న వ్యర్థాలు బయటకు పోయి శరీరానికి మేలు జరుగుతుంది.

★ నెలసరి రోజుల్లో తీవ్రమైన కడుపునొప్పితో బాధపడేవారు రోజూ బెల్లం తింటే నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది.

# సాయిని దర్శించగా..


ఆధ్యాత్మికం



గణపతి **డోంఢ్ కదం కుటుంబంలో** సహా నాసిక్‌నుండి మన్మాడ్ పోతున్నాడు షిరిడీలో సాయిని దర్శించాలని. ఆ రైలు పెట్టెలో వీరు తప్ప మరెవ్వరూ లేరు. అడవి గుండా పోతోంది రైలు. భిల్లులు ఒకరి తరువాత ఒకరు పరుగెత్తిరైలు ఎక్కారు ప్రయాణికులను దోచుకోవటానికి వారు దొంగలని ఆ కుటుంబానికి తెలియదు. గణపతి భక్త మార్గ ప్రదీప్‌ను పెద్దగా చదువుతున్నాడు, భజనలు కూడా చేయసాగాడు, వచ్చిన వారు కూడా భజనలో పాలుపంచుకుంటారని. అయిదు నిమిషాలు గడిచాయి. ఆ భిల్లులు అందరూ ఒకరి తర్వాత ఒకరు ఎవరో తరుముతున్నట్లు రైలు దిగి పారిపోయారు. ఏమి జరిగిందో గణపతికి అర్థంకాక వెనుతిరిగి చూడగా ఒక ఫకీరు గంభీరంగా కూర్చుని ఉన్నాడు. ఎక్కేముందులేని ఫకీరు ఇప్పుడు ఎలా వచ్చినట్లు? అని ఆరశ్చర్యపోయాడు. మరలా చూడగా ఫకీరు అక్కడలేదు. ఇదంతా కల కాదు కదా? అని ఆశ్చర్యపోయాడు గణపతి. షిరిడీ చేరి సాయిని దర్శించగా సాయి క్షేమంగా ప్రయాణించారా? అని అడిగాడు. అప్పుడు అవగతమైంది గణపతికి సాయియే ఆ ఫకీరుని. ఇది సాయి మహా సమాధికి పూర్వం జరిగిన లీలఅహమ్మదాబాద్ నివాసి రతి చిమన్‌లాల్‌కు మే 22, 1948న జరిగిన సంఘటన. ఆయన ఇంకా మరి కొంతమంది స్నేహితులతో అహమ్మదాబాద్ పోవటానికి రైలు ఎక్కారు పేకాడుతూ మాట్లాడుకుంటున్నారు. రైలు నిజాం ప్రాంతం దాటింది. గుల్బర్గా చేరింది. రతిలాల్ మెదడులో ఆందోళన మొదలైంది. భారత దేశమంతా విభజన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆ ప్రదేశమంతా తీవ్రవాద కార్యకలాపాలకు కేంద్రం. తోటి వారితో ఏదో ప్రమాదం జరగబోతోందని చెప్పాడు. అందరూ నవ్వారు.కాని రతిలాల్ సాయి నామ సమస్మరణ ప్రారంభించాడు. అరగంట గడచింది. రైలు గాణుగాపూర్ చేరింది. సాయుధులైన గుంపు ప్రయాణికులను దోచుకోవటం ప్రారంభించింది. రతీలాల్ మాత్రం సాయి నామ స్మరణ ఆపకుండా చేయసాగాడు. ఎక్కడి నుండో ఒక పఠాన్ వచ్చి రతిలాల్ పెట్టే ముందు నిలబడ్డాడు. దోపిడీదారులెవరు అతనితో తలపడ లేదు. రైలు కదలి షోలాపూర్ చేరింది. రతీలాల్ ఉన్న కంపార్టుమెంటు తప్ప మిగిలిన కంపార్టుమెంట్లలోని వారు ఫిర్యాదు చేశారు దోపిడీ గురించి. ఇక ఆ పఠాన్ ఎవరు? ఇంకెవరు సాయియే! అనే మాట కేవలం రతిలాల్‌దే కాదు, వారందరిది కూడా! సాయి ప్రయాణములలో కూడా మనను కాపాడు గాక !

- యం.పి.సాయినాథ్

# వ్యథ దృక్పథం మార్చుకోండి



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న** : నా వయస్సు 45 సంవత్సరాలు. నిత్యం నాలో ప్రతికూల భావాలు చెలరేగుతుంటాయి. మా బంధువులు అందరికంటే మాకు ఆస్తి పాస్తులు ఆధాయం తక్కువ. మా వారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నప్పటికి వచ్చే జీతం ఖర్చులకే చాలడం లేదు. మాకు ఇద్దరు అమ్మాయిలు పెద్దమ్మాయి బి.టెక్, చిన్నమ్మాయి ఇంటర్ చదువుతున్నది. ఇప్పటి వరకు వారికోసం పదిగ్రాముల బంగారం కూడ కొనలేదు. భవిష్యత్తులో వారికి మంచి సంబంధాలు చూసిపెళ్ళి చేయడం కూడ కష్టమే. నేను డిగ్రీ వరకు చదివినా ఉద్యోగం చేయకుండా గృహిణిగా మిగిలిపోయాను. మా కాలనీలో కొందరు మహిళలు ఒంటి నిండా నగలు ధరించి పెళ్ళిళ్ళు పేరంటాళ్లకు వస్తుంటారు. అలాంటి సమయంలో కొంత బాధకలుగుతుంది. నేను దురదృష్టవంతురాలినని బాధ కలుగుతుంది. సంపాదన చేతకాని నా భర్త మీద కోపం వస్తుంది. ఇలా ఆలోచించడం తప్పని అనిపించినా ఆపుకోలేక పోతున్నాను. యోగ, ధ్యానం సాధన చేసే ఇలాంటి ఆలోచనలు తగ్గిపోతాయని నా స్నేహితురాలు ఒకామె చెప్పారు. దీనితో గత పదిహేను రోజులుగా ఒక యోగ కేంద్రంలో ఆసనాలు సాధన చేస్తున్నాను. దీనివల్ల రాత్రుల్లో ముందుకంటే బాగా నిద్రపడుతున్నది. మానసిక ఆందోళన, ఒత్తిడికూడా తగ్గింది. అయితే ఆలోచనలు మాత్రం అలాగే ఉన్నాయి. దీనితో తగిన ఆందోళన, ఒత్తిడి మళ్లీ పెరుగుతున్నది. ధ్యానం చేసే సమయంలో ఆలోచనలు నియంత్రించుకోమని గురువు చెప్పారు. అయినా కళ్ళు మూసుకున్నప్పటికి ప్రతికూల భావాలు మనసులో మెదలుతున్నాయి. విసుగు, చిరాకు కోపం అలాగే ఉంది. మరొక స్నేహితురాలి సలహాతో డాక్టరును కలసి పరీక్షలు చేయించాను. రక్తపోటు మధుమేహం బార్డర్‌లో ఉందని చెప్పారు. అనవసర ఆలోచనలు తగ్గించుకుని, యోగ, ధ్యానం సాధన చేయమని సలహా ఇచ్చారు. ఇంకొద్ది రోజులు చూసి మార్పు రాకపోతే సైకియాట్రిస్టును కలసి మందులు వాడమని చెప్పారు. ఈ దశలో నాలో కలిగే ప్రతికూల భావాలు తగ్గించుకునే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, విశాఖపట్నం.**



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. ప్రతికూల ఆలోచనలు భయం, ఆందోళన, ఒత్తిడికి కారణంగా పరిణమిస్తాయి. ప్రతికూల భావాలకు దృక్పథంలో లోపం కారణం అనవచ్చు. ఆశలు, ఆకాంక్షలు, లక్ష్యాలు, ఆలోచనలు, ప్రవర్తన లాంటి పలు అంశాలకు దృక్పధమే మూలం. పెంపకం, పెరిగిన వాతావరణం, జ్ఞానం, అనుభవం, హార్మోన్లు తదితర అంశాలు దృక్పధాన్ని ప్రభావితం చేస్తుంటాయి. మనం ఎంత వద్దనుకున్నా, కాదనుకున్నా పరిసరాలు, హార్మోన్లు మన మనసుపై స్వారీ చేస్తాయి. మనకు ప్రతికూల పరిస్థితులు ఎదురుకాగానే ఒత్తిడి కలిగించే హార్మోన్లు విడుదల అవుతాయి. దీనితో శారీరక మానసిక స్థితిలో మార్పులు వస్తాయి. అయితే నడక, వ్యాయామాలు, యోగ, ధ్యానం వల్ల ఉపశమనం కలుగుతుంది. అయితే పరిస్థితులను బట్టి మళ్లీ సమస్య మొదలవుతుంది.

పొంగుతున్న పాలపై కొన్ని నీళ్ల చిలకరిస్తే పొంగు తగ్గుతుంది. కద్ది సేపటికి క్రింద ఉన్న మంటవల్ల మళ్లీ పాలు పొంగుతాయి. మంట తగ్గించినా, మంట ఆర్పేసిన పాలు పొంగవు. యోగ, ధ్యానం, వ్యాయామాలు పొంగే పాలపై నీళ్ళు చల్లినట్టుగా భావించాలి. అయితే దృక్పథం మార్చుకుని, వివేకం పెంచుకోవడం ద్వారా మంట ఆర్పేసినట్టు అవుతుంది. కాబట్టి ముందు మీరు వాస్తవికంగా మీ సమస్యలను విశ్లేషించండి. సామాజిక దృష్టికోణంతో పరిశీలించండి. ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించండి. సానుకూల పరిస్థితులను సృష్టించుకోండి మొత్తంగా దృక్పధం మార్చుకుంటే ప్రతికూల ఆలోచనలు అగ్గిపోతాయి.

## మహిళల హాకీ టోర్నీలో..
# భారత్ విక్టరీ
### ఉరుగ్వేపై 1-3తో గెలుపు



**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల నాలుగు దేశాల హాకీ టోర్నమెంట్‌లో భారత్ జట్టు ఘన విజయం సాధించింది. తమ ఐదవ మ్యాచ్‌లో 2-2తో డ్రాగా ముగిసిన తర్వాత, నిర్ణీత సమయంలో ఉరుగ్వేపై షూటౌట్‌లో భారత్ 3-1 తేడాతో విజయం సాధించింది. అర్జెంటీనాలోని రోసారియోలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో వైస్ కెప్టెన్ హినా (10వ నిముషం) మరియు లాల్రిన్‌పుయి (24వ నిముషం) మ్యాచ్ ప్రారంభంలోనే భారత్‌ను నియంత్రణలోకి తెచ్చారు, గీతా, కనికా, లాల్తాంట్లుగి షూటౌట్‌లో తమ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విజయాన్ని ఖాయం చేశారు. 10వ నిమిషంలో హినా గోల్ చేయడంతో భారత్ బలమైన ఆరంభాన్ని అందించింది. ఆ తర్వాత 24వ నిమిషంలో లాల్రిన్‌పుయి ఆధిక్యాన్ని రెట్టింపు చేసి హాఫ్ టైం ముగిసే సమయానికి భారతదేశానికి 2-0 ఆధిక్యాన్ని అందించింది. అయితే, చివరి క్వార్టర్‌లో ఉరుగ్వే తిరిగి పుంజుకుంది. 54వ నిమిషంలో ఇనెస్ డి పొసాడాస్ ఒక గోల్ కొట్టింది. మూడు నిమిషాల తర్వాత మిలాగ్రోస్ సీగల్ గోల్ చేసి స్కోరును 22తో సమం చేసింది. షూటౌట్‌లో, గీత, కనికా మరియు లాల్తాంట్లుగి వరుసగా మూడు గోల్స్ చేయడంతో భారత్ విజయపథకంలో నడిచింది. ఉరుగ్వే కేవలం ఒక గోల్ గోల్స్‌కు పరిమితం అయింది. ఇక ఆదివారం జరిగే మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు ఆతిథ్య అర్జెంటీనాతో తలపడనుంది.

# సెమీఫైనల్స్‌కు స్వియాటెక్
### ఎలినాపై 6-1, 7-5 తేడాతో గెలుపు




**న్యూఢిల్లీ:** ప్రపంచ ఐదవ నంబర్ ర్యాంకర్, పోలెండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్ వరుసగా నాలుగోసారి రోలాండ్ గారోస్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. 2020 తర్వాత తొలిసారి క్లే టైటిల్ లేకుండా రోలాండ్ గారోస్‌లోకి అడుగుపెట్టినప్పటికీ స్వియాటెక్ ఇప్పుడు ఐదవ ఫ్రెంచ్ ఓపెన్ కిరీటానికి రెండు విజయాల దూరంలో ఉంది. దీంతో పారిస్‌లో తన విజయ పరంపరను 26వ మ్యాచ్‌కు విస్తరించింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఉక్రెయిన్‌కు చెందిన ఎలినా స్విటోలినాను 6-1, 7-5 తేడాతో క్వార్టర్ ఫైనల్ పోరులో అద్భుతమైన ఆటతో ఓడించింది. ఈ విజయంతో ఫ్రెంచ్ ఓపెన్‌లో వరుసగా 25 కంటే ఎక్కువ సింగిల్స్ విజయాలు సాధించిన ఐదవ క్రీడాకారిణిగా స్వియాటెక్ నిలిచింది. మొదటి సెట్‌లో స్విటోలినాకు 3 బ్రేక్ పాయింట్లు ఉన్నప్పటికీ స్వియాటెక్ వెనక్కి తగ్గింది. రెండో సెట్‌లో మాత్రం పూర్తిగా భిన్నమైన పోరాటం చేసింది. ఈ సీజన్‌లో 16 విజయాలతో రూయెన్, మాడ్రిడ్, రోమ్‌లలో క్లే కోర్ట్ మ్యాచ్ విన్ లీడర్‌గా మ్యాచ్‌లోకి ప్రవేశించిన ఉక్రెనియన్ స్విటోలినా స్వియాటెక్‌ను చివరి వరకూ తీసుకెళ్లింది. ఆమె 3-1తో ఆధిక్యంలో కొనసాగింది. రెండవ సెట్‌ను 5-4తో కైవసం చేసుకుని రెండు పాయింట్లు సాధించింది. కానీ గేర్ మార్చిన స్వియాటెక్ రెండవ సర్వ్‌ను క్రాస్‌కోర్ట్ ఫోర్ హ్యాండ్ రిటర్న్‌తో 6-5తో బ్రేక్ చేసింది. కొన్ని క్షణాల తర్వాత మ్యాచ్ తన రాకెట్‌పై ఉండగా, ఆమె వరుసగా రెండు ఏస్‌లను సంధించి మ్యాచ్‌లో రెండవ, మూడవ టర్న్‌లో 1 గంట 41 నిముషాల్లో పోటీని ముగించింది. ఆమె బలీయమైన ప్రత్యర్థిని ఎదుర్కోనుంది. ప్రస్తుత ప్రపంచ నెంబర్ 1 అరినా సబలెంకాతో స్వియాటెక్ తలపడనుంది.

## ఇండోనేసియా ఓపెన్‌లో
# సతీష్-ఆద్య జోడీపై భారత్ ఆశలు
### రోహన్-రుత్విక, ఆశిత్-అమృత, కపిల-తనీషా ఓటమి

**న్యూఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సతీష్ కుమార్ కరుణాకరన్-ఆద్య వరియత్ జోడీ మినహా మిగిలిన భారత్ జట్లన్నీ నిష్క్రమించాయి. దీంతో మిక్స్‌డ్ డబుల్స్‌లో కరుణాకరన్-వరియత్ జోడీ భారత్ ఆశలను సజీవంగా ఉంచింది. బుధవారం జరిగిన ఈ ఈవెంట్‌లో ఇతర భారతీయ జంటలు తదుపరి రౌండ్‌కు చేరుకోలేకపోయారు. ఇండోనేషియా ఓపెన్




సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్ జంట సతీష్ కుమార్ కరుణాకరన్-ఆద్య వరియత్ మిక్స్‌డ్ డబుల్స్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది, అయితే ప్రారంభ ఓటములతో డ్రాలో ఉన్న ఇతర భారత జంటలన్నీ నిష్క్రమించాయి. 45 నిమిషాల పాటు జరిగిన కఠినమైన తొలి రౌండ్ పోటీలో సతీష్ మరియు వరియత్ 15-21, 21-16, 21-17 తేడాతో చైనీస్ తైపీకి చెందిన యే హాంగ్‌వీ మరియు నికోల్ గొంజాలెస్ చాన్‌ను ఓడించారు. కానీ ఈ ఈవెంట్‌లో ఇతర భారత జంటలు తదుపరి రౌండ్‌కు చేరుకోకపోయాయి. అదేవిధంగా మరో భారత్ ద్వయం రోహన్ కపూర్-గద్దె రుత్విక శివాని 14-21, 9-21 తేడాతో జపాన్ జోడీ యుచి షిమోగామి-సయాకా హోబారా చేతిలో ఓడిపోయారు. ఇక డెన్మార్క్‌కు చెందిన మ్యాడ్స్ వెస్టర్‌గార్డ్-క్రిస్టీన్ బుష్‌ల చేతిలో 15-21, 9-21తో భారత్ జంట ఆశిత్ సూర్య, అమృత ప్రముతేష్‌లు ఓడిపోయారు. అలాగే ఇంకో భారత్ ద్వయం ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో కూడా అదే విధిని ఎదుర్కోవలసి వచ్చింది, వారు మలేషియాకు చెందిన రెండవ సీడ్ టాంగ్ జీ చెన్-ఈ వీ తోహ్ చేతిలో 11-21, 21-16, 14-21 తేడాతో ఓడిపోయారు.



## ఐపిఎల్
# హీరోస్
### ఆరెంజ్ క్యాప్ విజేతగా సుదర్శన్
### పర్పుల్ క్యాప్ దక్కించుకున్న ప్రసిద్ధ్
### చెన్నై సూపర్ కింగ్స్‌కు ఫెయిర్ ప్లే అవార్డు

**న్యూఢిల్లీ:** ఐపీఎల్-2025 సీజన్ అద్భుతంగా ముగిసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. ఈ సీజన్‌లో వ్యక్తిగత ప్రదర్శనలతో మెరిసిన పలువురు ఆటగాళ్లకు, అలాగే కొన్ని జట్లకు అవార్డులు లభించాయి. అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, అత్యధిక వికెట్లు తీసిన బౌలర్, అలాగే అత్యంత విలువైన ఆటగాడు, ఎమర్జింగ్ ప్లేయర్ వంటి వివిధ అవార్డులను పలువురు ఆటగాళ్లు, టీమ్‌లు దక్కించుకున్నాయి. గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడిన సాయి సుదర్శన్, ఈ సీజన్‌లో తొలిసారి ఆరెంజ్ క్యాప్ విజేతగా నిలిచాడు. అతను 15 ఇన్నింగ్స్‌లలో 759 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ తొలిసారిగా పర్పుల్ క్యాప్ విజేత అయ్యాడు. ఈ సీజన్ లో అత్యధికంగా 25 వికెట్లు పడగొట్టాడు. గుజరాత్ టైటాన్స్‌కు చెందిన సాయి సుదర్శన్ ఎమర్జింగ్ ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. ఈ సీజన్‌లో అతను అత్యధిక పరుగులు సాధించాడు. అత్యధిక ఫోర్లు కొట్టాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఫెయిర్ ప్లే అవార్డును గెలుచుకుంది. ఈ సీజన్‌లో ఈ జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచినప్పటికీ, ఫెయిర్‌గా ఆడటంలో ముందంజలో ఉంది. ముంబై ఇండియన్స్‌కు చెందిన సూర్యకుమార్ యాదవ్ అత్యంత విలువైన ఆటగాడిగా నిలిచాడు.
అతను 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు చేశాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన వైభవ్ సూర్యవంశీ సూపర్ స్ట్రైకర్‌గా ఎంపికై అవార్డును గెలుచుకున్నాడు ఈ బ్యాట్స్‌మన్ 206.55 స్ట్రైక్ రేట్‌తో 252 పరుగులు చేశాడు. కేవలం 14 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన వైభవ్, గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లో సెంచరీ చేసి చరిత్ర సృష్టించాడు. అతని స్ట్రైక్ రేటు 207గా నమోదైంది. ఈ అవార్డుతో పాటు అతనికి ఒక కారు కూడా బహుమతిగా లభించింది. గుజరాత్ టైటాన్స్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అత్యధిక డాట్ బాల్స్ వేసిన ఘనతను పొందాడు. ఈ సీజన్‌లో అతను 15 మ్యాచ్‌ల్లో 151 డాట్ బాల్స్ వేశాడు. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడిన నికోలస్ పూరన్, అత్యధిక సిక్సర్లు కొట్టినందుకు అవార్డును అందుకున్నాడు. ఈ సీజన్‌లో అతను 40 సిక్సర్లు కొట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన కమిందు మెండిస్ అత్యుత్తమ క్యాచ్‌గా అవార్డును అందుకున్నాడు. అతనుచెన్నై సూపర్ కింగ్స్‌కు చెందిన డెవాల్డ్ బ్రెవిస్ క్యాచ్‌ను ఒంటి చేత్తో పట్టుకున్నాడు. ఈ ఐపీఎల్-2025లో అత్యధిక ఫోర్లు బాదిన ఆటగాడిగా సాయి సుదర్శన్ అవార్డును అందుకున్నాడు. ఈ సీజన్‌లో అతను 88ఫోర్లు బాదాడు. ఈసీజన్‌లో అత్యధిక ఫాంటసీ పాయింట్లు సేకరించినందుకు అవార్డును కూడా అందుకున్నాడు.

# నార్వే చెస్‌లో గుకేష్ ఓటమి
### మహిళల్లో ఆధిక్యంలో హంపి




**న్యూఢిల్లీ:** నార్వే చెస్-2025 టోర్నమెంట్‌లో అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ హికారు నకమురా ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ క్లాసికల్ విజయాల పరంపరను బద్దలు కొట్టాడు. మహిళల విభాగంలో కోనేరు హంపి ఏకైక ఆధిక్యంలో ఉంది. నార్వేలో బుధవారం జరిగిన టోర్నీలో గుకేష్‌ను ఓడించి 3 పాయింట్లు సాధించాడు. మాజీ నార్వే చెస్ ఛాంపియన్ నకమురా తన ప్రత్యర్థిపై విజయాన్ని సాధించాడు. దీంతో భారత ఆటగాడి చేతిలో రౌండ్ 3లో ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నాడు. టోర్నమెంట్‌లో నిరాశాజనకమైన ప్రారంభం తర్వాత తిరిగి తన ఉత్సాహాన్ని పొందిన గుకేష్, వరుసగా 6 మరియు 7 రౌండ్లలో ప్రపంచ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సెన్ మరియు ఎరిగైసిలను ఓడించాడు. అయితే ఈ సారి మాత్రం ఇంకా రెండు రౌండ్లు మిగిలి ఉండగా, గుకేష్ 11.5 పాయింట్లతో నకమురాతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికన్ గ్రాండ్ మాస్టర్ కరువానా, ఎరిగైసి చేతిలో ఓడిపోయినప్పటికీ, 12.5 పాయింట్లతో ఆధిక్యంలో ఉన్నాడు. ఆర్మగెడాన్ టైబ్రేక్‌లో చైనాకు చెందిన వీయి చేతిలో ఓడిపోయిన కార్ల్‌సెన్ 12 పాయింట్లతో రెండవ స్థానంలో ఉండగా, ఎరిగైసి 10.5 పాయింట్లతో ఐదవ స్థానంలో ఉన్నాడు. మరోపక్క కోనేరు హంపి రెండు రౌండ్లు మిగిలి ఉండగానే ఆధిక్యాన్ని పొందింది. స్పానిష్ ఇంటర్నేషనల్ మాస్టర్ సారా ఖాడెమ్‌ను ఓడించింది. దీంతో హంపి 13.5 పాయింట్లతో, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ చైనాకు చెందిన జు వెంజున్ కంటే ఒక పాయింట్ ముందంజలో ఉంది. ఇక జు యొక్క ఆరు మ్యాచ్‌ల విజయాల పరంపరను ఆర్మగెడాన్ టైబ్రేక్‌లో 9.5 పాయింట్లతో ఐదవ స్థానంలో ఉన్న ఆర్. వైశాలి బద్దలు కొట్టింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## వాణిజ్యం



**ముంబై, జూన్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల మధ్య ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు రోజంతా లాభాల్లోనే ట్రేడయ్యాయి. దీంతో వరుసగా మూడురోజులు నష్టాల్లో ముగి సిన సూచీలకు బుధవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 80,777.65 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఓ మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచి ఇంట్రాడేలో 80,705.18 81,087.29 మధ్య కదలాడింది. ప్రధాన షేర్లలో కొనుగోళ్లతో రాణించిన సూచి చివరకు 260 పాయింట్ల లాభంతో 80,998 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 24,644.25 వద్ద గరిష్ఠాన్ని తాకిన నిఫ్టీ చివరకు 77 పాయింట్ల లాభంతో 24,620.20 వద్ద ముగిసింది. ఎటర్నల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా స్టీల్, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. బజాజ్‌ఫిన్ సర్వ్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, టైటాన్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎస్‌బీఐ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.93 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 3,387 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రధాన బోర్డు నుంచి వచ్చిన స్కోడా ట్యూబ్స్ ఐపీఓకు షేర్లు నేడు స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర 140 కాగా ఆ ధర వద్దే షేర్లు లిస్ట్ అయ్యాయి. ఇంట్రాడేలో 5 శాతం షేర్లు రాణించాయి. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఈలో కంపెనీషేర్లు 5శాతం లాభంతో రూ.147 వద్ద ముగిశాయి. ఎస్ఎంఈ విభాగం నుంచి వచ్చిన నెప్ట్యూన్ పెట్రో కెమికల్ షేర్లు దలాల్‌స్ట్రీట్‌లో లిస్ట్‌అయ్యాయి. ఎన్ఎస్ఈలో 9 శాతం ప్రీమియంతో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఎంట్రీ ఇచ్చా యి. ఇష్యూ ధర రూ.122 కాగా ఎన్ఎస్ఈలో రూ.132.75 వద్దట్రేడింగ్ మొదలు పెట్టాయి. ఇంట్రాడేలో రాణించిన షేర్లు మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఈ లో 14శాతం లాభం తో రూ.139 వద్ద ముగి శాయి.

## సరిహద్దు దేశాలకు ఎఫ్‌డిఐలో ఎలాంటి మార్పుల్లేవ్!

**న్యూఢిల్లీ, జూన్ 4:** భారత్‌తో సరిహద్దులు పంచుకుంటున్న దేశాలకు సంబంధించి విదేశీ ప్రత్యేక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) కేంద్ర ప్రభుత్వం మరో సారి స్పష్టతనిచ్చింది. ఈ పెట్టుబడులకు సంబంధించి ప్రస్తుతం అనుసరిస్తున్న విధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని సంబంధిత అధికారిక వర్గాలు వెల్లడించాయి. చైనా నుంచి ఎఫ్‌డీఐ దరఖాస్తులను ఎలాంటి పరిశీలన లేకుండానే అనుమతిస్తున్నారంటూ వార్తలు వస్తోన్న వేళ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఈ మేరకు స్పందించాయి. భారత్‌తో భూ సరిహద్దు పంచుకుంటున్న దేశాల నుంచి పెట్టుబడులకు సంబంధించి 2020లో కేంద్రం ఓ నోట్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం.. ఆయా దేశాల పెట్టుబడిదారులు ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతే పెట్టుబడులు పెట్టేలా షరతు విధించింది. భారత్‌తో భూ సరిహద్దు పంచుకుంటున్న చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్, మయన్మార్, ఆఫ్ఘనిస్థాన్‌లకు సమానంగా వర్తిస్తుందని నోట్‌లో పేర్కొంది. ఈ దేశాల నుంచి వచ్చే అన్ని ఎఫ్‌డీఐ ప్రతిపాదనల పరిశీలన, అనుమతుల మంజూరు అంతా ఒకే




ప్రక్రియలో జరుగుతుందని తెలిపింది. ఈ నోట్ విడుదల చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఎఫ్‌డీఐలో ఎలాంటి సవరణలు చేయలేదు. ప్రస్తుతం పెట్టుబడుల విషయంలో ఎలాంటి మార్పుల్లేవని సమాచారం. విదేశీ పెట్టుబడిదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు హోం కార్యదర్శి నేతృత్వంలోని మంత్రిత్వ కమిటీ బాధ్యత వహిస్తోంది.

## వికసిత్ భారత్‌కు 9శాతం వృద్ధి తప్పదు: రఘురామ్ రాజన్

**ముంబై, జూన్ 4:** 2047 నాటికి భారత్ వికసిత్ దేశంగా మారాలనుకుంటే 8, 8.5నుంచి 9శాతం వృద్ధి అవసరమని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ ఆర్థిక వేత్త రఘురామ్ రాజన్ తెలిపారు. అందుకు కారణంగా మనది ఇప్పటికీ పేద దేశమేనని అన్నారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, అనేక అంశాల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థ అనిశినచతిని ఎదుర్కొంటోంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ భారత్ బలమైన జిడిపి గణాంకాలను నమోదు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం నాలుగవ త్రైమాసికంలో భారత జిడిపి 7.4శాతంగా ఉంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి 6.5శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ గణాంకాలు అనేక దేశాల ఆర్థికవ్యవస్థల కంటే చాలా ఎక్కువ. ప్రస్తుత ఈ వృద్ధి చాలా ముఖ్యమైనదే, కానీ ఎన్నికల వల్ల ప్రభుత్వ వ్యయానికి అవాంతరాలు ఎదురవడం, ఇతర గణాంకాల్లో ఒడుదుడుకులు ఉండడం వల్ల ఇది సరిపోదు. ఇంకా చాలా సాధించాల్సి ఉంది. పెట్టుబడులు వచ్చేందుకు మరిన్ని చర్యలు, వినియోగం పెంచే నిర్ణయాలు, దేశీయ-విదేశీ వ్యాపారాలు భారత్‌వైపు చూసే ధోరణిని కొనసాగించే ప్రయత్నాలు, అధిక వృద్ధిని కొనసాగించే వ్యూహం అవసరమని ఆయన వెల్లడించారు. భారత జిడిపి జపాన్‌ను దాటి నాలుగవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించడంపై స్పందించిన రఘురామ్ రాజన్, ఈ మైలురాయిని అందుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. కానీ మరింత స్థిరమైన లక్ష్యాలు ఏర్పరచుకోవాలని అన్నారు. ఇతర దేశాలను దాటి అతిపెద్ద జిడిపి దేశంగా మారుతుండడం గర్వంగా ఉంది. రాబోయే సంవత్సరాలలో జర్మనీని కూడా దాటగలం. బహుశా మరో 1-2 యేళ్లలో ఇది సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో జిడిపి ర్యాంకింగ్‌లను నిజమైన ఆర్థిక పురోగతిగా భావించవద్దని ఆయన హెచ్చరించారు. మారకపు రేటు ఈ హెచ్చుతగ్గులను ప్రభావితం చేస్తాయి. జపనీస్ యెన్ బలంగా ఉంది. ఈ అంశాన్ని తేలిగ్గా తీసుకోవడానికి లేదు. మనం ఈదేశాల కంటే చాలా పేదవాళ్లం. సగటు పౌరుడికి మనం ఎంత ధనవంతులు అనేది ముఖ్యం. జిడిపి గణాంకాల హెచ్చు తగ్గులు కాదు. ఎందు కంటే మనం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం. కాబట్టి సామాన్య పౌరుడు పేదవాడిగా ఉన్నా సరే, మొత్తం జిడిపి ఎక్కువగా ఉంటుంది.



## మైక్రోసాఫ్ట్‌ను దాటేసిన ఎన్విడియా..

**వాషింగ్టన్, జూన్ 4:** ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా ఎన్విడియా అవత రించింది. మెరుగైన త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో షేర్లు రాణిస్తున్నాయి. మంగళవారం ట్రేడింగ్‌లో కంపెనీ షేర్లు 3.4 శాతం లాభపడ్డాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 3.45 లక్షల కోట్ల డాలర్లకు (సుమారు రూ.296.22 లక్షల కోట్లు) చేరింది. ఇప్పటివరకు ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీల్లో మొదటి స్థానం లో ఉన్న మైక్రోసాఫ్ట్ ప్రస్తుతం రెండో స్థానంలో నిలిచింది. కృత్రిమ మేధ రంగంలో బలమైన స్థానాన్ని కొనసాగిస్తూ మార్కెట్ విలువను గణనీయంగా పెంచుకోవడంతో ఎన్విడియా ఈ ఘనత సొంతం చేసుకుంది. ఎన్విడియా ఏప్రిల్‌తో ముగిసిన తొలి త్రైమాసిక ఫలితాల్నిప్రకటించింది. కంపెనీ ఆదాయం 44.1 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ.3.78 లక్షల కోట్లుగా) నమోదైంది. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 12 శాతం, గతేడాది ఇదే సమయంలో నమోదైన ఆదాయంతో పోలిస్తే 69 శాతం వృద్ధి చెందింది. వాణిజ్య ఆంక్షలు, కఠిన నిబంధ నలు ఉన్నప్పటికీ ఎన్విడియా మెరుగైన వృద్ధిని నమోదు చేసింది. కేవలం చిప్‌ల తయారీకే పరిమితం కాకుండా ఏఐకి సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా నిర్మిస్తోంది. రానున్న నాలు గేళ్లలో సుమారు అర ట్రిలియన్ డాలర్ల విలువైన ఏఐ సూపర్ కంప్యూటర్లు, డేటా సెంటర్లను నిర్మిం చాలని లక్ష్యంగా పెట్టుకుంది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.